

Registered No. H. 371

ఆంధ్ర ప్రదేశ్









సంపుటి 3
సంచిక 9

జూలై, 1959-శ్రావణము,
శాలివాహన శకము—1881.

ఆంధ్ర ప్రదేశ సమాచార పౌరసంబంధముల శాఖచే



వాల్ట్‌ర్ కొండలపై ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గం 23–5–59 తేదీన తొలిసారిగా సమావేశమైనది.



శ్రీకాకుళం జిల్లా కల్లిపల్లి ఉన్నత పాఠశాల భవనం ముఖ్యమంత్రిచే
29–4–59 తేదీన ప్రారంభింపబడింది

ఆంధ్రప్రదేశ్

సంపుటి 3 జూలై, 1959. సంచిక 9

శ్రావణము, శాలివాహనశకము—1881

విషయసూచిక

ముఖచిత్రం

శ్రీకాకుళంలోని కలెక్టరు కార్యాలయం నూత్న భవనాన్ని ౧-౫-౫౯ తేదీన ముఖ్యమంత్రి ప్రారంభించారు.

వెనుకఅట్ట


అనంతపురంలో స్త్రీజనాభ్యుదయశాఖ సర్వీసు హోమ్‌ను ౧౩-౫-౫౯ తేదీన రాష్ట్రముఖ్యమంత్రి ప్రారంభించారు

— చందా వివరాలు —

సంవత్సరానికి 2 రూపాయల 16 నయాపైసలు

విడిప్రతి వెల 18 నయాపైసలు.

ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌరసంబంధముల శాఖచే ప్రచురింపబడి (ప్రభుత్వముద్రణాలయం తరఫున)
ఆవాన్ ప్రింటింగ్ వర్క్సులో ముద్రింపబడినది.



గ్రామ సేవకుల శిక్షణ కేంద్రం, రాజేంద్రనగర్.

★ గ్రామ సేవకుల శిక్షణ ★

(శ్రీ ఎన్. సత్యనారాయణమూర్తి, ప్రిన్సిపాలు,
రాజేంద్రనగర్ గ్రామసేవకుల శిక్షణ కేంద్రం)

సమాజాభివృద్ధి కార్యక్రమం విజయవంత మయిన అమలుకి కీలక సిబ్బందికి శిక్షణ జరపటం అత్యవసరం. కార్యక్రమం ఆరంభమాదిశిక్షణకి సంబంధించిన ఆలోచనలు వస్తూనే వున్నాయి. నేడు గ్రామ సేవకులకు ఏకీకృత రకం శిక్షణ యివ్వబడుతుంది. అందులో గ్రామ జీవితానికి అతి ముఖ్య మయిన అంశాలన్నీ చేరివున్నాయి. దిగువ యివ్వబడిన రాజేంద్ర నగర్‌లో జరిగే పని వివరాలను చూస్తే యీ శిక్షణ స్వభావం సుస్పష్టం కాగలదు.

1952 జూన్‌లో జి. ఎస్. ఎఫ్. పరిశీలన సంఘం సిఫార్సులననుసరించి-ఆసిఫార్సులను ప్లానింగ్ కమీషనూ, ప్రభుత్వమూ ఆమోదించాయి-దేశమంతటా 2-10-1952 న సమాజాభివృద్ధి కార్యక్రమం ప్రారంభించబడింది.

విస్తరణలో రెండు రకాల పని వున్నది. ఒకటి, తమసమస్య లేమిటో తెలుసుకుని వాటి పరిష్కారానికి తగిన పద్ధతులను నిర్ణయించు కొనటమేలాగో గ్రామీణులకు బోధించాలి. రెండు, ఆవిషయంలో స్వయంగా

పని చేయడానికి కార్యోత్సాహాన్నీ కూడా వారికి కలిగించాలి ఇందుకు సరయిన రకం సిబ్బందిని అనగా అవిరళోత్సాహంతో పని చేసే మనుషులను తీసుకొనడం ముఖ్యం. ప్లానింగ్ కమీషన్ తన నివేదికలో విస్తరణ కార్యకర్తలకు శిక్షణనివ్వాలని బాగానొక్కి చెప్పింది. కాబట్టి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమంతో పాటు సమగ్రమయిన శిక్షణా కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది ఆ ప్రకారం, 1952 లో విస్తరణ కార్యకర్తల శిక్షణకై భారతదేశమంతటా పెక్కు విస్తరణ శిక్షణ కేంద్రాలు నెలకొల్ప బడినవి,

అట్టి విస్తరణ శిక్షణ కేంద్రమొకటి మొదట1 0–8–52 న రాజేంద్రనగర్ లో ప్రారంభింప బడింది అప్పుడు శిక్షణపొందే గ్రామస్థాయి కార్యకర్తలు యించుమించు 60 మందివుండే వారు. శిక్షణా కాలం ఆరు నెలలు మాత్రమే. వ్యవసాయం, పశుపోషణ, సహకారం, ఆరోగ్య పారిశుద్ధ్యాలు, వ్యవసాయ ఇంజనీరింగు, గ్రామీణ గృహవసతి, సాంఘిక విద్య, విస్తరణలు బోధింపబడేవి. శిక్షణా కార్యక్రమంలో, శిక్షణా కేంద్రంలో ప్రయోగాలుచేసి, సిద్ధాంతాలు నేర్చుకొనడం, చుట్టుపట్ల గ్రామాలలో గ్రామకృషి చేరి వుండేవి. అటుపిమ్మట వ్యవసాయ పశుపోషణలలో తీవ్రతర శిక్షణ అవసరమని భావించ బడింది అందుచే ఆ రెండిటిలోను 120 మంది శిక్షితుల జట్టుకి ఒక సంవత్సరంపాటు శిక్షణ నిచ్చే వుద్దేశంతో 1–4–55 న ప్రాతిపదిక వ్యవసాయ పాఠశాల ప్రారంభించ బడింది ఈ విధంగా శిక్షణ మొత్తం కాలం 1½ సంవత్సరాలయింది. గ్రా. స్థా. కా. శిక్షితులకు మొదటి సంవత్సరం ముఖ్యంగా వ్యవసాయ పశుపోషణలలోనూ, తరువాత 6 నెలలు పైన పేర్కొన్న విషయాలన్నిటిలోనూ శిక్షణ యివ్వబడేది.

పైవికాక, మునీరాబాదు, పర్భనిలలో మరి రెండు విస్తరణ శిక్షణా కేంద్రాలు ప్రారంభింపబడి తాత్కాలికంగా రాజేంద్రనగర్ లో వుంచబడినవి. అవి పూర్వ హైదరాబాదు రాష్ట్ర కర్ణాటక, మరాట్వాడా ప్రాంతాలకు వుపకరించగా రాజేంద్రనగర్ విస్తరణ శిక్షణా కేంద్రం తెలంగాణా ప్రాంతానికి మాత్రమే వుప కరించేది కాని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఫలితంగా మునీరాబాదు, పర్భని శిక్షణా కేంద్రాలు ఆయాప్రదేశాలకు తరలించబడినవి

బహుసంఖ్యాకమయిన అభివృద్ధి కేంద్రాలు తెరువ బడుటతో గ్రా. స్థా కా యింకాయెక్కువగా అవసర మయారు అందువల్ల 9–2–57 న 120 మందికి శిక్షణ నిచ్చే మరొక ప్రాతిదిక వ్యవసాయ పాఠశాల ప్రారంభింపబడింది,

శిక్షితులను, అభివృద్ధి కమీషనరు, వ్యవసాయ శాఖ డైరెక్టరు, ప్రిన్సిపాలు, యితర అధికార అనధికారులుగల సంఘం యెన్నిక చేస్తుంది. గ్రామ జీవితంతో ప్రత్యక్షానుభవం, ఆసక్తి శిక్షితుల ప్రాథమిక అర్హత గ్రామ సేవకుల యెన్నికకు నిర్ణయించిన కనీస విద్యార్హత మెట్రిక్యులేషన్

కొత్త పేరు

గ్రామస్థాయి కార్యకర్తలకు మొదటినుంచీ యేకీకృత పాఠ్య ప్రణాళిక, యేకీకృత బోధనలతో యేకీకృత శిక్షణ కోర్సును ప్రవేశపెట్టే విషయంలో 1958 జూన్ లో సిమ్లాలో జరిగిన విస్తరణశిక్షణా కేంద్రాల ప్రిన్సిపాలులు, బి. ఎ పాఠశాలల సూపరింటెండెంట్ల మూడవ మహాసభ చేసిన సిఫార్సులను, ప్రణాళికా ప్రాజెక్టుల నిపుణుల సంఘం చేసిన సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడ వాటిని ఆమోదించింది రాజేంద్రనగర్ లో ప్రాతిపదిక వ్యవసాయ పాఠశాలలకి, విస్తరణ శిక్షణా కేంద్రానికి విడివిడి పథకాలను మానివేసి, వాటిని ఏకీకృతరకం శిక్షణా సంస్థలుగా పునర్వ్యవస్థీకరించారు ఈ సంస్థలకు రాజేంద్రనగర్ **I, II** గ్రామ సేవకుల శిక్షణా కేంద్రాలు అని పేరుపెట్టబడింది

1952 లో యీ సంస్థ ప్రారంభ మాదినేటివరకూ విస్తరణ శిక్షణా కేంద్రంలో శిక్షితులు (908) గ్రా స్థా కా. గల 10 జట్లులు, 1వ ప్రాతిపదిక వ్యవసాయ

పాఠశాలలో శిక్షితులు (270)గల రెండు జట్లులు 2వ ప్రాతిపదిక వ్యవసాయ పాఠశాలలో శిక్షితులు (95) గల ఒక జట్టుకి శిక్షణ యివ్వబడింది

ప్రస్తుతం (161) మంది శిక్షణ పొందుతున్నారు శిక్షణాకార్యక్రమంలో శిక్షణా కేంద్రంలో వివిధ విషయాలకు సంబంధించిన పాఠాలను నేర్చుకొనటం ప్రయోగాలు జరపటం, పక్కనున్న బ్లాకు గ్రామాలలో 2½ నెలలు ఫీల్డు పని జరపటం చేరివుంటాయి శిక్షితులందరికీ శిక్షణాకాలం రెండు సంవత్సరాలు నెలకు రూ 40/- స్టయిపెండు యివ్వబడుతుంది, శిక్షితుల దైనందిన కార్యక్రమం వివరాలు దిగువ యివ్వబడినవి.

ఉదయం 5-30 గంటలకు లేచి

6 గంటలవరకూ కాలకృత్యాలు నిర్వర్తించుకుని

6 నుంచి 6-15 వరకూ ప్రార్థన చేయాలి.

6-15 నుంచి 6-50 వరకూ వ్యాయామ శిక్షణ.

7 గంటలవరకూ విశ్రాంతి.

7-7-30 చలిది భోజనం.

7-30-8 0 ప్రయోగాలు జరుపటానికి ఒక చోట కూడి హాజరు తీసు కొనటం, ప్రయోగానికి పని పంపిణీ

8-11-30 ప్రయోగాలు

లేక

7-30-11 25 పాఠాలు

మధ్యాహ్నం 11-30-12 స్నానం

12-1 ఉపాహారం

1-2 నిర్బంధ పఠనం

2-5-55 పాఠం

లేక

మధ్యాహ్నం 2-30-3 ప్రయోగాలకై ఒక చోటకూడి హాజరు తీసుకొనటం, ప్రయోగానికి పని పంపిణీ.

3-6-30 ప్రయోగాలు

5-55-7 ఆటలు

రాత్రి 7-8 భోజనం

8-10 చదువు, గ్రంథాలయం వగైరా

10 గంటలకి నిద్ర.

దిగువ విషయాలు బోధించ బడతాయి —

వ్యవసాయం, పశుపోషణ, ప్రజారోగ్యం, వ్యవసాయ ఇంజనీరింగు, గ్రామీణ గృహ వసతి, సహకారం, పంచాయతీ, సాంఘికవిద్య, గ్రామకుటీర పరిశ్రమలు, మత్స్య సంపద, విస్తరణ.

ప్రతి శిక్షితుడు వ్యవసాయం గురించి బాగా తెలుసుకుని చక్కని మధ్యరకం రైతుగా తయారు కావాలి. కాబట్టి పై విషయాలలో వ్యవసాయానికి మిక్కిలి ప్రాముఖ్యమివ్వ బడుతుంది వ్యవసాయంలో ప్రయోగాత్మకమయిన శిక్షణ నిచ్చుటకై శిక్షణా కేంద్రానికి సమీపంలో 1957 జూన్‌లో 35 ఎకరాల పొలం ఒకటి సంపాదించ బడింది కాని నేల సారవంతమయినది కానందున, ఊరభూయిష్టమై అంతకు క్రితం తగిన విధంగా బాగు చేయబడనందునా నల్లమట్టి, పచ్చియెరువులు, అడుసు, వరిగడ్డి, తదితరమయిన సేంద్రియ యెరువులను వేసి క్రమేపీ సాగుచేయ బడుతున్నది బాగయిన పొలాల్లో యించుమించు (20) ఎకరాలలో ఆబీ వరి, (10) ఎకరాలలో తాబీ వరి పండించ బడుతువున్నది మొక్కజొన్న, గోధుమ, రాగి, లూసర్ని, కాయగూరలు వగైరా కూడా పండించబడుతున్నాయి ఈ స్వల్పకాలంలో సాధించబడిన గమనార్హమయిన కొన్ని ఎకరా పంట వివరాలుఇవి. వరి 4000 పౌనులు, మిశ్రమ రకం మొక్కజొన్న 6000 పౌ., రాగి 2000 పౌ, జనుం

18,000 పౌ., లూసెర్నీ 50,000 పౌనులు వగైరా, పొలం పనులలో చాలా భాగం శిక్షితులే చేస్తారు సాధ్యమయినంత వరకూ సిద్ధాంతాల బోధన, పొలం ప్రయోగాలు ఒకేసారి జరిగేలా చూడబడుతుంది అవసరమయినప్పుడల్లా శిక్షితులు పొరుగున గల వ్యవసాయ పరిశోధనా సంస్థకు కొనిపోబడుతారు 1958 లో మరొక (5) ఎకరాలు, యిటీవల యింకొక (10) యెకరాల భూమి సంపాదించబడింది దీనితో మొత్తం భూమి (50) యెకరాలుంది–దీనిలో పళ్లు, కూరగాయలు పండించాలని సంకల్పం ప్రస్తుతం 150 ద్రాక్ష మొక్కలు నాటబడినవి నిమ్మజాతి మొక్కలను, జామ, సపోటా, అత్తి, దానమ్మ వగైరా చెట్లను పెంచాలని సంకల్పం పొలము పనికి (3) జతలయెడ్లు, (4) జతలపోతులు వున్నాయి ఈ పొలంలో యెద్దులు లాగే అధునిక పరికరాలలో అన్నిరకాలు వాడబడతాయి ఇటీవలే ఒక ట్రాక్టరు కొనబడింది ఇప్పుడు అది వాడబడుతు వున్నది మొక్కల రక్షణ పరికరాలలో డస్టర్లు స్ప్రేయర్లు కాక ఒక పవర్ స్ప్రేయరు వుంది

పాడి పరిశ్రమ కేంద్రం.

ఒక చిన్న కోళ్ల పరిశ్రమ కేంద్రం నిర్వహించబడుతున్నది త్వరలోనే అదివిస్తరించ బడగలదు ప్రస్తుతం పాడిపరిశ్రమకు సంబంధించిన ప్రయోగాలు రెండు మైళ్లదూరంలోగల పశుగణాభివృద్ధి, పాడిపరిశ్రమ క్షేత్రంలో జరుపబడు తున్నాయి సమీప భవిష్యత్తులో ఒక పాడి పరిశ్రమ కేంద్రాన్ని ప్రారంభించటానికి కృషిజరుగుతున్నది. పశువులకు వచ్చే చిన్న చిన్న జబ్బుల చికిత్సకు ఒకచిన్న ఔషధశాల వుంది చుట్టుపట్ల గ్రామాల పెంచే అవసరాల దృష్ట్యా అది కూడా విస్తరింప చేయ బడుతున్నది త్వరలో ఒక చేపల విభాగాన్ని కూడా ప్రవేశ పెట్టాలని సంకల్పం

పైవికాక ఒక చిన్న వైద్య (ఔషధ) శాల, సహకార స్టోరు, గ్రంథాలయం, సమాచారాలయం వున్నాయి వీటిని, ఉపాధ్యాయ సిబ్బంది తోడ్పాటుతో శిక్షితులే నిర్వహిస్తారు గ్రామ పరిశ్రమల విభాగాన్ని కూడా ప్రవేశపెట్టాలని సంకల్పం

ఈ సంవత్సరం వుప్పుడు బియ్యం, దంపుడు బియ్యాల వాడకం శిక్షణలో నూతనాంశంగా ప్రవేశపెట్టబడింది మైసూరు కేంద్ర ఆహార, టెక్నలాజికల్ పరిశోధనా సంస్థ సిఫార్సు చేసినపద్ధతి ప్రకారం కొత్త ధాన్యాన్నివుడకబెట్టి ఆవుప్పుడు బియ్యం తక్షణం శిక్షణా కేంద్రంభోజనాలకు వుపయోగింప బడుతున్నాయి. ఉడకబెట్టడం వల్ల ధాన్యం నుంచి 70 శాతం వరకూ బియ్యం వస్తున్నట్టు కనుగొన బడింది కొత్తబియ్యం అచ్చ పాత బియ్యం లాగానే ఉడుకుతాయి మిల్లుపట్టిన కొత్తబియ్యం కంటే యివి బాగా బలమయినవి. ఉడకబెట్టే పద్ధతిని ప్రమాణీకృతం చేసిన పిమ్మట దానిని శిక్షణాకేంద్రంలో శాశ్వతంగా ప్రవేశ పెట్టాలనీ గ్రామాలలో దానిని గురించి ప్రచారంచేయాలనీ కూడా సంకల్పింపబడింది.

పై రెండు కేంద్రాలను అంటి ఒక వర్కుషాపు విభాగం, ఒక గృహశాస్త్ర విభాగం వున్నాయి. ఈ నాలుగు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో వున్నాయి వీటి నిర్వాహణ ఖర్చును కేంద్ర ప్రభుత్వం, ఫోర్డు సంస్థ, రాష్ట్ర ప్రభుత్వాలు సమష్టిగా భరిస్తాయి

ఈ నాలుగు సంస్థలు ఒకటవ గ్రామ సేవకుల శిక్షణా కేంద్రం ప్రిన్సిపాలు పరిపాలానాధికారం క్రింద వున్నాయి కాని వర్కుషాపు విభాగం గృహశాస్త్ర విభాగాలు రెండూ విడిగా ప్రధాన బోధకుల క్రింద వున్నాయి ప్రిన్సిపాలుకి రెండవ గ్రామసేవకుల శిక్షణా కేంద్రం అధిపతి సహాయం చేస్తారు ' ఈ అధిపతి ఎక్స్ అఫిషియో వైస్ ప్రిన్సిపాలు అయివున్నారు

వర్కుషాపు విభాగం 1956 ఏప్రిల్‌లో ఆరంభించబడింది. ఇంతవరకూ (2) జట్టులలో (27) శిక్షితులు శిక్షణ పొందారు గ్రామ చేతిపని వాని యెన్నికకు నిర్ణయించ బడిన అర్హత ప్రకారం ఒక వ్యక్తి వడ్రంగం లేక కమ్మరంలో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగి వుండాలి రెండిటిలోను అనుభవం వున్నవారికి

ముందు ప్రాధాన్యత యివ్వబడుతుంది ప్రస్తుతం 12 మంది శిక్షితుల పూర్తి బలగం శిక్షణ పొందుతున్నది శిక్షణ ఇవ్వబడే సంవత్సరమూ ప్రతి శిక్షితునికి నెలకు రూ. 50/- స్టయిపెండు యివ్వబడుతుంది బోధనా సిబ్బందిలో వడ్రంగానికి ఒక ప్రధాన బోధకుడు, సహాయ బోధకుడు, కమ్మరానికి ఒక ప్రధాన బోధకుడు, సహాయబోధకుడు వుంటారు శిక్షితులకు ఆధునిక వ్యవసాయ పరికరాలు, యంత్రాలతయారీ, నిర్వహణ మరమ్మతులలో శిక్షణ నివ్వడం యీ విభాగం ఆశయం

గ్రామసేవికల శిక్షణకై 40 మందికి వసతితో 1955 అక్టోబరులో గృహశాస్త్ర విభాగం ప్రారంభించబడింది గ్రామసేవికల కనీసార్హత 7వ స్టాండర్డు, మెట్రిక్యులేషన్ వారికి యిందు ప్రాధాన్యత యివ్వబడుతుంది ఇంత వరకు 3 జట్టుల (56) శిక్షితులు శిక్షణ పొందారు శిక్షణాకాలం ఒక సంసత్సరం బోధనా సింబ్బందిలో ఒక ప్రధాన బోధకుడు, యిద్దరు సహాయ బోధకులు వున్నారు శిక్షణా కేంద్రంలో గ్రామ జీవితం, ఆరోగ్య పారిశుద్ధ్యాలు, గృహాభివృద్ధి, స్త్రీ శిశువుల సమాజసేవ, సమాజాభివృద్ధి, విస్తరణలలో పాఠాలు ప్రయోగాలు వుంటాయి అభివృద్ధి కేంద్రం గ్రామంలో యించు మించు ఒక నెలపాటు గ్రామ శిబిరంపని కూడా వుంటుంది

కొల్లేరు భూముల సాగుకి

సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలు

కొల్లేరు సరస్సు పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల సరిహద్దులలోవుంది ఇది ఉప్పుటేరు ద్వారా సరాసరి సముద్రంలో కలుపబడుతున్నది కాబట్టి అక్కడి భూములను యేకాలంలోను ముఖ్యంగా ప్రథమ పంట కాలంలో ప్రవాహ నీటి పారుదలతో సాగుచేయడానికి వీలు లేదు. ఎందువల్లనంటే అప్పుడు అక్కడక్కడ మరీయెత్తయిన పీలికలు తప్ప మిగిలిన భూమి అంతా నీటిలో మునిగిపోయి వుంటుంది. రెండవ పంటనాటికి నీరు తగ్గిపోవడాన అప్పుడే ఆ భూమి సాగుకు పనికి వస్తుంది నిర్ణీతమయిన కొన్ని ప్రాంతాలు మునిగి పోకుండా పెద్దపెద్ద కట్టలు, గట్లుపోసి కాపాడబడతాయి, మిగులు నీరు ఇంజన్ల సహాయంతో తోడివేయ బడుతుంది. అట్టి ప్రాంతాలలో కూడా పంటలు పండించబడతాయి. ఈ ప్రదేశం సాగుకి ఇంజన్లు అవసరమయినందున వాటినికొని, గట్లమున్నగు వాటిని కట్టించగల ధనికులే విస్తారమయిన యీ భూములను కౌలుకితీసికొనుటకు ముందుకురాగలరు వారు మళ్ళీఅందులో చిన్న చిన్న ఖండాలను భూములులేని పేదలకు కౌలుకు యిస్తారు వీరు భూమి దున్ని పంట పండించి అందులో కొంతభాగాన్ని అసలు కౌలుదారుకి, అతడు కలుగజేసిన సౌకర్యాలకు బదులు యిస్తారు. ఇంకా బాగు చేయబడని మెరక భూములు కొన్నినీటినిలవకై ఉపయోగించ బడతాయి. ఆ నీరు రెండవ పంట కాలం ఆ ఖరుని అవసరముంటుంది.

కొల్లేరు సరస్సు గర్భం భూములు పశ్చిమ గోదావరి జిల్లాలో 33,414 యెకరాలున్నాయి. అందులో సాగులాయకయిన భూమి 18,414 యెకరాలు కృష్ణా జిల్లాలోగల 12,854 యెకరాలు పూర్తిగా సాగు లాయకయినవి.

పశ్చిమ గోదావరి, కృష్ణ జిల్లాల సరిహద్దులలో 2000 యెకరాలకు పైగాగల కొల్లేరు సరసు గర్భంలో నిర్ణీత ఖండాలలో సహకార వ్యవసాయంలో ప్రయోగాలు జరపాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్కటి చొప్పున రెండు సహకార సంఘాలు రిజిస్టరయినవి. భూములు వాటికి అప్పగించబడినవి ప్రభుత్వం యీ సంఘాలకు వ్యవసాయ డిమానుస్ట్రేటర్లు,సహకార సబ్-రిజిస్ట్రార్ల సహాయాన్ని ఉచితంగా లభింపచేయటమే కాక కేంద్ర బ్యాంకులు వాటికి యిచ్చే రు 2,80,000 మించని అప్పులకు హామి వుండటానికి కూడా నిర్ణయించింది అంతేకాక సంఘాల సభ్యులకు వాటా మూలధనంలో సంగం మంజూరు చేయబడింది కూడా మిగిలిన సగాన్ని సభ్యులే సమకూర్చుకోవాలి సహకార సంఘాల రిజిస్ట్రారు వీటి నియమావళిని సిద్ధం చేసినారు వాటి ముఖ్యాంశాలు దిగువ పేర్కొన బడినవి

౧ సమిష్టి సేద్యం కొరకు ఉద్దేశింపబడిన భూమి అవసరమైతే సౌలభ్యకరమయిన ఏక ఖండాలుగా విభజింపబడవచ్చు. ఆ విధంగా విభజింపబడు భూఖండాలు కొందరు సభ్యులు గల ఒక జట్టుకు ఒకటి చొప్పున సేద్యం కొరకు ఇవ్వబడగలవు. ఒక్కొక్క జట్టులో వుండవలసిన సభ్యుల సంఖ్య, ఒక్కొక్క భూఖండం విస్తీర్ణం, భూమిస్వభావం, సారం, సాగుకు అవసరమగుయే పని, తదితర సదుపాయాలు మొదలగు వాటిని -

బట్టి నిర్ణయించబడగలదు ప్రతి జట్టు సభ్యులు తమలో ఒకరిని నాయకుడిగా ఎన్నుకోవచ్చు.

౨ భూమి తప్పించి, వుత్పత్తికి ప్రధాన సాధనాలయిన వస్తువులను అనగా దుక్కి ఎెద్దు, కోళ్లు, గొఱ్ఱెలు, పొలం పనిముట్లు, పొలం రవాణాసాధనాలు, పుప వృత్తులు, కుటీర, గ్రామ, చిన్నతరహా పరిశ్రమల పరికరాలు మున్నగు వాటిని అవసరమయితే సంఘం సభ్యుల నుంచి అద్దెకి తీసుకోవచ్చు అప్పుడు వారికి ఆ ప్రాంతంలో మామూలుగా చెల్లించబడే అద్దెను చెల్లించాలి

౩ భూమి మీద జరుగు పని యావత్తూ మేనేజింగ్ కమిటీ సభ్యులతో సహాసభ్యులచేత సమిష్టి సేద్య ప్రాతిపాదికపై చేయబడాలి. ఈ పనికి డబ్బు వివిధ రకాలైన పనులకు మేనేజింగ్ కమిటీ నిర్ణయించు ప్రతిఫలపు స్కేళ్లననుసరించి చెల్లించబడుతుంది

౪ సంఘ నికరం లాభాలు దిగువ విధంగా పంపిణీ చేయబడగలవు


అ. లాభాలలో నూటికి 33⅓ వంతులు సంఘ రిజర్వు నిధికి యివ్వబడాలి.

ఆ చెల్లించబడిన మూలధనంపై సభ్యుల డివిడెండ్లు అరుశాతానికి మించకూడదు.

ఇ. సభ్యులు సంఘానికి చేయు నిర్దిష్టమైన పనులకు చెల్లించబడు ప్రతిఫలం 7½ శాతానికి మించ కూడదు.

ఈ మేనేజింగ్ కమిటీ ఆమోదించు నిధులకు యిచ్చే సొమ్ము 10 శాతం మించకూడదు.

ఉ మిగిలిన నికరం లాభాలలో 40 శాతంకు మించని మొత్తం వివిధ జట్టులకు ఒక్కొక్క జట్టు తనకు కేటాయించిన భూఖండంపై సంపాదించిన ఆదాయపు దామాషాను బట్టి పంచబడగలదు ఆ సొమ్మును ఆయా జట్టుల సభ్యులు అదనపు ప్రతిఫలంగా పంచుకొనగలరు



పార్లమెంటు ప్రతినిధులు చేసే శాసనాలు

(శ్రీ డి. సూర్యనారాయణ స్వామి, రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి)

దేశం శాసనాలలో శాసన సభలు యిచ్చిన అధికారంతో యితరులు చేసే శాసనాలు చాలా వుంటాయి ఆధునిక పరిపాలన వ్యవస్థ క్లిష్టత వల్లనేమి, నూతన సాంఘిక ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వకర్తవ్యాల విస్తరణ వల్లనేమి వివిధ రకాల శాసనాలను చేయడం శాసన నిర్మాణాధికారాన్ని కార్యనిర్వాహకాధికారులకు యివ్వడం అవసర మవుతున్నది. క్లిష్టమయిన సాంకేతిక విషయాలను పార్లమెంటులో చర్చించటం నానాటికి కష్టతరమవుతున్నందున యిట్టి అధికార దత్తత అవసరమవుతున్నది.

శాసన నిర్మాణాధికారాన్ని బదిలీచేసే యీ ఆచారం యిటీవలి సంవత్సరాలలో ఇంగ్లీషు పార్లమెంటరీ శాసన నిర్మాణంలో కూడ విస్తృతంగా కనపడుతున్నది. 17,18 శతాబ్దాలలో కూడా పార్లమెంటు పరిమితంగా శాసన నిర్మాణాధికారాన్ని బదిలీచేసిన సందర్భాలు వున్నాయి 19వ శతాబ్దం వుత్తరార్థంలో యీ ఆచారం బాగా హెచ్చిపోయింది. శాసన నిర్మాణ ప్రాజెక్టులు పార్లమెంటు పూర్తిపరిశీలన లేకుండా హడావిడిగా ఆమోదించ బడుతున్నందున ఒక్కొక్కప్పుడు సిద్ధాంతానికి సంబంధించిన విషయాలు కూడా బదిలీచేయబడుతున్నవి, దీనిపై విమర్శలు బయలు దేరాయి, శాసన నిర్మాణానికి పార్లమెంటు యిచ్చిన అనుమతివల్ల రాజ మంత్రులు యేయే అధికారాలను చలాయిస్తున్నారో పరిశీలించి, రాజ్యాంగబద్ధ స్వాతంత్రా లయిన పార్లమెంటు సర్వసత్తాకత, శాసనం పరమాధిక్యతను కాపాడుటకు యేయే ముందు జాగ్రత్తలు అవసరమో లేక వాంఛనీయమో సూచించుటకు 1929లో ఒక సంఘం నియామించబడింది శాసన నిర్మాణాధికారాన్ని కార్యనిర్వాహ కాధికారులకు యివ్వడం న్యాయమనీ, తప్పనిసరి అనీ కూడా ఆ సంఘం కనుగొన్నది

తాను ఆమోదించే శాసనాలను పూర్తిగాచర్చించే వ్యవధి శాసన సభకు లేనందున యీ అవసరం యేర్పడుతున్నది శాసన సభ చేయవలసిన శాసనాలు చాలావున్నాయి, పరిపాలనా సంబంధమయినవివరాలన్నిటిపై కాలం వెచ్చించడం దానికి సాధ్యపడదు, కాబట్టి ఆ విషయంలో శాసనాలు చేసే అధికారం కార్యనిర్వాహక వర్గానికి యివ్వబడుతున్నది

శాసన సభ సాంకేతిక విషయాలతో శక్తివంతంగా వ్యవహరించలేదు కూడా. పరిపాలనా సంబంధమయిన వివరాలను సకాలంలో తేల్చటంకుదరదు, అలాగే అప్పటి కప్పుడు యేర్పడే అత్యవసర పరిస్థితులు లేక స్థానిక పరిస్థితులను ముందుగా తెలుసుకొనటము సాధ్యం కాదు తెలియనిభావి పరిస్థితులు కారణంగా, శాసన నిర్మాణ వ్యవస్థను నూతన పరిస్థితుల కనుగుణంగా మార్చటానికివీలుండాలి ఇందువల్ల లాభమేమిటంటే,

అధికారం పొందినవ్యక్తి ఒకానొక శాసనంవల్ల యిబ్బంది పడగలరనుకున్న వ్యక్తులతో సంప్రదించటానికి, అవసర మయి నప్పుడు ప్రత్యక్ష ప్రయోగాలు జరుపటానికీ, అనుభవాన్ని బట్టి పనులు చేయటానికి అవకాశం వుంటుంది. అత్యవసర పరిస్థితులు, జరుగురు పరిస్థితులు యేర్పడినప్పుడు తక్షణ చర్య తీసుకొనటం ఆ పరిస్థితులను చక్కబరచవలసిన అధికారులకు విస్తృతాధికారాలను యివ్వటం కూడా అవసరం ఈ హేతువులలో పెక్కు శాసన నిర్మాణధికారం బదిలీకి సుముఖంగా వుంటాయి, అదివినా పరిపాలన సమర్థంగా కాని యెప్పటి అవసరాలను అప్పుడు తీర్చేదిగా కాని వుండదు. ఈ విధంగా శాసన నిర్మాణాధికారం పొందిన వ్యక్తులకు సంక్షేమ ప్రాజెక్టులను అమలు పరచుటకై విస్తృతమయిన విచక్షణాధికారం యివ్వబడుతున్నది

ప్రామాణీకరణ.

అయితే యీ అధికారుల పనివల్ల చట్టబద్ధమయిన పరిపాలనపోవాలని అర్థం కాదు. చట్టబద్ధమయిన పాలన పరిపాలనకు ప్రాణప్రదమయినది కాబట్టి శాసన నిర్మాణాధికారబదిలీని ప్రామాణికృతంచేయాలి. దానికి కళ్లెం వేయకపోయిననట్లయితే, ఆది అధికార దుర్వినియోగానికి దారితీయ వచ్చు అధికారం దుర్వినియోగం కాంకుడా తీసుకొనవలసిన మరికొన్నిముందు జాగ్రత్తలుయివి 1. ఈ అధికారాన్ని ప్రభుత్వశాఖ వంటి నమ్మకమయిన సంస్థకుయివ్వాలి 2. బదిలీచేసిన అధికారం హద్దులను చట్టంలో ఖచ్చితంగా నిర్దేశించాలి. 3 ఏ వర్గం ప్రయోజనాలకయినా భంగం కలిగే అవకాశమున్నప్పుడు శాసన నిర్మాణాధికారం పొందినవారు శాసన నిర్మాణానికి ముందు ఆ వర్గంతో సంప్రదించాలి. 4 విస్తృతమయిన ప్రచారం వుండాలి 5 నిబంధనావళి శాసన సభ ముందుంచబడాలి, వాటిని సవరించడానికి లేక రద్దుచేయడానికి దానికి అకాధిరం వుండాలి

రకాలు.

శాసన నిర్మాణాధికార బదిలీలో పెక్కురకాలు వున్నాయి "స్కెరిటన్ లెజిస్లేషన్" అనే రకం ఒకటి వుంది ఇందులో అధికార ప్రధాన చట్టం స్థూలసూత్రాలను నిర్ణయించి ఆ చట్టం ప్రయోజనాలను సాధించటానికి నిబంధనలను చేసే అధిక్వారాన్ని కార్యనిర్వాహకాధికారికి యిస్తుంది. 1948 గనులు, ఖనిజాలు (క్రమబద్ధం చేయుట, అభివృద్ధి) చట్టం యీ రకానికి సరయిన వుదాహరణ. మరొకటి "మెషినరీ రకం" ఇది మిక్కిలి సామాన్యరకం. ఇందులో ఫారముల రకం, ప్రచురణ పద్ధతి, రిటర్న్లను తయారు చేసే పద్ధతి మున్నగు పరిపాలనా సంబంధమైన వివరాలను నిర్ణయించడానికి అందుకు సంబంధించిన ప్రభుత్వశాఖకు అధికార మివ్వబడుతుంది. ఈ మామూలు రకం విషయంలో అధికార ప్రధాన చట్టంలో బదిలీ అయిన అధికారాల హద్దులు స్పష్టంగా నిర్వచించబడతాయి, సిద్ధాంతాలకి సంబంధించిన విషయాలలో శాసనం చేసే అధికారం, పన్నువిధించే అధికారం, శాసన సభ చేసిన చట్టాన్ని సవరించే అధికారం వంటి అసాధారణాధికారాలు అందులో చేర్చబడవు కూడా. పై చెప్పిన అధికారాలు యివ్వబడిన సందర్భాలు లేక యిచ్చిన అధికారం మరీ విస్తృతంగా వుండి దాని హద్దులను నిర్వచించడం అసాధ్యమయిన సందర్భాలు లేక హద్దులు యేర్పరచబడినప్పటికి న్యాయస్థానాల అధికారాన్ని తుడిచిపెట్టిన సందర్భాలు అసాధారణ రకం క్రిందకు వస్తాయి ఈ రకాన్ని సాధారణంగా "హెన్రీ VIII క్లాజ్" అంటారు. 1912 ఢిల్లీలాస్ చట్టం 75 వ సెక్షన్ దీనికి చక్కని వుదాహరణ. దీని ప్రకారం, భారత దేశం యే ప్రాంతంలోనైనా అమలులోనున్న యే చట్టాన్నయినా వుచితమని తోచిన "నిర్బంధాలు, మార్పులతో" ఢిల్లీ రాష్ట్రానికి వర్తింప చేయటానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికార మివ్వబడింది. ఇది మిక్కిలి అతివాద రకం. ఢిల్లీ లాస్ చట్టంలో యిది మన సుప్రీంకోర్టులో సవాలు చేయబడింది ఈ కేసులోను, యిటువంటిదే మరొక కేసు అనగా రాజనారాయణ సింగు కేసులోను కూడా పరిపాలనాధికారులు సవరణ లేక నిర్బంధ అధికారాలతో జోక్యం కలిగించుకునేటప్పుడు యీ రకం బదిలీ అధికారం (డెలిగేషన్) చెల్ల నేరదనీ, చట్టం విధానంలో ముఖ్యమయిన మార్పులు యేమి చేయబడనినాడు అది చెల్లుతుందని సుప్రీంకోర్టు నిర్ణయించింది. ఢిల్లీ లాస్ చట్టం కేసులో సుప్రీంకోర్టు నిర్ణయంపైన చెప్పిన రెండవ కేసు

లో పరిశీలించబడింది. ఈ రకం స్వభావాన్ని సుస్పష్టం చ్లెయడానికై రెండవ కేసు తీర్పులో కొన్ని భాగాలు సంగ్రహంగా దిగువ యివ్వబడినవి.

"కోర్టువారి ముందు దిగువ సమస్యలు వున్నాయి ప్రతి కేసులోను కేంద్ర శాసన సభ తన లెజిస్లేటివ్ అధికారం క్రిందనున్న కార్యనిర్వాహ కాధికారులకు కేంద్రం లెజిస్లేటివ్ అధికారం క్రిందగల ప్రాంతానికి వారి విచక్షణాధికారంతో చట్టాలను వర్తింపచేయడానికి అధికారం యిచ్చింది. కార్యనిర్వాహకాధికారులు యెన్ను కొనుటకు అధికార మివ్వబడిన చట్టాల రకంలోను, వారు చేయడానికి అధికార మివ్వబడిన సవరణలలోను తేడాలువున్నాయి

అరడజనుకి మించిన యీ వ్యత్యాసాలలోముఖ్యంగా కొన్నిటి విషయంలో బెంచి సభ్యులలో బాగా అభిప్రాయ బేధాలున్నాయి కాబట్టి న్యాయమూర్తుల అభిప్రాయాలను విడివిడిగా చూడ్డం అవసరం

సి జె కానియా అభిప్రాయం 794–797పుటలలో చూడవచ్చు. క్లుప్తంగా, ముఖ్యమయిన "లెజిస్లేటివ్ ఫంక్షన్" లో సవరణను పార్లమెంటు మాత్రమే చేయగలదని ఆయన అభిప్రాయం "ఆన్సిలరీ" లెజిస్లేషన్ ఆయనకు అంగీకారయోగ్యమే. కాని కేంద్ర శాసన సభ యేమాత్రం ఆలోచించని రాష్ట్ర చట్టాలు కార్య నిర్వాహకాధికారులచే వర్తింప చేయబడ్డానికి ఆయన వ్యతిరేకులు (201 పుట)

ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి (అప్పుడు న్యాయమూర్తి) మహాజన్ అంతకంటె ఖచ్చితమయిన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఆన్సిలరీ లేక మినిస్టీరియల్ అధికారాల బదిలీకి ఆయన సమ్మతిస్తారు. కాని,

"స్వభావంచేత మినిస్టీరియల్ తరగతికి చెందిన పనులను తప్ప ముఖ్యమయిన తన శాసన నిర్మాణం పనులను రాష్ట్ర శాసన సభలు లేక కార్య నిర్వాహకాధికారులలో యెవరికీ కూడా అప్పగించే అధికారం పార్లమెంటుకు లేదు"

అని ఆయన అభిప్రాయం

కాని ముగ్గురు న్యాయమూర్తుల అభిప్రాయం యింతకంటె ధారాళంగావుంది

న్యాయమూర్తి దాస్, అభిప్రాయం ప్రకారం పార్లమెంటు తన పదవిని త్యజించకుండ వుండి తన ప్రతినిధి చేసిని దేనినైన తెప్పించికొనటానికి లేక భగ్నం చేయడానికి లేక సరిదిద్దటానికి లేక సవరించడానికి అధికారాన్ని అట్టేపెట్టుకొన్నంత వరకు తనకుగల శాసన నిర్మాణహక్కులన్నిటిని తన ప్రతినిధికి యివ్వవచ్చు (పుట 1068)

పతంజలి శాస్త్రి (అప్పుడు న్యాయమూర్తి) యిదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు (857–870 పుటలు) ఆ కేసులో ఆక్షేపించబడిన చట్టాలన్నిటిని సమర్థించినా న్యాయమూర్తి ఫజలాలీ అంతదూరంపోలేదు 830 పుటలో ఆయనయీలాన్నారు

"శాసనసభ మామూలుగా ప్రాథమికమయిన తన శాసన నిర్మాణకర్తవ్యాన్ని స్వయంగా నెరవేర్చాలి కాని యితరులద్వారా నిర్వర్తింపచేయకూడదు"

కాని

"తాను స్వయంగాచేయలేని లేక చేయటానికి సౌకర్యంలేని పనులను అవసరమయిన మేరకు యితరులచే చేయించుకొనవచ్చు అంటే తన శాసన నిర్మాణాధికారాలను పూర్తిగా వినియోగించుకోడానికి సంబంధించిన లేక అవసరమయిన యేపనినైనా అదిచేయవచ్చు"

846 వ పుటలో ఆయన సవరణాధికారాన్ని గురించి చెప్పారు.

"చట్టాన్ని వర్తింపచేయడానికి అధికారం వున్నప్పుడు దానిలో అవసరమయిన మార్పులు తేవ

డానికి కూడాఅధికారంవుంటుంది——ఆమార్పులు చట్టం పరిధిలో వుండాలి, దాని ముఖ్యప్రయోజనానికి భంగకరంగావుండకూడదు "

మిగిలిన యిద్దరు న్యాయమూర్తులు మధ్యస్థంగా వున్నారు ముఖ్యమయిన శాసన నిర్మాణం పనులు ఒకరికి అప్పగించబడకూడదని న్యాయమూర్తి ముఖర్జీ అభిప్రాయం—982, 984 పుటలలో ఆయన అభిప్రాయాన్ని యిలా వివరించారు

"లెజిస్లేటివ్ విధానం నిర్ణయం లేక యెన్నిక, ఆవిధానాన్ని అనుసరించవలసిన నడవడిక నిబంధనగా లాంఛనంగా ఆమోదించటం ముఖ్యమయిన లెజిస్లేటివ్ ఫన్‌షన్‌లో యిమిడి వుంటాయి "

పుట 1000లో

"లెజిస్లేటివ్ విధానం యోగ్యతలతో న్యాయస్థానానికి సంబంధం లేదు. అది స్పష్టంగా అసంధిగ్ధంగావుండి దానితో పనిగల కార్యాచరణ కార్యాలయానికి సహాయకారిగా వుంచేచాలు. విధానం తయారీలో అస్పష్టత, అసంధిగ్ధత లేకపోయినట్లయితే ఆ విషయంలో న్యాయస్థానం ప్రమేయమేమీ వుంటుందనుకోను "

సవరణవిషయంలో 1006వ పుటలోయిలాఅనారు
"సవరణ అంటే నాదృష్టిలో విధానంలో మార్పు కాదు, చట్టం విధానానికి భంగంలేకుండా స్థానిక పరిస్థితుల కనువయిన మార్పులు వీటినిర్ణయాధికారం కార్యనిర్వాహక ప్రభుత్వానికి యివ్వబడుతుంది——"

1008, 1009 పుటలలో దీనినింకా వివరించి మార్పులను "స్థానిక సర్దుబాట్లు లేక స్వల్పమయిన మార్పులకు" పరిమితం చేశారు

న్యాయమూర్తి బోసు "ఒకానొక ప్రాంతంలో అదివరకే అమలులోనున్న శాసనాల ముఖ్యాంశాలను మార్చటానికి" పార్లమెంటు యితరులకు అధికారం యివ్వకూడదని సూత్రం అని వూరుకున్నారు. కాని 1124 వ పుటలో ఆయన ఇంక యిలాఅన్నారు

"అయితే నాజవాబులు యీ అర్థానికి కట్టుబడి వుంటాయి. 'నిర్బంధానికి, సవరణకి' యిచ్చే అధికారం అంటే ముఖ్యమయిన మార్పులకు అధికారం అని అర్థంకాదు ఒకప్రాంతానికి ఉద్దేశించబడిన చట్టాలను మరొక ప్రాంతంలో అమలు జరపటానికి అదివరకే అక్కడవున్న చట్టాలతో సమానంచేయటానికి అనవసరమయిన చిన్న చిన్న మార్పులు చేయటానికి లేక కేవలం మరొక ప్రాంతానికి వుద్దేశించబడిన భాగాలను తొలగించడానికి అది పరిమితమై వుంటుంది ఒక చట్టం ముఖ్యలక్షణాన్ని లేక మూల విషయాలను మార్చటం అంటే శాసనంచెయ్యాటమన్నమాట, దానిని, అంటే శాసన నిర్మాణాధికారాన్ని శాసనసభ యితరులకు యివ్వకూడదని అందరూ అంగీకరించారు."

ప్రస్తుత శాసనాలను లేక భావి శాసనాలను సవరించటానికి కార్య నిర్వాహకాధికారులకు అధికారం యివ్వవచ్చును కాని ముఖ్య లక్షణాన్ని మార్చటానికి అధికారం యివ్వకూడదని అధిక సంఖ్యాకులు అభిప్రాయ పడుతున్నారని మా ఉద్దేశం ముఖ్యలక్షణ మంటే యేమిటో మామూలు మాటలలో చెప్పడం కష్టం. మొదటి కేసులో యీ విషయంలో కొన్ని అభిప్రాయ భేధాలున్నాయి కాని పై అభిప్రాయాలను బట్టి ఒకటి చెప్ప వచ్చు దానిలో విధానంలో మార్పుచేరి వుండలేదు

శాసన నిర్మాణాధికార బదిలీ మరీ అస్పష్టంగానూ, సందిగ్ధంగానూ వుండి 'లెజిస్లేటివ్' ఫంక్షన్ త్యజింపుకు కారకం కాకూడదని న్యాయాధికారులు వివరించారు శాసన నిర్మాణం పనిని మరొకరికి అప్పగించటం న్యాయశాస్త్రం దృష్టిలో శాసన నిర్మాణాధికారాన్ని త్యజించటమే. కాబట్టి విధానాన్ని స్పష్టపరచటం

మహావసరం, అసలు విధానమే గోచరం కానట్లయితే న్యాయస్థానాలు జోక్యం చేసుకోవచ్చు

శాసన నిర్మాణాధికార ప్రదానం విషయంలో ఇండియన్, బ్రిటీష్ పార్ల మెంటుల మధ్య ముఖ్యమయిన ఒక తేడా వుంది బ్రిటీష్ పార్లమెంటు తన అధికారాలను యితరులకు యివ్వడంపై రాజ్యాంగ బద్ధమయిన అదుపు యేమీలేదు. కాని ఇండియన్ పార్లమెంటు లిఖితపూర్వకమయిన రాజ్యాంగానికి కట్టుబడివుంది. కాబట్టి అది యితరులకు ఇచ్చే అధికారాల హద్దులు రాజ్యాంగ సూత్రాలకే లోబడి వుంటాయి

పార్లమెంటు ప్రతి నిధులు చేసే శాసనాలు, అవి చేయడానికి యివ్వబడిన అధికారాలు సరిగ్గా వినియోగించబడిన నాడు, చట్టం నిబంధనల వలెనే పని చేస్తాయి. అలాగే అన్వయం చేయబడతాయి. పార్ల మెంటు ప్రతినిధులు చేసే శాసనానికి, పార్లమెంటు శాసనానికి మధ్య ఒక ముఖ్యమయిన తేడావుంది. ఉపశాసనం చేసిన కార్యనిర్వాహ కాధికారులు వారికి సంక్రమించిన అధికారం షరతులకు లోబడి వుంటారు. ఒక నిబంధన దాని తయారీకి అధికారమిచ్చిన శాసన నియామావళి కనుగుణంగా తయారుచేయ బడినదో లేదో న్యాయ స్థానాలు దర్యాప్తుచేయవచ్చు అది శాసన ముఖ్యాంశాలకు బద్ధంకానినాడు చెల్లదని దానిని త్రోసి పుచ్చవచ్చు కొన్నిచట్టాల క్రింద చేయబడిన నిబంధనలు "ఆ చట్టంచే చేయబడిన" వాటివలెనే చెల్లుబడి అవుతాయి అందుకు ఆయా చట్టాలలోనే వసతి కల్పించబడుతుంది. ఇది ఒక ప్రాచీన సూత్రం. నిబంధనలకు చట్టంతో సమాన మయిన ప్రతిపత్తి వుంటుందని చెప్పటమే దీని ఆశయం. ఈ సూత్రం భారతదేశంలో 1898 భారతీయ తపాలాకార్యాలయాల చట్టంలోనూ అటుపిమ్మట తయారయిన మరికొన్ని చట్టాలలోనూ అవలంబించబడింది. శాసన సభ యీ సూత్రం ద్వారా తన ప్రతినిధుల శాసనాలకు తన శాసనాలలో సమానమయిన నిశ్చయ ప్రతిపత్తి యివ్వదలుచుకుంటే, ఆసంకల్పాన్ని దిగువ కారణాలపై న్యాయాధికారులు వికల్పంచేశారు —

1 ఒక నిబంధన శాసనసభ ముందుంచబడి, రద్దుచేయబడనంత మాత్రాన న్యాయాధి కారుల పరిశీలనకు అడ్డు కలుగదు

2 అల్ట్రా వైర్స్ నిబంధన చట్టంలో చేయబడిన నిబంధన వలెనే పనిచేసినా, ఆ చట్టం నిబంధనలలో దేనికి విరుద్ధంగా వుండకూడదు

3. ఒక చట్టంక్రింద చేయబడిన నిబంధన ఆ చట్టం ఆశయానికే విరుద్ధంగా వున్నప్పుడు, అది ఆ చట్టంలో చేయబడిన నిబంధన వలె అమలు జరుగడానికి వీలులేదు.

ఈ సూత్రం ఫలితాల విషయంలో చాలా భిన్నాభిప్రాయాలు వున్నాయి. సర్ డబ్ల్యు గ్రాహం—హారిసన్ **లాకీవుడ్స్** కేసునూ, సందర్భోచితమయిన యితరకేసులనూ పూర్తిగా సమీక్షిస్తూ దీనినుదహరించి న్యాయశాస్త్ర దృష్ట్యా చర్చించారు. ఆమాటలు పూర్వంనుంచీ మామూలుగా వాడబడుతున్నాయనీ, మొట్టమొదట్లో అవి ఒక ప్రయోజనాన్ని సిద్ధింప చేసి వుండవచ్చును కానీ, న్యాయస్థానాల నిర్ణయాల దృష్ట్యా వాటి వుపయోగం యేనాడో పోయిందనీ ఆయన అభిప్రాయం.

ఉపశాసనాలను ప్రధానంగా రెండు తరగతులుగా విభజించవచ్చు —

2. చట్టబద్ధమయిన నిబంధనలు, ఉత్తరువులు, లేక యిప్పుడు ఇంగ్లండులో వ్యవహరింప బడుతున్నట్టు స్టాట్యూటరీ ఇన్‌స్ట్రుమెంట్లు

2 (i) స్థానిక సంస్థలు, (ii) వ్యక్తులు, సంఘాలు లేక కార్పోరేషన్లచే చేయ బడే బైలాసు లేక రెగ్యులేషన్లు చట్ట బద్ధమయిన నిబంధనలు, వుత్తర్వులు యెక్కువ సామాన్యంగా చేయబడే రకం వుపశాసనాల క్రిందకు వస్తాయి. వాటికి చెల్లుబడి శక్తిని

చట్టాలు ప్రసాదిస్తాయి అట్టి శాసననాల చెల్లుబడిశక్తిని రెండు అంశాల దృష్ట్యా పరిశీలించ వచ్చు 1. వాటిపై శాసన సభకు గల అధికారం 2. న్యాయ స్థానాలలో వాటిపై న్యాయాధి కారులు పెట్టే అదుపు.

ఇంగ్లండులో అధికార ప్రదానచట్టం నిర్దేశాను సారం ఉపశాసనాలు నిర్ణీతమయిన కొంతకాలంపాటు పార్లమెంటు ముందు వుంచబడాలి క్వారంటియిన్ కాలం అనబడే యీ నిర్ణీత కాలంగడువు 40 రోజులు ఈ కాలంలో పార్లమెంటు ఒక తీర్మానం ద్వారా ఆస్టాట్యూటరీ ఇన్‌స్ట్రుమెంట్లను ఆమోదించ వచ్చు లేదా వాటిని రద్దు చేయమని తీర్మానించవచ్చు పార్లమెంటు అధికారం, అన్ని స్టాట్యూటరీ ఇన్‌స్ట్రుమెంటులను పరిశీలించటానికి యేర్పడిన వుభయ సభలకు చెందిన పరిశీలన సంఘం ద్వారా అమలు పరచబడుతుంది. మనపార్లమెంటులో కూడా ఒక పరిశీలన సంఘం పనిచేస్తున్నది, ప్రతిరాష్ట్ర శాసన సభకు అట్టి సంఘం వుంటే మంచిది ఇండియా లేక రాష్ట్రగెజెటులలో ప్రకటింపడే నిబంధనలకు యిప్పటికే తగినంత ప్రచారంవుంది అభ్యంతరాలను ఆహ్వానించి వాటి పరిశీలనానంతరం చట్టబద్ధ మయిన నిబంధనలకు తుదిరూప మివ్వబడుతున్నది. ఇండియాలో, ఒక చట్టం క్రింద చేసిన నిబంధనలను ఆమోదించడానికై శాసనసభ ముందుంచాలని ఆచట్టంలో పేర్కొన బడ్డంలేదు చట్ట బద్ధమయిన నిబంధనలు యెలాగూ గెజెటులో ప్రకటింప బడతాయి కాబట్టి కేవలం విషయాన్ని తెలియ చేయటం కోసం వాటిని శాసన సభకు సమర్పించటం అనవసరం. తప్పకుండా శాసన సభ ముందుంచబడే ఉపశాసనం రద్దు లేక సవరణకు దానికి అధికారంయిస్తూ చట్ట బద్ధమయిన నిబంధన చేయబడాలి.

పార్లమెంటు నుంచి అధికారం పొందినవారు మళ్ళీ దానిని మరొకరికి యివ్వడంవల్ల ఉపశాసనం సమర్థంగా నిర్వహించబడే అవకాశం పోతుందని అట్టి అధికార బదిలీకి అభ్యంతరం చెప్పబడుతున్నది.

ప్రస్తుతం సాధారణంగా తీసుకునే అర్థాన్నిబట్టి "బైలా" అంటే మునిసిపలు రకం ప్రభుత్వ సంస్థలు లేక స్థానిక ప్రభుత్వంలో సంబంధంగల సంస్థలు, కార్పొరేషన్లు, వాణిజ్య లేక తదితర ప్రయోజనాలకై యేర్పడిన సంఘాలు చేసే స్థానిక చట్టాలు లేకనియమ నిబంధనలు, నియమావళినిచేసి పరిపాలన సాగించడానికి యీ సంస్థలకు చట్టం క్రింద అధికారం యివ్వబడుతుంది. ఈ స్థానిక నియమావళిని అల్ట్రావైర్సు అనటానికి ప్రధానంగా 5 కారణాలున్నాయి 1 వాటి తయారీకి అధికారాన్నిచ్చిన చట్టం నిర్దేశించిన పద్ధతిలో అవి తయారయి ప్రకటింప బడలేదు 2 అవి దేశం చట్టాలకు విరుద్ధంగా వున్నాయి. 3. అవి యే చట్టం క్రింద తయారయినవో ఆ చట్టానికి విరుద్ధంగా వున్నాయి. 4. అనిశ్చయంగా వున్నాయి. 5 హేతుబద్ధంగాలేవు.

ఒక చట్టం క్రింద నిబంధనలు ఆ చట్ట నిర్వహణతో సంబంధంగల ప్రభుత్వశాఖచే తయారు చేయబడతాయి. అధికార గెజెట్‌లో ప్రకటనకు పూర్వంన్యాయశాఖ పరిశీలనకు పంపబడతాయి ఆ నిబంధనలు నిర్దుష్టంగా యే చట్టం క్రింద అవి చేయబడుతున్నవో ఆ చట్టం యిచ్చిన అధికారం హద్దులలో వుండేట్టుగా ఆ శాఖ చూడవలసి వుంటుంది

కరీంనగరం

కరీంనగరం, హుజూరాబాద్, సుల్తానా బాద్, మంథేన, సిరసిల్లా, మెట్‌పల్లి, జగిత్యాల

పుట్టు పూర్వోత్తరాలు -

1904 (1314 ఫస్లీ) కన్న పూర్వం కరీం నగరం జిల్లా వెలగందల్ జిల్లాగా పరిగణింప బడేది ఆ నాడా జిల్లాలో తొమ్మిది తాలూకా లుండేవి.

వెలగందల్ నుండి జిల్లా కార్యాలయాలను 1904 సంవత్సరానంతరం కరీంనగరానికి మార్చ డమే కాకుండా, తాలుకా సరిహద్దుల్లో కూడ మార్పులు చేయబడి, పరకాల్ తాలుకాను కరీం నగరంలో చేర్చి మొత్తం ఏడు తాలుకాలతో నాడు జిల్లా వ్యవహారాలు నిర్వహింప బడుతుం డేవి


1950 సంవత్సరంలో జాగీర్ ప్రాంతాలను ఖాల్సాలుగా రూపొందించినపుడు, మెట్‌పల్లి (మహల్) ని యీ జిల్లాలో విలీనం చేయడంవల్ల మొత్తం తాలూకాల సంఖ్య ఎనిమిదైనది 1953 లో ఖమ్మం జిల్లా అవతరించినపుడు పర్‌కాల్ తాలుకా యీ జిల్లానుండి సంలీనం చేయబడి, ఖమ్మం జిల్లా భౌగోళిక ప్రాంతంలో విలీనం చేయబడుటవల్ల మెట్‌పల్లిని కలుపుకొని మొత్తం ఏడు తాలుకాలతో యీ జిల్లా విభజన జరిగింది. ప్రస్తుతం యీ జిల్లాలో మూడు రెవెన్యూ డివి జన్లు, ఏడు తాలుకాలు ఉన్నవి మూడు రెవె న్యూ డివిజన్లు కరీంనగరం, పెద్దపల్లి, జగిత్యాల వాటిలో వున్న తాలుకాలు క్రమంగా

II భౌగోళిక హద్దులు .-

ఈ జిల్లా తెలంగాణ జిల్లాల్లో కెల్లా భౌగోళికంగానే కాకుండా, జనా భారీత్యాను అత్యధిక ప్రాధా న్యత కలిగి ఉన్నది 109 7గ్రామాల్లో 12,28,164 ప్రజానీకం వసిస్తున్నారు అందు ఎనిమిది పట్టణ ప్రాంతాల్లో 97979 ప్రజానీకం నివసిస్తున్నారు, అనగా ఒక్కొక్క చదరపు మైలు భూ భాగంలో 317 జనాభా నివసిస్తున్నారు

గోదావరి మహల్లి యీ జిల్లాకు తూర్పు మరి యు ఉత్తర దిశలగుండా ప్రవహిస్తూ ఆదిలా బాద్ జిల్లాను కరీంనగరం నుండి విడగొడుతుంది ఈ జిల్లాకు ఈశాన్య భాగంలో ఓరుగల్లు, దక్షిణ నైరుతి వైపు నల్లగొండ, పడమరలో నిజామా బాద్ జిల్లాలు ఉన్నవి

యీ జిల్లా విస్తీర్ణం 4,504 చదరపు మైళ్లు, జనసంఖ్య 14,28,168 సేద్యం యోగ్యమగు భూమి 17,87,290 ఎకరాలు సేదం చేయబడు తున్న భూమి 13,40,772 ఎకరాలు అందు మా గాణి 2,92,599 9 ఎకరాలు. మెట్టలేదా ఖుష్కీ భూమి 14,94,690 34 ఎకరాలు అడవి ప్రాం తం 6,82,970 ఎకరాల భూ భాగం పై వ్యాపించిఉంది అడవి ప్రాంతం ముఖ్యంగా



KARIMNAGAR
DISTRICT
GODAVARI RIVER
DHARMAPURI
RAIPTNNAM
METPALLI
JAGTIAL
METPALLI
JAGTIAL
BAGDAPALLI
CHEGAON
SULTANABAD
NEMALIKONDA
PEDDAPALLI
Rs
MANTHANI
MAHA DEOPUR
PALMALA
MANTHANI
KANAKANUR
SANBAZ PALLI
VEMULAVADA
SIRSILLA
MANA-
KONDUR
SULTANABAD
JANGID
SIRSILLA
MANSIR RIVER
KARIMNAGAR
THANUGAL
JAMI-
KUNTA
GHAMBIR RAO PET
PROJECT
SUNIGRAM
HUZURABAD
HUZURABAD
KATKUR
YELKATURTI
REFERENCE
DISTRICT BOUNDARY
TALUK BOUNDARY
STATE HIGH WAYS
ROAD
RAILWAYS BROAD GAUGE
RIVER
R.R.P

మంథేన, మెట్‌పల్లి, జగిత్యాల తాలుకాల్లో అధికంగా వ్యాపించి ఉంది ఇకపోతె భూమి శిస్తు ఈజిల్లాలో సెటిల్‌మెంట్ ప్రకారం మొత్తం సేద్యానుకూలమైన భూ భాగంపై రు॥ 39,65,324 = 92 పై॥ (1957-58) సంవత్సరంలో రు॥ 54,48,142 = 66 NPS వసూలు చేయ బడింది మాగాణి పై సెటిల్‌మెంట్ ప్రకారం రు॥ 2,34,120=03 పైసలు, మెట్ట భూమిపై రు॥ 15,71,204=89 విధించ బడింది ఇదిగాకుండా ఇతర ఆదాయ శాఖల శిస్తులేదా పన్ను క్రింద సూచించిన ప్రకారం వసూలు చేయబడుతున్నది అబ్కారీపన్ను రు॥ 79,15,059 = 95, అమ్మకం పన్ను రు॥ 9,16,664 = 59, మత్స్యాదాయం రు॥ 63,149, అడవులపై ఆదాయం రు॥ 22,07,145 = 89 కలదు

III నదీనదాలు :-

గోదావరి, మానేరు నదులు యీ జిల్లాకు జీవనాడులు ఇవికాక చిన్న నదులు చాల ఉన్నవి వానిలో కొన్నిలటిపై మధ్య రకం ప్రాజెక్టుల నిర్మాణం కూడ రెండవ, మూడవ ప్రణాళికల జరుగ నున్నది గోదావరి నది యీ జిల్లాలో 179 మైళ్ళు ప్రవహిస్తూ మధ్య ప్రదేశ్ భాగమగు చాందా బస్తరు ప్రాంతాల నుండి యీ జిల్లాను వేరు చేస్తున్నది మానేరు నది పడమటినుండి తూర్పువైపు పారుతూ కర్ల గుంట వద్ద ఉత్తర దిశగా మళ్ళి మహదేవ్‌పురం వద్ద గోదావరిలో కలసి పోతుంది

IV ఖనిజాలు -

40 శాతం ఇనుముగల ముడి పదార్థం అనేక మిలియన్ టన్నులు యీ జిల్లాలో లభించ గలదని ఖనిజ శోధన వేత్తలు అంచనా వేశారు ఇది ఎక్కువగా సుల్తానాబాద్, జగ్‌త్యాల్ తాలుకాలో లభిస్తుంది సోపురాయి అధికంగా తురకల మద్దికుంట, మెడిపల్లి గ్రామ పరిసరాల్లో దొరుకుతుంది. సిమెంట్ ఉత్పత్తికి ఉపయోగపడు మేలుకరపు సున్నపురాయి సుల్తానాబాద్ తాలుకా, ఊట్నూరులోను, జగత్యాల్ తాలుకా నేరెళ్ళ అడవి ప్రదేశాల్లో లభ్యమవుతుంది

V వర్ష పాతం, శీతోష్ణస్థితి -

పంవత్సరాంతం వరకు యీ జిల్లా సరాసరి వర్షపాతం 35 అంగుళాలు. మే నెలయందు ఇక్కడి ఉష్ణోగ్రత 111° ఫా వరకు పెరుగుతుంది. డిసెంబర్ మాసంలో 81° ఫా వరకు దిగిపోతుంది కనిష్ట ఉష్ణోగ్రత అప్పుడపుడు 56° ఫా వరకు కూడా తగ్గుటకలదు

VI భూములు :-

ఇక్కడి భూములు మూడు రకాలు (1) సుద్ద నేల (2) బుడుగు లెక చీకునేల (3) రేగడి, నేల రబ్బీ పంటకు చాల అనుకూలమైంది. తేమగల భూ ప్రాంతాలు చాలవరకు తోటలకు, కొంత వరకు రబ్బీ పంటలకు అనుకూలిస్తవి సుద్ధనేల ఖరీఫ్ పంటలకు యోగ్యంగా ఉంటుంది నదీ లోయలో సారవంతమగు వండు భూమి ఉంది గోదావరి సమీప పల్లపు ప్రాంతాల్లో రేగడి భూమి ఉన్నా, పల్లపు సాగుకు అనుకూలించే ఎర్ర నేల అ కం

VII పంటలు -

ఇక్కడ సాధారణ పల్లెవాసి అధికంగా ఉపయోగించు ఆహారం పంటజొన్న. ఇది 3,08,474 ఎకరాల్లో పండించ బడుతుంది ఈ పంట మొత్తం ఉత్పత్తి 40,000 టన్నులు. ఇతరత్రా పండించ గల ఆహార ధాన్యాల్లో వరి, మక్క, పెసలు, ఉలవలు గణింప పదగినవి,

VIII వ్యవసాయం; నీటిపారుదల సౌకర్యం :-

ఈ జిల్లాకు ఉల్లేఖించ దగినవి ఐదు ప్రాజెక్టులు కలవు వాటితో పాటు చిన్న నీటి వనరులు యీ దిగువ వివరించిన విధంగా ఉన్నవి

	సంఖ్య
(1) పది ఎకరాలలోపు సేద్యం కాగలవనర్లు	2,277
(II) పది నుండి 100 ఎకరాల వరకు సేద్య యోగ్యవు వనర్లు	993
(III) పదినుండి 100 ఎకరాలు సేద్యం కాగలవు కాని ప్రస్తుతం నిరుప యోగంగా ఉన్నవనర్లు	1587
(IV) నూరు నుండి ఎక్కువ ఎకరాలు సేద్యం కాగల వనర్లు	463
మొత్తం	5,320

ప్రభుత్వంవారు గత సంవత్సరం రెండు లక్షల ఏబదివేల రూపాయలు నీటి వనరులను మరమ్మతు చేయడానికి కేటాయించారు అందుకు గాను 116 నీటి వనర్లు రు॥ 1,68,128 ల, వ్యయంతో పునరుద్ధరించ బడినవి అయినా గత సంవత్సరపు పంట యీ జిల్లా కుచాలలేదు. దాదాపు 3,40,633 టన్నుల ఆహార ధాన్యాలు ఇతర ప్రాంతాలనుండి తెప్పించు కోవలసి వచ్చింది

అధికాహారోత్పత్తికి దోహద పూర్వకంగా, బావుల త్రవ్వకానికిగాను, పాత బావులను బాగు చేసు కోవడానికి, ఆయిల్ ఇంజన్లు తెప్పించు కొవడానికి, వ్యవసాయపు పనిముట్లు కొనడానికి, మంచి విత్తనాలు, ఎరువులు కొనడానికి గాని తక్కావీ అప్పులు రైతాంగానికి 1958 59 లో, రూ॥ 2,90,462 ప్రభుత్వం ఇచ్చింది.

IX ప్రాజెక్టులు:- (1) మానేరుప్రాజెక్టు

దీనిని 1945, లో ప్రారంభించి 1950 లో సంపూర్తి చేయబడింది దీని నిర్మాణానికి రూ॥ 113.95 లక్షల వెచ్చింబడింది. ఈ ప్రాజెక్టు క్రింద 77 వేల ఎకరాల భూమి సాగుబడిలోకి వస్తుంది ఇంత వరకు 14 వేల ఎకరాలు సాగు అవుతున్నది.

(2) శనిగరం ప్రాజెక్టు - (కరీంనగరం)

కరీంనగరం జిల్లా ప్రాజెక్టులన్నింటిలో కలా యిది చాల పురాతన మైనది దీని క్రింద యీనాడు మూడు వేల ఎకరాలు సాగుబడి అవుతున్నది కాని మొత్తం 4856 ఎకరాల భూమికి యీ ప్రాజెక్టు నీటి సదుపాయం కలిగిస్తుంది.

(3) ఛెగ్గాం ప్రాజెక్టు :-(సుల్తానాబాద్)

ఈ నిర్మాణం 1947 సంవత్సరంలో రూ॥ 2,18,000 పెట్టుబడితో పూర్తిగా వించబడింది. 1102ఎకరాల భూమి దీని క్రింద సాగుబడి కావలసి ఉండెను కాని అంచనాల అవక తవకలవల్ల అనుకున్న ధ్యేయం సాధ్యమవుటలేదు.

(4) యాకిన్‌పురం ప్రాజెక్టు — (మెట్‌పల్లి)

ఈ నిర్మాణం 1950 లో రూ 3,55,000, లవ్యయంతో పూర్తి అయింది. దీని క్రింద 1,200 ఎకరాలు సేద్యం కావలసి వుంది కాని 876 ఎకరాలే ప్రస్తుతం సాగుబడిలోకి వచ్చాయి.

(5) బండలవాగు ప్రాజెక్టు —(సుల్తానాబాద్)

ఈ ప్రాజెక్టు 1855, వ సంవత్సరంలో నాలుగున్నర లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి అయింది ఆయకట్ అంచ

నాల ననుసరించి యీ ప్రాజెక్టు క్రింద 1040 ఎకరాలు సాగుబడి అవవలసిఉంది కాని ప్రస్తుతం 234 ఎకరాలే సాగుబడి అవుతున్నది. కాలక్రమేణా అనుకున్న అంచనాల ప్రకారం మొత్తం భూమి సాగుబడిలోకి రాగలదని భావించబడుతున్నది

(6) పోచంపల్లి ప్రాజెక్టు

(గోదావరి ప్రాజెక్టు) గోదావరి నదిపై పోచంపల్లి గుట్ట వద్ద మూడున్నర మైళ్ళ ఆనకట్ట నిర్మించటానికి ఆలోచిస్తున్నారు ఆ ఆనకట్ట నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల సరిహద్దులను ఛేదించుకు పోతుంది ఆనకట్ట యొక్క పొడువు ఏడు మైళ్ళ నాలుగు ఫర్లాంగులు యీ ప్రాజెక్టు నిర్మాణం వల్ల మొత్తం 52 గ్రామాలు మునిగి పోవచ్చును దీనిక్రింద 39,03,787 ఎకరాల భూమికి నీటి సౌకర్యం లభిస్తుంది ఇది బహుళార్థ సాధక ప్రాజెక్టు కావడం వల్ల, రామగుండం థర్మల్ స్టేషన్‌తో సంబంధం ఏర్పరచిన ఎడల సుమారు 17,000 కిలో వాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి దోహదం కలుగుతుంది యీ ప్రాజెక్టు నిర్మాణం కావడానికి రూ 6,73,5000 కావలసి ఉంది మూడవ ప్రణాళికా కాలంలో దీని నిర్మాణం సంపూర్తి కావచ్చు

X కుటీర పరిశ్రమలు

కరీంనగరం జిల్లా అనాదినుండి కుటీర పరిశ్రమలకు పేరెన్నిక గన్నట్టిది విశ్వ కర్మల వెండి బంగారు తీగ, నగ, నగిషీపనులు, వాని నాణ్యత దేశవ్యాప్తమగు మన్నిక గన్నదనుటకు మన రాష్ట్రపతి Dining Table పైగల నగిషీ పనియే సాక్షాన్ని దర్శనము. రజత, స్వర్ణాభరణములనే గాక గాజులు పాందాన్లు, పైట పిన్నులు, తల పిన్నులు, సిగరెట్ కేసులు, నగల పేటికలు, ఉంగరాలు, ఒకటన నేల సున్నితము, సుకుమారంఉట్టిపడే ఏ వస్తువునైనా రూపొందించడం యీ విశ్వ కర్మలకు ఉగ్గుతో పెట్టిన విద్యయే ! ఈ నాడు సర్వసాధారణంగా అరుదు అనిపించే గొప్ప శిల్పం, అతిసున్నితమూ, క్లిష్టమూ అయిన పనితనం ఇక్కడ విశ్వ కర్మల హస్తాల్లో అతి సులభమూ సర్వసాధారణమూ అయి విరాజిల్లుతున్నది. గత మూడు నాలుగు సంవత్సరాలనుండి విశ్వకర్మ సహకారలఘు పరిశ్రమాలయం బహుసమర్థనీయంగా నడుపబడుతున్నది. సుమారు 150 విశ్వకర్మలు తమ సంప్రదాయ సిద్ధమగు వృత్తిపై ఆధారబడి బ్రతుకు తున్నారు సహకార సంఘం స్థాపించ బడినాక ప్రభుత్వం 30,000 రూ ల నిధిని యీ పరిశ్రమాభివృద్ధి కొరకు కేటాయించారు గత సంవత్సరం 3,000 రూపాయలు యీ సంఘానికి ప్రభుత్వం మంజూరుచేసింది.

(2) పూడూరులో

లఘు పరిశ్రమ రీత్యా పూడూరులో కత్తెరలు చిన్న కత్తులు, టేబుల్‌స్పూన్లు, వగైరా సామగ్రి మంచి పనితనంతో తయారు చేయబడు తున్నది. కామర్స్ ఇండస్ట్రీస్ శాఖ పక్షాన 60,000 వేల పెట్టుబడిలో ఒక స్కీము తయారు చేయబడింది. ఆ స్కీమును అమలు జరుపడానికి ఒక శిక్షణ కేంద్రం స్థాపించి, అందుకొంత కాలం వరకు పనివాండ్రకు శిక్షణ గరపి, శిక్షణానంతరం వారికి అనుకూలమగు యంత్ర సామగ్రిని ప్రభుత్వ పరంగా ఇప్పించి, వారి పరిశ్రమను అధునాతన పోకడల ననుసరించు నట్లు మలచుటకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది గత సంవత్సరం 26,000 రూ లు యీ పరిశ్రమను ప్రోత్సహించడానికి ప్రభుత్వం మంజూరు చేసింది ఈ లఘు పరిశ్రమ ద్వారా 40,000 రూ ల విలువగల వస్తూత్పత్తి చేయించడానికి కరీంనగరపు కామర్స్ అండ్ పరిశ్రమల శాఖ ప్రయత్నించి రూ॥ 5,637 = 51 విలువగల వస్తూత్పత్తి చేయించడంలో కృతకృత్యత గాంచింది

(3) **మెట్‌పల్లి తాలుకా ఖద్దరు పరిశ్రమకు పెట్టింది పేరు.** ఖద్దరు పరిశ్రమ అక్షరాలా లఘు పరిశ్రమ. దీని యొక్క నాణ్యత మన్నిక వ్యక్తి యొక్క నిర్మాణ కౌశలం,పనితనంపై ఆధారపడి ఉంటుంది యావద్భారత దేశంలో మెట్‌పల్లి ఖద్ధరు పరిశ్రమ మన్నికకూ, నాణ్యతకూ, ఉత్పత్తికీ పేరెన్నిక గన్నది. పనితనానికి, నాణ్యతకూ మెట్‌పల్లి ఖద్దరు పరిశ్రమ యావద్భారత దేశంలో ప్రథమ శ్రేణికి చెందుతుంది, ఉత్పత్తిలో రెండవ శ్రేణి వహిస్తుంది. ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ గారికి ఖద్దరు మగ్గం పైననే ఒక నెహ్రూ షర్టును తయారుచేయించి మెట్‌పల్లి ఖద్ధరు కుటీర పరిశ్రమ పక్షాన బహూకరించడం జరిగింది

(4) "మోహన్‌రావుపేట" లో సంగీత, వాద్య సామగ్రిని కుటీర పరిశ్రమల రీత్యా తయారు చేయడం జరుగుతున్నది ఈ పరిశ్రమను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పూను కొనకపోయినప్పటికీ అక్కడి పనివారల వైయక్తిక కళా నైపుణ్యంవల్లనే తమ సామగ్రిని చాల వరకు బొంబాయి ప్రాంతంలో విక్రయించుకుంటున్నారు

(5) ఎనుబది సంవత్సరాల క్రితం మెట్‌పల్లికి సమీపంలోగల ఇబ్రాహీంపట్నంలో ఉక్కు కుటీర పరిశ్రమద్వారా తయారు చేయబడేది ఈ నాడు ఏ బలవత్తర కారణాలవల్లనో కాని ఆ పనితనపు ఛాయలు కూడా కానరాకుండా పోయినవి కాని నేటికినీవారి ,పరిశ్రమకు స్మృతి చిహ్నంగా నిలిచి ఉన్న"చెత్త ఉక్కు" ఒక గుట్ట రూపంతో ఊరి బయట కరిగిపోకుండా నిలిచి ఉన్నది

పైన వివరించిన లఘు పరిశ్రమలే కాక, యీ జిల్లా కంబళ్ళనేతకు, తోళ్ళు పదును చేయుటకూ, చేతి కాగితం తయారు చేయడానికి,చేనేతకు మంచి కీర్తి సంపాదించుకున్నది.

XI తంతితపాల శాఖ

1957 58 సంవత్సరపు లెక్కల ప్రకారం యిక్కడ ఒక ముఖ్యకార్యాలయం, ఇరువయి ద్వితీయ శ్రేణి కార్యలయాలు,300 శాఖా కార్యాలయాలు, నాలుగు తంతికార్యాలయాలున్నవి

రహదార్లు

ఈ జిల్లాయొక్క రోడ్ల నిడివి మొత్తం 407 మైళ్ళు, 332 కంకర రోడ్లు, 75 మైళ్ళ మొరం రోడ్డు, 10 మైళ్ళ మూడుఫర్లాంగుల తార్ రోడ్డు ఉన్నది.

XII మార్కెట్లు

ఈ జిల్లాలో ఆరు సక్రమ పద్ధతుల్లో నిర్వహింపబడుతున్న మార్కెట్లు ఉన్నవి అవి పెద్దపల్లి, కరీంనగరం, జగ్‌త్యాల, జమ్మికుంట, కోరుట్ల, మెట్‌పల్లి, పట్టణాల్లో ఉన్నవి వీటన్నిటిలోకల్లా పెద్దపల్లి మార్కెట్టు పేరెన్నిక గన్నది రోడ్డు, రైలు సౌకర్యాలు అధికంగా ఉండుటచే వ్యాపారానికి ఆమార్కెట్టు అనుకూలంగా ఉంది కరీంనగరం జిల్లా వాణిజ్య దృక్పథం రీత్యా పేరెన్నికగన్నప్పటికీ, రవాణా రహదారి సౌకర్యాలు అనుకూలంగా లేనందువల్ల అనుకున్నంతగా యీ జిల్లా వాణిజ్యరీత్యా రాణించలేక పోతున్నది ఇక్కడ పండించబడు ముఖ్య పంట సరుకుల్లో ధాన్యం, వేరుశెనగ, మిరపవరుగు, పై మార్కెట్లద్వారా ఇతర ప్రాంతాలకు పంపించ బడుతున్నవి మార్కెట్ల ద్వారా మార్కెట్టు సంఘానికి ప్రతి రూపాయిపై 25 పైసలు పన్నుగా లభిస్తుంది విక్రయ దారుకు నూరు రూపాయలు, లైసన్స్ ఫీసు ప్రతి క్రయ విక్రయ దారునిపై బైలాస్ కనుగుణంగా విధించబడి, మొత్తం అమ్మకం పన్నులో 50 శాతం మార్కెట్టు నిర్వాహణకూ, 10 శాతం నిలవ పద్దుకూ, 10 శాతం కేంద్ర

ఆదాయపు పన్నుకూ, 30 శాతం రాష్ట్ర నిలవ పద్దుకూ చెల్లించబడుతుంది

XIII దేవాలయాలు, దైవాదాయం

సాలీనా వేయి రూపాయల దైవాదాయం కల దేవాలయాలు యీజిల్లాలో 20 ఉన్నవి. అయినా ఇంతవరకు ప్రభుత్వయాజమాన్యంలో ఉన్న దేవాలయాలు ఏడు మాత్రమే ఉన్నవి రజిష్టర్ అయిన దేవాలయాలు సుమారు 500 ఉన్నవి

	ఆదాయం.
శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం (వేములవాడ)	2,75,000
శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయం (కొత్తకొండ)	15,000
శ్రీ ఓదెల మల్లన్న ఆలయం (ఓదెల)	13,000
శ్రీ సీతారామ స్వామి ఆలయం (ఇల్లంతకుంట)	12,036
శ్రీ వీరవెంకట విర్థళేశ్వర స్వామి ఆలయం (రామడ్గు)	3,360
శ్రీ కొండ గట్టు వీరాంజనేయస్వామి (కొండ గట్టు)	3,100
శ్రీ లక్ష్మీనరసింహస్వామి (ధర్మపురి)	2,145
శ్రీ నృసింహస్వామి (నాంపల్లి)	2,280
శ్రీ వెంకటేశ్వరస్వామి (సిరిసిల్ల)	2,007
శ్రీ సీతారామస్వామి (కొర్యోడ)	1,500
శ్రీ వెంకటేశ్వరస్వామి (పెద్దపల్లి)	3,194
మొత్తం	3,32,622

వేములవాడ, ధర్మపురి, కాళేశ్వర క్షేత్రాలు యావదాంధ్రలోనే కాక యావద్భారతదేశ ఖ్యాతికి పాత్రమైఉన్నవి ఏడాది పొడుగునా యాత్రికులు, భగవద్భక్తులు, ఎడతెరపి లేకుండా నడుస్తూ భగవద్దర్శనం చేసుకుని పునీతులై పోతూ ఉంటారు ఈ మూడు దేవస్థానాలకు క్షేత్ర మహత్మ్యంతో పాటు, చారిత్రక రీత్యానుఅత్యధిక ప్రాశస్త్యం ఉన్నది

(1) వేములవాడ:—

ఈ దేవస్థానం సిరిసిల్ల తాలూకాలో ఉంది. వేములవాడ దేవాలయ నిర్మాణం శ్రీ రాజ రాజ నరేంద్రుని కాలంలో జరిగి యున్నట్లు చారిత్రికాధారాలు చెబుతున్నవి. ప్రస్తుతం శ్రీ రాజ రాజేశ్వర స్వాములవారు అధిష్టించిన దేవాలయానికన్నా భీమేశ్వర దేవాలయపు శిల్ప చాతుర్యం, నిర్మాణ కౌశలం, అత్యద్భుతంగా ఉన్నవి. అది నిర్మించిన రాజు, దేవాలయ నిర్మాణానికైన ఖర్చుల పట్టిక తయారు చేసే సరికి శ్రీ రాజ రాజేశ్వరుడు కుపితుడై ప్రస్తుతం తిష్టవేసుకున్న దేవాలయానికి వేంచేశాడని లోక వాడిక ఒకటి వున్నది. ఇక రెండవ జనవాక్యాన్ననుసరించి, పూర్వదేవాలయంలో బహిష్టుఅయిన "లేమలవాడ" లేమ ఒకర్తు ఏనిమిత్తమో దేవాలయ ప్రాంగణంలో పొరపాటున అడుగిడిన నేరాన్ని పురస్కరించుకొని స్వాములవారు తక్షణమే ప్రస్తుతం ఉన్న దేవాలయంలో ప్రతిష్ఠించారట! ఏది ఏలా ఉన్నా, ఆనాడు గ్రామం లేమల ప్రభావంచే లేమలవాడగా ప్రసిద్ధిగాంచినా, యీ నాడది "లేనులవాడ" గా సార్ధక్యం వహించింది అయినా శ్రీ రాజ రాజేశ్వర స్వాముల వారి కరుణా కటాక్ష వీక్షణ ప్రభావంవల్ల, యాత్రికుల రాకపోకలు, నివాసాదులవల్ల స్థానికులకు కొంత ఆదాయ మార్గం ఏర్పడింది ఈ నాడీ దేవస్థానం పేరనే కరీంనగరపు కాలేజీ ప్రవర్ధమాన

మవుతున్నది కాలేజీ ఖర్చులకు గాను ఏటా 50,000 దేవాదాయం నుండి లభిస్తున్నవి దీని కి తోడు ఒక సంస్కృత పాఠశాల, ఒక సంగీత శిక్షణాలయం, ఒక లైబ్రరీ, స్థానిక పాఠశాలకు కొంత సహాయం లభిస్తున్నది మున్ముందు జిల్లా వైద్యశాలలకుకూడ కొంత ఆర్థిక సహాయం లభింపజేయాలని దేవాలయ నిర్వహణ సంఘం ఆలోచిస్తున్నది

(2) కాళేశ్వరం

ఇది మంథెన తాలూకాలో ఉంది మంథెన కు 28 మైళ్ళు తూర్పుదిశకు గోదావరి ఒడ్డున యీ పురాతన శిల్ప శిథిల దేవాలయాలు ఉన్నవి కాళేశ్వర క్షేత్రాన్ని దక్షిణకాశి అని పిలువడంకూడ కద్దు ఆంధ్రదేశానికి గల త్రిలింగాలలో ఇది ఒకటి అని సాహితీలోకంలో చాల వరకు విశ్వాసం, అందుకు చారిత్రిక నిదర్శనాలు కూడ ఉపపత్తిని చేకూరుస్తున్నవి. చారిత్రకంగా అత్యుత్తమమైన ఆంధ్ర సంస్కృతీ చరిత్రకు, పూర్వ వైభవ ప్రాభవాలకు యీ దేవాలయం సాక్షీభూతము కాళేశ్వరమే భౌగోళిక సరిహద్దులరీత్యా ఆంధ్రప్రదేశ్‌కు మూడవ హద్దు. గోదావరి ఇవతలి గట్టున కాళేశ్వరం, అవతలి గట్టున మధ్యప్రదేశ్ భాగ మైన బస్తరు జిల్లా ఉంది మొత్తంపై యీ క్షేత్ర చరిత్ర రెండు వేల సంవత్సరాలకు పూర్వ పుదని ఇచట గల జైన, బౌద్ధ మతచ్ఛాయలు చెప్పకయే చాటుతున్నవి. కాళేశ్వరం చేర డానికి మంథెన నుండి రోడ్డు సౌకర్యంలేదు

ధర్మపురి

ధర్మపురి దేవాలయ నిర్మాణం చాళుక్యరా జన్యుల కాలంలో జరిగిందనడానికి అక్కడ జన వాడుకలోగలకట్టు కథలే ప్రస్తుతా ధారాలు శ్రీ వైష్ణవులకు, విష్ణు భక్తులకు ఈ దేవాలయ లక్ష్మీ నరసింహ్మస్వామి ఆరాధ్య దైవము గోదావరి గట్టునగల యీ దేవాలయం చాల పవిత్ర స్థలంగా భావింపబడుతున్నది లక్ష్మీ నరసింహస్వామి దర్శనం చేసుకోనడానికి ముందు భక్తులు పవిత్ర గోదావరిలో తలనిండ మునిగి పునీతులై దైవ కటాక్షమును చూరగొంటారు.

(4) నగునూరు

కరీంనగరానికి నాలుగు మైళ్ళ దూరంలో గల నగునూరు, ఒక నాడు నాలుగు నూర్ల మంది రాలకు ఆటపట్టు చాళుక్య నృపతియగు రాజ రాజనరేంద్రుడే వీటి నిర్మాణకారకుడని శిలాఫలక లిఖితాక్షరాలు చాటుతున్నాయి నాలుగునూర్ల మందిరాలుండ బట్టియే ఆ గ్రామం "నగునూర" ను పేర సార్థక్యం వహించింది నాలుగునూర్లు రానురాను "నాలుగునూరై" అనంతరం "నాగు నూరై" తదుపరి నగునూరై నిలిచిందనుటకు ద్రవిడ భాషా శాస్త్రవేత్తలు వెనుకంజ వేయరు ఇక్కడ గల శిల్ప ఖండాలు, జ్యోతిర్లింగాలు, గజ స్థంభాలు, మండపాలు సాధారణంగా తెలుగు జిల్లాల్లో మరెక్కడా లభించవు. అయినా నేడది జీర్ణ చరిత్రకు సాక్షా జీర్ణ స్వరూపం

XIV పశువైద్య శాఖ

ఈ జిల్లాలో పశుగణ సంఖ్య 16,23,713, కోళ్ళ సంఖ్య 4,21,711 ఇక్కడ ఒక పశుగణా ధికారి, పశురక్షణాధికారి, ఆదర్శ పశు కేంద్రపు అధికారి మొదలగు గజిటెడ్ అధికారులే కాక 15 గురు పశు సంవర్ధక సహాయకులు కూడ ఉన్నారు.

ఇంతకు యీ జిల్లా గ్రామాల్లో 38 విత్తనపు ఆంబోతులను ప్రభుత్వం పశుశాఖ పక్షాన పంపిణీ చేసింది ముర్రాగేదెలు కూడ పాల సౌకర్యార్థం గ్రామాలకు సప్లయి చేయబడినవి. మాల్వీ జాతీ పశుగణాన్ని అభివృద్ధి చేయడానికి యీ జిల్లా పశుగణాధి కారులు చక్కని పథకం ఒకటి తయారు చేస్తున్నారు

XV వైద్య శాఖ

జిల్లా కేంద్రంలో ఒక కేంద్ర వైద్యాలయం తో పాటు తాలుకా ప్రాంతాల్లో 12 అల్లోపథిక్, తొమ్మిది యూనానీ, ఆరు ఆయుర్వేద వైద్య శాలలే కాకుండా, రెండు ప్రభుత్వ సహాయం పొందుతున్న ఆయుర్వేద వైద్య శాలలు కూడ యీ నాడు జిల్లా ప్రజానీకపు అవసరాలను తీర్చు తున్నవి ఇవి గాకుండా (6) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కూడ ఉన్నవి వాటన్నిటిలో 35 మంచాలకు వీలు కల్పించ బడింది

ఈ విధంగా జిల్లా మొత్తం పై రోజుకు సగటున 148.33 ఇన్-పేషెంట్సు, 1577.1 అవుట్ పేషెంట్సు మొత్తం వైద్యశాలా రజిష్టర్లలో పేరు నమోదు చేయించు కుంటున్నారు.

జిల్లా కేంద్ర వైద్యాలయానికి ఒక **Chest clinic** ఒక **Ambulence Van** ఒక సంచారక వ్యాన్, ఒక ఎక్స్‌రే యునిట్, ఒక గ్రామ పారిశుద్ధ్యయూనిట్, ఒక వైద్య మరియు ఆరోగ్యయూనిట్, పది కుష్ఠువ్యాధి క్లినిక్కులు కూడ ఉన్నవి.

XVI స్థానిక సంస్థలు: ఆదాయం

ఈ జిల్లాకొక జిల్లాబోర్డు, రెండు నగర మున్సి పాలిటీలు, పది పట్టణ మున్సి పాలిటీలు, 1[illegible] గ్రామ పంచాయతీలు ఉన్నవి. ఇటీవల గ్రామాల్లో ఎన్నికలు జరిగి గ్రామపంచాయతీలు చట్టరీత్యా నెలకొల్ప బడినవి. త్వరలోనే మెహతా కమిటీ రిపోర్టు ననుసరించి ప్రభుత్వాధికారంలో చాలా భాగం ప్రజలకు అప్పగించడం జరుగనున్నది. 1957-58 సంవత్సరంలో జిల్లా బోర్డు యొక్క ఆదాయం రు. 7,33,246, వ్యయం రు. 3,36,561.

XVII సమాజ వికాస కేంద్రాలు

రెండవ పంచవర్ష ప్రణాళికాకాలం ముగిసే లోగా యీ జిల్లాలో 21 సమాజ వికాస కేంద్రాలు స్థాపించ బడగలవు ప్రస్తుతం పది వికాసకేంద్రాలు సమాజాభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపుతున్నవి. ఇటీవలనే నర్మాల్ సమాజ వికాస కేంద్రాన్ని సిరిసిల్ల తాలూకాలో ఏర్పరచారు పది వికాస కేంద్రాల ద్వారా కరీంనగరపు జనాభాలో సగభాగం లాభం పొందుతున్నారు. ఈ వికాసకేంద్రాల ద్వారా గ్రామాల సర్వతోముఖాభివృద్ధిని సత్వరంగా సాధించడమే ప్రభుత్వ ధ్యేయం. ప్రజల సహకారం, అండ దండలు సమాజాభివృద్ధి కార్యకలాపాలను అమలు జరిపించడానికి అవసరం. అనగా తమ ఇల్లును తామే సత్వరంగా ప్రభుద్యోగుల సాంకేతిక, వైజ్ఞానిక, సహాయం, సలహాలవల్ల చక్కబెట్టు కొనుటకు ప్రభుత్వము యీ పథకాన్ని ప్రజానీకపు అభ్యుదయం కోసం అమలు జరుపుతున్నది.

వర్తమాన కేంద్రాలు—జనాభా—గ్రామాలు—తాలూకా

(1)	మెట్‌పల్లి	66,104	57	మెట్‌పల్లి
(2)	గంగాధర	84,288	62	కరీంనగరం
(3)	భీమదేవరపల్లి	72,557	45	హుజూరాబాద్
(4)	కరీంనగరం	80,093	38	కరీంనగరం
(5)	సుల్తానాబాద్	69,519	48	సుల్తానాబాద్
(6)	మంథెన	46,183	52	మంథెన
(7)	వేములవాడ	76,420	57	సిరిసిల్ల
(8)	మల్యాల	67,692	47	జగ్‌త్యాల
(9)	హుస్నాబాద్	67,161	40	కరీంనగరం
(10)	నర్మాల్	74,994	63	సిరిసిల్ల

సమాజ వికాస కేంద్రాలు స్థాపించ బడనున్న గ్రామాలు లేదా కేంద్రస్థానాల పేర్లు యీ విధంగా ఉన్నవి.

(1) జూలపల్లి, (2) అప్పన్నపేట, (3) కమలాపురం, (4) ఎలుబాక, (5) కమలాపురం, (హుజూరాబాద్) (6) నుస్తులాపురం. (7) కల్లెడ, (8) జగ్త్యాల, (9) మహాదేవ్‌పురం, (10) కోరుట్ల, (11) సిరిసిల్ల

ఎన్నికలు; శాసన సభ్యులు

ఈజిల్లాకు ఇద్దరు లోకసభ సభ్యులు (అందు ఒకరు షెడ్యూల్డు తరగతివారు) ఎన్నికైనారు జనరల్ సీటుకు ఎన్నుకో బడినవారు శ్రీ శ్రీరగంరావు గారు. రిజర్వుసీటుకు శ్రీ ఎం ఆర్. కృష్ణగారు. వీరిద్దరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు.

ఇక పోతే శాసన సభకు యీ జిల్లానుండి 14 గురు ఎన్నుకోబడినారు. అందు కాంగ్రెసుపార్టీ పక్షాన ఐదుగురు, పి. డి ఎఫ్ పక్షాన ఏడుగురు, సోషలిస్టుపార్టీ పక్షాన ఇద్దరు గత జనరల్ ఎన్నికల్లో ఎన్నుకో బడినారు.

వారిపేర్లు యీదిగువ విధంగాఉన్నవి.

కాంగ్రెసుపార్టీ పక్షాన ఎన్నుకోబడిన వారు,


పేరు.	నియోజకవర్గం
(1) శ్రీ పి. వి. నరసింహారావు	మంథెన
(2) శ్రీ జె. చొక్కారావు	కరీంనగరం
(3) శ్రీ డి. హనుమంతరావు	జగ్త్యాల
(4) శ్రీ పి. రాంచంద్రరావు	సుల్తానాబాద్
(5) శ్రీ బుట్టిరాజారామ్ (రిజర్వుడు)	సుల్తానాబాద్


పి. డి. ఎఫ్ పక్షాన ఎన్నికైనవారు —

పేరు.	నియోజకవర్గం.
(6) శ్రీ జి. లక్ష్మారెడ్డి	మైడారం
(7) శ్రీ బద్దం ఎలారెడ్డి	బుగ్గారం
(8) శ్రీ జె. ఆనందరావు	మెట్‌పల్లి
(9) శ్రీ అమృతలాల్ శుక్లా	సిరిసిల్ల
(10) శ్రీ కేరళ్ళ నరసయ్య (రిజర్వుడు)	సిరిసిల్ల
(11) శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు	చొప్పదండి
(12) శ్రీ పోల్సాని చొక్కారావు	ఇందుర్తి

సోషలిస్టు పార్టీపక్షాన ఎన్నుకోబడినవారు.

(13) శ్రీ పోల్సాని నర్సింగరావు	హుజూరాబాద్
(14) శ్రీ గాదుపల్లి రాములు (రిజర్వుడు)	హుజూరాబాద్





మహబూబునగర్ జిల్లా బాడెపల్లి ప్రీ-ఎక్స్టెన్షన్ కేంద్రానికి ముఖ్య మంత్రి ఈ నెల 15 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు

అభివృద్ధి కార్యక్రమ కేంద్రాల విశేషాలు

మహబూబాబాదు సమితి బ్లాకు

మహబూబాబాదు జాతీయ విస్తరణ సేవా బ్లాకు వరంగల్లు జిల్లా మహబూబాబాదు తాలూకాలో వుంది ఆ బ్లాకు మొత్తం జనసఖ్య 1,01,302, విస్తీర్ణం 1,69,243 యొకరాల, 28 గుంటలు దీనిలో డోర్నకల్, మహబూబాబాదు రెవిన్యూ సర్కిళ్లు వున్నాయి వాటి గ్రామాల సంఖ్య (57) నీటిపారుదల ముఖ్య వనరులు

చెరువులు. ఈ ప్రాంతంలో తాబి సాగు అంత సామాన్యంకాదు.


ముఖ్యమయిన మాగాణీపంట వరి, మెట్ట పంటలు జొన్న, వేరుసెనగ. ఈ ప్రాంతంలో నల్లరేగడ భూముల నుంచి యిసుకనేలల వరకూవున్నాయి.

హైదరాబాదు - విజయవాడలను కలిపే రైలు మార్గం బ్లాకు, బ్లాకు గ్రామాలు అనగా మహబూబాబాదు, గుండ్రాతి మార్గా, డోర్నకల్లుల మీదుగా వెడుతుంది.

బ్లాకు ముఖ్యకార్యాలయంగల మహబూబాబాదు నుంచి అబ్బయపాలేనికి రోడ్డువుంది. దీని మీద బ్లాకు గ్రామాలు అయిదువున్నాయి. మిగిలిన గ్రామాలకు అంత మంచిరోడ్లు లేవు. ముఖ్యంగా వర్షాకాలంలో ఆ గ్రామాలకు వెళ్లటమే కష్టం.

జమళ్లపల్లి నది అవతలి పక్కన 8 గ్రామాలు వున్నాయి. వర్షాకాలంలో యీ నది పొర్లి ప్రవహిస్తున్నప్పుడు యీ గ్రామాలకు వెళ్లటం అసాధ్యం. ఈవిధంగా యీ బ్లాకులో రాకపోకల సౌకర్యాలు ప్రధాన సమస్యగా వున్నాయి.

మహబూబాబాదులో ఒక తంతి కార్యాలయం వుంది. 14 గ్రామాలలో యెక్కువగా 88 జనులు నివసిస్తున్నారు. ప్రక్క జిల్లా ఖమ్మంమెట్టులో వలె యిక్కడ విద్యా ప్రమాణాలు కూడా వుండవలసిన స్థాయిలో లేవు. దాదాపు అన్ని గ్రామాలలోను పాఠశాలలు ప్రారంభించబడినవి. పెక్కు పాఠశాలా భవనాలు నిర్మించబడినవి. ఇందువల్ల గ్రామీణులకు చదువుపట్ల ఆసక్తి కలిగింది. గిరిజన ప్రాంతాలలో ప్రజలు తమ పిల్లలను బడికి పంపుతున్నారు. క్రిందటి యేడాదికంటే యీ యేడాది విద్యా ప్రమాణం హెచ్చింది.



శ్రీకాకు[illegible] జిల్లా మునగపాక గ్రా[illegible] కేంద్రానికి [illegible] తేదీన
ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు

మహబూబాబాదు జా. వి. సే. కేంద్రం 1958 ఏప్రిల్‌లో మొదటి అంచెసమాజాభివృద్ధి కేంద్రంగా మార్చబడింది. ఆ తరువాత 1.7.58 న ప్రభుత్వం దీనిని పంచాయతీ సమితి బ్లాకుగా చేసింది. అప్పటినుంచి స్థాయి సంఘాలు యేర్పడినవి. ఈ సమతిలో కోఆప్టు అయిన సభ్యులతో సహా మొత్తం 70 మంది సభ్యులు వున్నారు.

ప్రదర్శన ప్లాట్లు, వుత్తమ విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకమయిన మందుల సరఫరా, మొక్కల రక్షణ చర్యల అమలుల ద్వారా వ్యవసాయ తీవ్ర అభివృద్ధికి కృషి చేయబడుతున్నది. బ్లాకు హెడ్‌క్వార్టరులోను, ఆ చుట్టుపట్ల వివిధ కాయగూరలనారు పెంచబడింది. పచ్చియెరువు ప్రోత్సాహకరమయిన రీతిని పెంచబడుతున్నది. పంచాయతీ సమితి సభ్యులు జపాను పద్ధతి వరిసాగు పట్ల మిక్కిలి శ్రద్ధ వహించినందున ఆ పద్ధతి బ్లాకు గ్రామాలు కొన్నిటిలో బాగా అవలంబించబడుతున్నది. ప్రతి అంశం క్రింద నున్న భూమి వివరాలు దిగువ యివ్వబడినవి.

		ఎకరాలు - గుంటలు
1.	ఉత్తమ విత్తనాలు	2,586 - 0 0
2.	పచ్చి యెరువు	1,693 - 0 0
3.	జపాను పద్ధతి వరిసాగు	1,644 - 0 0
4.	కాయగూరలు	186 - 3 0
5.	ఫలవృక్షాలు	83 - 1 9

ఇవికాక 845 యెకరాల 20 గుంటల భూమి బాగుచేయ బడింది. 1958-59 లో 1,234 యింటి తోటలు వేయబడినవి.

సహకార సంఘాలు

ఒక పెద్ద రకం సహకార సంఘం యేర్పాటు చేయబడింది. ఇది కాక దిగువ రకాల సంఘాలు కూడా యేర్పాటు చేయబడినవి.

1.	వ్యవసాయ పరపతి సంఘాలు	8
2.	మార్కెటింగు సొసైటీ	1
3.	పారిశ్రామిక సహకార సంఘాలు	5

ఈ విధంగా యీ సంవత్సరంలో మొత్తం 15 సంఘాలు యేర్పాటు చేయబడినవి. ఈ సంఘాల సభ్యుల సంఖ్య 458. వసూలయిన వాటామూల ధనం రూ. 8,052. పై సంఘాలకు రూ. 44,143 అప్పులు యివ్వబడినవి.

విద్య

పంచాయతీ సమితి జిల్లా విద్యాధికారి నుంచి బ్లాకు ప్రాంతంలో కల ప్రాథమిక పాఠశాలల నిర్వాహణను తీసుకున్నది.

పాఠశాలా భవనాలు

పది గ్రామాలలో నిర్మించ బడుతున్న పాఠశాలా భవనాలు పూర్తికావస్తున్నవి. బడ్జెటు కేటాయింపు రు. 10000 లోనూ రు. 9,865 ఖర్చు పెట్టబడినవి.

పశు వైద్యం

మూడు ఆ బోతులు, 15 బళ్లారి పొట్టేళ్లు, 187 జాతి పశులు సరఫరా చేయబడినవి. 1959 మార్చిలో జరిగిన కోర్వి జాత్రలో కోళ్ల ప్రదర్శనలు జరుపబడినవి.

నీటి పారుదల

నీటి పారుదల బావులకు, ఎద్దులు ఆయిల్ ఇంజన్ల కొనుగోలుకై రు. 59,300 తక్కావీ అప్పులు యివ్వబడ్డాయి. ఒక్కొక్కటి రు. 2000 ఖరీదు చేసే 7 ఆయిల్ ఇంజన్లు సరఫరా చేయబడినవి. పబ్లిక్ వర్క్సు శాఖచే 8 చెరువులు మరమ్మతు చేయబడినవి.

ఆరోగ్యము, గ్రామ పారిశుద్ధ్యము

మొత్తం (31) మంచినీటి బావులు నిర్మించబడ్డాయి. ఒక్కొక్కటి రూ 5 ఖరీదు చేసే 82 పొగరాని పొయ్యిలు నిర్మించబడ్డాయి. ఇందుకు మొత్తం రు. 910 ఖర్చు అయినవి. పల్లె ప్రాంతాలలో మరుగుదొడ్ల

నిర్మాణానికై రైతులకు ఉచితంగా (150) వాటర్-సీల్ పలకలు యివ్వబడ్డాయి.

బల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణం పూర్తి కావస్తున్నది. వైద్యాధికారి, వైద్యసిబ్బంది నివాస గృహాలు కూడా పూర్తి కావస్తున్నాయి. వైద్యాధికారికి టీకాలు వగైరా నిమిత్తం మందులు సరఫరా చేయబడినవి వైద్య సిబ్బంది తీవ్రంగా పర్యటిస్తున్నారు.

బల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్రింద ఉప కేంద్రాల ప్రారంభానికై ప్రతిపాదనలు పంప బడినవి. దిగువ గ్రామాలలో రైతులు ఉపకేంద్రాల నిర్మాణానికి రూ. 5,000 యివ్వటానికి సిద్ధంగా వున్నారు.

1. డోర్నకల్లు, 2. జమల్లపల్లి, 3. నేరేడా, బర్వాల్ గ్రామంలో రు.19,000 ఖర్చుతో 32 గృహాలు నిర్మించ బడినవి.

సాంఘిక విద్య

16 రాత్రి పాఠశాలలు తెరువ బడినవి. 612 మంది వయోజనులకు చదువు నేర్పబడింది. 12 గ్రామాలలో గ్రంథాలయాలు తెరువబడినవి. (8) గ్రామాలలో ఆట స్థలం వస్తువులు సరఫరా చేయబడినవి. (5) గ్రామాలలో భజన మండలి పరికరాలు సరఫరా చేయ బడినవి. తట్టుపల్లి, కోర్వి, నేరేడ, నడివాడ, డోర్నకల్, అన్నారం, మల్యాల అమ్మపాలెముల లోను, మరిమూడు గ్రామాలలోను కమ్యూనిటీ రేడియో సెట్లు స్థాపించ బడినవి. డోర్నకల్, తన్నేగుండ్ల, కోర్వి, అద్నాలపాడులలో మహిళామండలులు యేర్పాటు చేయబడినవి. వాటికి కుట్టు మిషన్లు, యితర వస్తువులు సరఫరా చేయబడినవి.

గ్రామ కళలు, వృత్తులు

(21) మందికి రూ. 4,300 అప్పులు యివ్వబడినవి. కుట్టు మిషన్లు వగైరాకొనుగోలుకై రూ. 3,800 ఖర్చు చేయబడినవి.

రాకపోకల సౌకర్యాలు.

7 మైళ్ల పొడగున పక్కారోడ్లు నిర్మించ బడినవి. 1958-59 కి కేటాయింపబడిన రూ. 10,000 పూర్తిగా ఖర్చు పెట్టబడినవి.

ఈ విధంగా మొత్తం రూ. 1,58,219 ఖర్చుపెట్ట బడినవి. వివరాలుయివి.

పని	బడ్జెటు కేటాయింపు	ఖర్చు అయినసొమ్ము
వ్యవసాయం, పశుపోషణ	16,700	16,362
నీటిపారుదల, భూమిసాగు	60,000	59,300
ఆరోగ్యం, గ్రామ పారిశుధ్యం	14,800	15,216
విద్య	10,000	9,865
సాంఘిక విద్య	20,600	23,843
రాకపోకల సౌకర్యాలు	10,000	10,000
గ్రామ కళలు, వృత్తులు	4,000	3,800
ప్రాజెక్టు సిబ్బంది గృహవసతి	27,172	19,833
మొత్తం	1,63,272	1,58,219

ప్రజా సహకారం

పంచాయతీ సమితిఆరంభమాది అధ్యక్షులు, మునిసిపాలిటీలు, బల్వాల్, గొల్లచెర్ల గ్రామ పంచాయతీలు అభివృద్ధి కార్యక్రమరంగంలో అతి ప్రధానమయిన పాత్రవహించాయి. తన్మూలంగా రైతులు పాఠశాలా భవనాలు, రోడ్లు, మంచినీటి బావులు, కమ్యూనిటీ హాలులు, మురుగు కాలువలు వగైరా నిర్మాణంలో పాల్గొన్నారు. రొఖ్కం, వస్తు, శ్రమ పాలలో మొత్తం రూ. 91,190 వరకు యిచ్చారు. పంచాయతీ సమితి అధ్యక్ష వుపాధ్యక్షులు బ్లాకు గ్రామాలలో తీవ్రంగా పర్యటించి ఆధునిక పరికరాలు, రసాయన యెరువులు,

వుత్తమ విత్తనాలను వాడమనీ, జపాను పద్ధతి వరిసాగును అవలంబించమనీ రైతులకు బోధించారు. స్వయం సహాయ కార్యక్రమం క్రింద కొన్ని గ్రామాల రైతులు చెఱువులను మరమ్మతు చేశారు. సోకేజి గుంటలు నిర్మింపబడినవి. మురుగు పారుదల పనులు కూడా చేపట్టబడినవి.

మోనపాడు

మోనపాడులో అభివృద్ధి కేంద్రం ముఖ్యకార్యాలయంవుంది. అది మహబూబునగరం జిల్లా అలంపురానికి 15 మైళ్ల దూరంలో వుంది. 14.7 58 న అది మొదటి అంచె కేంద్రంగా ప్రారంభించ బడింది. ఈ అభివృద్ధి కేంద్రంలో 100 గ్రామాలున్నాయి. వాటి జనసంఖ్య 93,000.

ఈ కేంద్రం ప్రారంభానికి పూర్వం మోనపాడు మిక్కిలి వెనుకబడివుండేది. అక్కడ గ్రామాలలో జీవిత ముఖ్యావసరాలయిన మంచినీటి బావులు, రోడ్లు, పాఠశాలలు, వైద్య సహాయం వగైరాలు కూడా వుండేవికావు. గ్రామీణులు చాలాదూరం ఒక్కొక్కప్పుడు కొన్ని మైళ్లు నడిచి వెళ్లి వాగుల్లో నీరు త్రాగవలసి వచ్చేది. రోడ్లు లేనందున మారు మూలగ్రామాలకు వెళ్లడం కష్టం. పాత వ్యవసాయ పద్ధతులే అవలంబించబడేవి. అభివృద్ధి కేంద్రంలో యిప్పుడు సాధించిన ప్రగతి వివరాలు సంగ్రహంగా దిగువ యివ్వబడినవి.

ఆధునిక వ్యవసాయ పద్ధతులు ప్రవేశపెట్టబడినందున పంట యెక్కువ పండుతున్నది. 1903మ. వుత్తమ విత్తనాలు పంపిణీ చేయబడినవి. 100 ప్రదర్శనప్లాట్లు యేర్పాటు చేయబడినవి. నీటిపారుదల ప్రయోజనాలకై రూ. 10,000 అప్పులు యివ్వబడినవి. అదనంగా 200 యెకరాలు సాగులోనికి తేబడినవి. పశుపోషణ క్రింద 9,669 పశువులకు సూదిమందు వేయబడింది. స్థానిక పశువుల జాతి అభివృద్ధికై 50 శాతం కంట్రిబ్యూషన్ ప్రాతిపదికపై 2 జాతి ఆబోతులు సరఫరా చేయబడినవి. 212 జాతి పశువులు, 1120 జాతిగుడ్లు సరఫరా చేయబడినవి. ఈ విషయంలో నిర్ణయింపబడిన లక్ష్యాలు వరుసగా 100, 1000 అయివున్నాయి. రాజోలి, ఇక్కిగల్ లలో రెండు పశువుల ప్రథమ చికిత్సా కేంద్రాలు ప్రారంభింపబడినవి. ప్రజల విరాళంగా రు.500 వసూలు చేయబడినవి. 19 వ్యవసాయ సహకార సంఘాలు, 4 పారిశ్రామిక చర్మకార సంఘాలు ప్రారంభింపబడినవి. ఆ సంఘాలలో 884 మంది సభ్యులు చేర్పించబడ్డారు. వాటికి రూ. 4,22,055 అప్పు యివ్వబడింది. చిన్న మొత్తాల పొదుపు క్రింద రూ. 12,600 వసూలు చేయబడినవి. గ్రామస్థులు పుల్లూరు నుంచి జాతీయ రహదారి వరకు 1 మైలు 2 ఫర్లాంగుల దూరం పక్కా రోడ్డును నిర్మించారు. 5½ మైళ్లు కచ్చారోడ్డు నిర్మించబడింది. బ్లాకులో 2 కొత్త పాఠశాలలు ప్రారంభించబడ్డాయి. 10 వయోజన విద్యా కేంద్రాలు ప్రారంభింప బడ్డాయి. 406 మంది వయోజనులకు శిక్షణ యివ్వబడింది. 36 కిసాన్‌క్లబ్బులు యేర్పాటు చేయబడ్డాయి. 250 మంది గ్రామ సహాయకులకు శిక్షణ యివ్వబడింది. బ్లాకు వివిధ ప్రదేశాలలో 17 కమ్యూనిటీ రేడియోసెట్లు నెల కొల్పబడ్డాయి. కంచుపాడు, యాపలదేవి పాడులలో రెండు పాఠశాలా భవనాలు నిర్మించబడ్డాయి. మోనపాడులో ఒక కమ్యూనిటీ హాలు నిర్మించబడింది. రాజోలి, భీమారాంలలో గ్రామస్థులచే రెండు గ్రంథాలయ భవనాలు నిర్మించబడ్డాయి. 42 బావులు మరమ్మతు చేయబడినవి. 163 ప్రైవేటు మరుగుదొడ్లు, 92 పొగరానిపొయ్యిలు నిర్మించబడ్డాయి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల విరాళంగా రూ. 68,000 వసూలు చేయబడ్డాయి.

వల్లూరు గ్రామం హరిజన వాడలో పూర్తిగా పలకరాళ్లు పరచబడ్డాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాపనకై రూ. 10,000 వసూలు చేయబడ్డాయి. ఇందు నిమిత్తం మహబూబునగరం జిల్లాలో మొట్టమొదటిసారిగా 2 యెకరాల భూమి విరాళం యివ్వబడింది.

నిజామాబాదు కేంద్రం

1958-59 లో నిజామాబాదు అభివృద్ధి కేంద్రంలో 3,798 యెకరాలు జపాను పద్ధతి వరిసాగు క్రిందకు తేబడినవి. గ్రామాలలో రాబివుద్యమం విస్తృతంగా

జరుపబడుతున్నది. ఎరువులవాడకం, మొక్కల రక్షణ పద్ధతులను రైతులకు తెలియజేయుటకై విస్తరణాధికార్లు గ్రామ సేవకులు తీవ్ర పర్యటనను జరుపుతున్నారు. ఈ కార్యక్రమాల ఫలితంగా 27,748½ మణుగుల రసాయన యెరువులు పంపిణీ చేయబడినవి. ఇవి యింకా యెక్కువగా కోరబడుతున్నవి.

వైద్య సహాయం


ధర్పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్య ఔషధశాల, ఆరోగ్యసిబ్బంది నివాసగృహాలు వగైరా చేపట్టబడినవి. భవనాలు నిర్మించబడుతున్నాయి. గ్రామస్థులు యీ కేంద్రం 4 సంవత్సరాల జీవితంలో కనివిని యెరుగని ఉత్సాహాన్ని ప్రదర్శించి భవనాలు, భవనాలకి (2) యెకరాల భూమి రూపంలో రూ. 30,000 యిచ్చారు.


విద్య

ప్రజల విరాళంపై 3 పాఠశాలా భవనాలు చేపట్టబడ్డాయి. ప్రతి సందర్భంలోను గ్రామస్థులు భవనాలకు భూములను యిచ్చారు. పాఠశాలలు లేని గ్రామాలలో 7 క్రొత్త పాఠశాలలు తెరువబడినవి. 2 గ్రామ సహాయకుల శిబిరాలు నడుపబడినవి. వాటి నిర్వహణకై గ్రామస్థులు రొఖ్ఖం, శ్రమ, వస్తురూపాలలో చక్కని విరాళమిచ్చి తోడ్పడ్డారు. శిక్షణ కాలంలో వారు శిక్షితులకు అన్ధకారులకు ఆతిథ్యమిచ్చారు. ధర్మారంలో 2 సంవత్సరాలనుంచి ఆగిపోయిన సామాజిక కేంద్ర భవనం మార్చి ఆఖరునాటికి పూర్తిచేయబడింది.

జాతీయ పొదుపు వుద్యమం

ఫిబ్రవరిలో బ్లాకు హెడ్‌క్వార్టర్సులో జాతీయ పొదుపు పక్షం జరుపబడింది. అప్పుడు యింటింటికీ వెళ్లి సర్టిఫికెట్లు అమ్మబడినవి. చిన్న మొత్తాల పొదుపు వుద్యమం సందర్భంలో ఒక వూరేగింపు, బహిరంగ సభ యేర్పాటు చేయబడినవి. రాష్ట్ర గవర్నరు ఆగమనం పట్ల గౌరవ సూచకంగా జాతీయ పొదుపు పథకం సహాయార్థం ఒక సాంస్కృతిక కార్యక్రమం జరుపబడింది. ఈ సందర్భంలో విరాళాలు సేకరించబడ్డాయి. వచ్చిన డబ్బు జాతీయ పొదుపులో డిపాజిట్టు చేయబడింది. ఈ కాలంలో రూ. 6,188 వసూలు చేయబడ్డాయి. గ్రామాలలో 720 హుండీలు పంచబడినవి.





నిజామాబాదు జిల్లా కామారెడ్డి ప్రీ—ఎక్స్టెన్షన్ కేంద్రానికి 17-6 59 తేదీన ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు

పరిణామ పథంలో


సమాజాభివృద్ధి కార్యక్రమం పల్లె ప్రాంతాలలో నిశ్శబ్దంగా విప్లవాన్ని సాధిస్తున్నది మామూలు గ్రామస్థులలో చాలమంది వీరులుగా తయారవుతున్నారు

అభ్యుదయ రైతు

గోపాలపురం ఖమ్మం జిల్లా తిర్మలాయ పాలెం సమాజాభివృద్ధి కేంద్రం పాతర్లపాడు గ్రామం శివారు అది పబ్లిక్ వర్క్సుశాఖ రోడ్డుకి అరమైలు దూరంలోవుంది దాని జనాభా 500 అక్కడి ప్రజలలో అధిక సంఖ్యా కులు లంబాడీలు ప్రధాన వృత్తి వ్యవసాయం

ప్రసిద్ధ రైతు అభ్యుదయ రైతు అయిన శ్రీ పుప్పల వీరభద్రం యీగ్రామస్తుడు మొదట అతడు అభివృద్ధి సిబ్బంది కార్యకలాపాలు, సమాజాభివృద్ధి కార్యక్రమాలను గురించి (చుట్టుపట్ల గ్రామాలనుంచి) విన్నాడు అందులో ఆసక్తికలిగి అభివృద్ధి కేంద్రం సిబ్బందిని కలుసుకొని అనేకవిషయాలు తెలుసుకొ

న్నాడు. అవి అతనికిమొత్తం మీద వ్యవసాయం, పశు పోషణ, ఆరోగ్యంవగైరా విషయాలలో వుపకరించాయి. సమాజాభివృద్ధి కార్యక్రమం విషయంలో అతడు ప్రజలలో వుత్సాహం కలిగించాడు కూడా.



చిన్న మొత్తాల పొదుపుకి రూ. 5,000 ల పెట్టుబడి పెట్టిన 15 సంవత్సరాల విద్యార్థి శ్రీ ఎన్. పాండురంగా రావు (నల్గొండ జిల్లా, హుజూరునగర్ తాలూకా కందిబండ గ్రామ వాస్తవ్యులైన శ్రీ వెంకటరామారావుగారి పుత్రుడు.)

ఇప్పుడు శ్రీ వుప్పల వీరభద్రం తన గ్రామంలో ఆదర్శరైతు. అతడు ఆధునిక పద్ధతిలో చక్కగా గాలి వెలుతురు వచ్చే యింటిని కట్టుకున్నాడు. ఇళ్లలో యెప్పటి కప్పుడు కొత్తగాలి రావలసిన అవసరాన్ని, వెలుతురు ప్రసరించ వలసిన అవసరాన్ని గురించి అతడు యితరులతో చర్చిస్తాడు. ఒక పక్కా బావిని నిర్మించుకున్నాడు. స్నానాలగదిని, పైనకప్పు, వెలుతురు కిటికీలుగల వాటర్ సీల్ మరుగు దొడ్డిని నిర్మించు కున్నాడు. ఇంటి వెనుక దొడ్డిలో తోటవేశాడు. మంచినీటి బావి నీటితో రకరకాల కూరగాయలు విస్తృతంగా పండించ బడుతున్నాయి. అధునిక పద్ధతిలో పశువుల కొట్టాన్ని కూడా నిర్మించాలని చూస్తున్నాడు. మంచియెరువు తయారీకై గాడి గుంటతవ్వాలని చూస్తున్నాడు. మోటారుసైకిలు కొన్నాడు. ఇంట్లో రేడియో వుంది. విస్తరణ సిబ్బంది ఆ గ్రామానికి వెళ్లినప్పుడలా అతడు ఆరేడియోలో విన్నవార్తలను గురించి వారితో చర్చిస్తాడు.

వచ్చే రెండు సంవత్సరాలలోను పంటను రెట్టింపు చేయటానికి ప్రయత్నిస్తున్నాడు. కోళ్లపెంపకంలో కూడా అతనికి శ్రద్ధవుంది.

ఇప్పుడతడు తనగ్రామాభివృద్ధికై కృషి చేస్తున్నాడు. అతని కృషివల్ల గ్రామస్థులు పూనుకుని ఒకపాఠశాలా భవనాన్ని, గ్రామానికి ఒక అప్రోచ్ రోడ్డుని నిర్మిస్తున్నారు. అతనికి కుటుంబ నియంత్రణలో నమ్మకంవుంది. ఆ పద్ధతుల నవలంబించమని గ్రామంలో తోటిరైతులకు చెబుతాడు,

కార్మికుని ముందుచూపు.


మాసయ్యా మహబూబునగరం జిల్లా షాద్‌నగరం పంచాయతీ సమితి బ్లాకు అమియిగపురం గ్రామంలో వ్యవసాయ కూలీ. అతడు బాగా వృద్ధుడు. మొహం ముడుతలు పడిపోయింది. చాలాబలహీనంగా, బక్కపలచగా వుంటాడు. అతన్నిచూడగానే యెన్నోకష్టాలు పడ్డ మనిషిలా కనబడతాడు. అతనికి చుట్ట అల్వాటు వుంది. ఏటా అతనిరాబడి రూ. 250 అయితే అందులో రూ. 70 పోగాకు క్రింద ఖర్చు అయిపోతాయి. కాని క్రిందటి ఏడాది జూలై నెలలో మహబూబునగరంలో మొట్ట మొదటి సారిగా చిన్న మొత్తాల పొదుపు పథకం ప్రవేశ పెట్టిన పిమ్మట చిన్న మొత్తాల పొదుపు పథకానికి సాధ్యమైనంత యివ్వాలని అతడు శపథం పట్టినట్టున్నాడు. మాసయ్యా మొదట అంత వుత్సాహం చూపలేదు. కాని సమాజాభివృద్ధి నిర్వహణ ఆఖరి మెట్టులో వున్న గ్రామసేవకుడు అతనికి బాగా నచ్చచెప్పాడు. అతని దృక్పథం మారింది. ఆపైన బ్లాకు అభివృద్ధి అధికారి క్రమం తప్పకుండా ఆగ్రామానికి వెళ్లటం, ప్రేమగా మాట్లాటం వాటివల్ల మాసయ్యలో చక్కని మార్పు వచ్చినట్టు కనబడుతుంది సమాజాభివృద్ధి కార్యక్రమం గురించి

విన్నమీదట అతడు మేలుకొన్నాడు. హెచ్చుజీవన ప్రమాణం కోసం తహతహ జనించింది. ఇప్పుడు తన గ్రామం మొత్తం బ్లాకులోనే ఆదర్శగ్రామంగా వుండా లని వాంఛిస్తున్నాడు. తన పొలం అభివృద్ధికై రాత్రి పగలు కష్టపడి పని చేస్తాడు. ఒక సుదినాన చుట్టలు కాల్చటం మానేసి ఆడబ్బును చిన్న మొత్తాల పొదుపుకి యిస్తానని శపథం పట్టాడు. నాలుగునెలల్లో తెలి వయిన రైతుగా అతడు , ఇతరులకు మార్గదర్శి అయాడు.

మాసయ్య కుటుంబం పెద్దది. తాను వెనుక వేసిన డబ్బు దేశానికేకాక ముందుతరాల వారికి కూడా మేలుచేస్తుందని అంటాడు. నిరుటి నుంచి అతనికి తన మనుమల చదువు గురించి బెంగ పట్టుకుంది. వాళ్లు మరో పది సంవత్సరాల తరువాత హైస్కూలు లో చేరాలి. కాని తను యిప్పుడు ప్రారంభించిన పొదుపు అతనికి కొత్తఆశను కల్పిస్తున్నది. అతన్ని చూచి అమియిగపురం గ్రామస్థులంతా కూడా తమకు వున్నదానిలోనే చిన్నమొత్తాల పొదుపు పథకానికి యిస్తున్నారు. నెలకొక రోజు పొదుపు రోజుగా పాటించబడుతున్నది.

విముఖుల సుముఖత.

మహబూబునగరం జిల్లా షాద్ నగర్ పంచాయతీ సమితి బ్లాకు ముఖ్యస్థానానికి 18 మైళ్ల దూరంలోగల పాపారెడ్డి గూడా వాస్తవ్యుడు వెంకటరెడ్డి మొన్న మొన్నటివరకూ యేమార్పుకీ అంగీకరించే వాడుకాడు. ఒక సంవత్సరం క్రిందట సమాజాభివృద్ధి కార్యక్రమం అతనిగ్రామానికి విస్తరిల్లినప్పుడు అతడు దానిని గురించి పట్టించుకునేవాడు కాదు, సరికదా దానిని తీవ్రంగా విమర్శించినిందించే వాడు కూడా. ఆ గ్రామంలో కమ్యూనిటీహాలు, పాఠశాలా భవనాలను నిర్మించటం అనవసరమనీ, డబ్బు దండుగ అనీ గోల చేసే వారిలో అతడొకడు. ఏ అభివృద్ధి కార్యక్రమాన్ని చూసినా అతనికి గిట్టేది కాదు. ఆగ్రామం వెనుకబడివుంది. కొన్ని శతాబ్దాలుగా అక్కడ అభివృద్ధికి ఒక పథకమంటూలేదు. కాని గ్రామసేవకుడు, విస్తరణ సిబ్బంది, బ్లాకు అభివృద్ధి అధికారి చేసిన నిరంతర కృషివల్ల గ్రామీణులు కళ్లు తెరిచారు. తమ జీవన ప్రమాణాభివృద్ధికి తోడ్పడమని వారే స్వయంగా సమష్టిగా అభివృద్ధి కేంద్రానికి దరఖాస్తులు పంపారు. బ్లాకు సిబ్బంది కంట బడకుండా తప్పించుకునే వెంకటరెడ్డి కూడా ఆఖరికి మారాడు. అతడిప్పుడు గ్రామసేవకుని, విస్తరణ సిబ్బందిని సలహాలు అడుగుతున్నాడు.



శ్రీ ఎన్. లక్ష్మినరసింహారావు, వయస్సు 22 సంవత్సరాలు, చిన్న మొత్తాల పొదుపుకు రూ. 5,000 ల పెట్టుబడి పెట్టారు. (నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా కందిబండ గ్రామ వాస్తవ్యులైన శ్రీ వెంకటరామారావుగారి పుత్రుడు)

గ్రామస్థులు రొఖ్ఖం వస్తు రూపాలలో సొమ్ము తెచ్చినా, మొదట వ్యవసాయోత్పత్తి హెచ్చుదలకు కృషిచేసి అటుపిమ్మట కమ్యూనిటీహాలు, పాఠశాల వగైరా నిర్మాణానికి పూను కొమ్మని బ్లాకు అభివృద్ధి అధికారి సలహా యిచ్చాడు. రాబి వుద్యమ సందర్భంలో విస్తరణాధికారి (వ్యవ.) జపాను పద్ధతి వరిసాగును గురించి వివరించగా గ్రామస్థులు యెంతో ఆతురతతో విన్నారు. ఉద్యమ జట్లు యేర్పరచబడ్డాయి. వెంకటరెడ్డిని ఒక జట్టునాయకుడుగా చేయగా అతడు

ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి పేదరైతుతోను మాట్లాడి ప్రచారం. చేశాడు ఇది చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది వ్యక్తిహామీ, పంట హామీలపై రసాయన యెరువులు యింటికి సరఫరా చేయబడతాయని అతడు వివరించాడు అతని పూనికవల్ల గ్రామంలో ఒక వ్యవసాయ సహకార సంఘం యేర్పడింది. ఈ నాడు ఆ సంస్థసరుకు నిలువ, అమ్మకం వగైరాలకు పెట్టుబడి విషయంలోనూ, రైతులకు విత్తనాలు, రసాయన యెరువులు, తదితర అవసర వస్తువులసరఫరా విషయంలోనూ యెంతగానో వుపకరిస్తున్నది.

గ్రామంలో ప్రతిఅంగుళం భూమిసాగు క్రిందకు తేబడింది అభ్యుదయ రైతు అయిన వెంకటరెడ్డి జపాను పద్ధతిని అవలంబించి రెట్టింపు పంటను సాధించాడు స్వల్పమయిన ప్రభుత్వ సహాయంతో గ్రామస్థులే స్వయంగా అప్రోచ్ రోడ్డును, రోడ్డుపక్క మురుగు కాలవలను నిర్మించు కున్నారు. కమ్యూనిటీహాలు, పాఠశాలా భవనం యిటీవలే ఆరంభమయాయి.

ప్రశ్నోత్తరావళి

94 వ. ప్రశ్న :- (శ్రీ ఎమ్. శాంత మూర్తి, తాడిపత్రి)
ఆంధ్ర ప్రదేశ్‌లో యేటా యెంత పొగాకు పండుతున్నది ?

జవాబు :- 1956-57 లో అన్ని రకాల పొగాకు మొత్తం 2,910 లక్షల పౌనులు వుత్పత్తి అయింది. ఇందులో వర్జీనియా పొగాకు 1,320 లక్షల పౌనులు.

95-వ ప్రశ్న:-(శ్రీ బి. ఆర్ - ప్రసాద్, నెల్లూరు)
భారత వ్యవసాయ పరిశోధనా సంఘం ప్రారంభించిన పరిశోధనా కేంద్రమేదైనా ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నదా ?

జవాబు :- భారత వ్యవసాయ పరిశోధనా సంఘం పూర్తి పెట్టుబడితోనడిచే పరిశోధనా కేంద్రాలేవీ ఆంధ్ర ప్రదేశ్‌లో లేవు. భారత వ్యవసాయ పరిశోధనా సంఘం సాధారణంగా యేటా అయ్యే ఖర్చులో సగంభరిస్తుంది. పెట్టుబడి ఖర్చును పూర్తిగాను, యేటా ఖర్చులో మిగిలిన సగాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. దిగువ పరిశోధనా కేంద్రాలకయే ఖర్చులో కొంత భాగాన్ని భారత వ్యవసాయ పరిశోధనా సంఘం భరిస్తున్నది.

1. ఉల్లి పరిశోధనా కేంద్రం, కోడూరు.

2. కాయగూరల పరిశోధనా కేంద్రం,కర్నూలు.

3 అరటి పరిశోధనా కేంద్రం, తణుకు

4. జీడిమామిడి పరిశోధనా కేంద్రం, బాపట్ల

5. పసుపు పరిశోధనా కేంద్రం, పెద్దపాలెం

6. వ్యవసాయ పరిశోధనా కేంద్రం,కమలాపురం

7. లోతునాటి వరి పరిశోధనా కేంద్రం, పుళ్ల

8. తమలపాకు పరిశోధనా కేంద్రం,.వుంటుకూరు, కడప.

96 వ-పశ్న :-(శ్రీ పి. ఏ. రషిద్ ఖాన్, హిందూపురం)
ఆంధ్ర ప్రదేశ్ మొత్తంలో యెన్ని సహకార పరపతి సంఘాలు పనిచేస్తున్నాయి?

జవాబు :- 30.6.57 నాటికి 9,690 వ్యవసాయ సహకార పరపతి సంఘాలు పనిచేస్తున్నాయి.

97 వ. ప్రశ్న :-'పంచశీల' అంటే యేమిటి ? దాని సారాంశాన్ని క్లుప్తంగా నిర్వచించి, దాని పుట్టు పూర్వోత్తరాలను కూడా వివరించండి.

జవాబు :- 'పంచశీల' అంటే అయిదు సూత్రాలు లేక నియమాలు అని అర్థం. రెండు వేల అయిదు వందల సంవత్సరాలకు పూర్వం బౌద్ధమతంలో మానవుని నైతిక ప్రవర్తనకు నిర్ణయించబడిన అయిదు మూలసూత్రాలు మొదట 'పన్సిల్' అని వ్యవహరించబడేవి. ఈ'పన్సిల్'నుంచి రూపొందినదే పంచశీల. అదినేడు అంతర్జాతీయ రంగంలో అనుసరించదగు కొన్ని సూత్రాలకు సంజ్ఞగా వాడబడుతున్నది.

1945 లో, యిప్పుడు ఇండోనీసియా అధ్యక్షుడు డా. సోకర్నో తన ప్రభుత్వ విధానంలో అయిదు మూల సూత్రాలను నిర్దేశించి వాటికి 'పంత్జశీల' అని పేరు పెట్టాడు. ఇది సంస్కృత పదం పంచ శీలనుంచి రూపొందించబడింది. 29-4-1954 న టిబెట్ పై ఇండియా చైనాలు చేసుకున్న ఒప్పందంలో అంతర్జాతీయ నడవడికకు సంబంధించిన అయిదు ఘూత్రాలకు పండిత నెహ్రూ పంచశీల అనిపేరు పెట్టారు. ఆ సూత్రాలుయివి.

(i) ఒక్కొక్కరి భూ భాగం, సర్వసత్తాకత లనుగూర్చి పరస్పరగౌరవం

(ii) దురాక్రమణను తలపెట్టకపోవటం

(iii) ఒకరుమరొకరి అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగ చేసుకొనక పోవటం

(iv) సమానత, పరస్పర సౌకర్యం.


(v) శాంతియుత సహజీవనం.

ఈ సిద్ధాంతాన్ని తరువాత బాండుంగ్ సమావేశం, యుగోస్లావియా, రష్యాలు సమర్థించాయి.

98 వ-ప్రశ్న :- ఇప్పుడు స్థలాలకు మధ్య దూరం మైళ్లలో పేర్కొన బడుతున్నది మెట్రిక్ పద్ధతిలో అది యెలా పేర్కొన బడుతుంది ?

జవాబు :- కిలో మీటర్లలో.

ఒక మైలు 1.609 కి లో మీటర్లకు సమానం.





శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి వార్డును
30–4–58 తేదీన ముఖ్యమంత్రి ప్రారంభించారు

జిల్లాల వార్తలు


శ్రీకాకుళం —

హరిపురంలోమేలా — మందస మొదటఅంచె అభివృద్ధి కేంద్రం 1959 మార్చి 17,18, తేదీలలో హరిపురంలో రెండవ మేలాను జరుపుకుంది మేలా తోపాటు ఒక ప్రదర్శన యేర్పాటు చేయబడింది అక్కడవ్యవసాయం, గ్రామకళలు, వృత్తులు, ఆరోగ్య పారిశుధ్ధ్యాలకు సంబంధించిన స్టాల్సు యేర్పాటు చేయబడినవి నారుమడి, గొయ్యి పద్ధతి చెఱకుసాగు, ఆధునిక పశువులకొట్టం మున్నగునవి కూడా ప్రదర్శించ బడినవి ఉత్సవాలు 19వ తేదీన బహుమతి ప్రదానం తో ముగిసినవి బహుమతులను మేలా సంఘం అధ్య క్షులు బి లక్ష్మినారాయణ యిచ్చారు

నరసన్నపేట మొదటి అంచె అభివృద్ధి కేంద్రం దేవాది గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల సమ యంలో ఏప్రియల్ 24, 25 తేదీలలో ప్రాంతీయ మేలా జరుపబడింది

గ్రామసహాయకుల శిక్షణాశిబిరం

గార సమితి బ్లాకు కోర్ని గ్రామంలో 9–6–59



శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి బోర్డుఉన్నత పాఠశాలను ముఖ్యమంత్రి 30–4–59 తేదీన ప్రారంభించారు

న గ్రామ సహాయకుల శిక్షణాశిబిరం జరిగింది పంచాయతీలు, సహకార సంఘాల ప్రతినిధులు కొందరు రైతులతో సహా యించుమించు 50 మంది శిక్షితులు పాల్గొన్నారు వారిలో 10 మంది స్త్రీలు

మూరపాక కేంద్రం ప్రారంభం

1–5–59 న రాష్ట్ర ముఖ్య మంత్రి మూరపాక మొదటి అంచె అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు అంతకు మునుపు అది పూర్వ విస్తరణ కేంద్రం ఈ ఉత్సవానికి పంచాయతీల అధ్యక్షులు, సహకార సంఘాలు సాంఘిక సేవా సంస్థల కార్యదర్శులు, ఉపాధ్యాయులు, గ్రామాధికారులతో సహా చాలా మంది హాజరయారు గ్రామాల అవసరాలు తీరటానికి గ్రామస్థులు స్వయంగా పూనుకుని స్వయం సహాయంతో పనులను సాధించాలని ముఖ్య మంత్రి నొక్కి చెప్పారు

విశాఖపట్టణం –

అనకాపల్లి లేబరేటరీలు —కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జెయిన్ అనకాపల్లి చెఱకు పరిశోధన కేంద్రం జీవరసాయన ప్రయోగశాలల నూతన భవనాలను ప్రారంభించారు అంతకు ముందు చెఱకు నిపుణుడు శ్రీ పి వి మోహనరావు మంత్రిగారికి స్వాగతం చెబుతూ 1913 లో అనకాపల్లిలో ప్రారంభమయిన క్షేత్రం చరిత్రను వివరించారు అనకాపల్లి ప్రసిద్ధమయిన బెల్లంవ్యాపార కేంద్రం అది ఇండియాలో, ఉత్తర ప్రదేశంలో హాపూరు తరువాత మిక్కిలి పెద్దవ్యాపార కేంద్రం తరువాత కేంద్ర మంత్రి బహిరంగ సభలో మాట్లాడుతూ సహకార వ్యవసాయం లాభాలను వివరించారు, అందువల్ల ఉత్పత్తి తప్పకుండా హెచ్చుతుందన్నారు

ప్రజలవిరాళాలు

సంఘ శ్రేయస్సుకై వద్యో కుటుంబాలనుంచి

విరాళాలు వస్తున్నట్లు చాలా వార్తల వల్ల సూచిత మవుతున్నది,

ఒకవార్త ప్రకారం నరిసీపట్నం మొదటి అంచె అభివృద్ధి కేంద్రం కృష్ణాదేవి పేట గ్రామంలోని 'చింతాల' కుటుంబం ఆగ్రామంలో మాధ్యమికపాఠశాల ప్రారంభానికై 4 యెకరాల భూమిని, రూ. 5,000 విరాళమిచ్చింది. అలాగే వడ్డాది కేంద్రం చిన్న అప్పన పాలెం గ్రామ వాస్తవ్యుడు శ్రీ పోతు వీరస్వామి ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికై 55 సెంట్ల భూమిని విరాళమిచ్చారు. వడ్డాదిలో వున్నత పాఠశాలా భవనం నిర్మాణానికై శ్రీ కోవెల అప్పమ్మ దొరచే 3 యెకరాల భూమి విరాళమివ్వబడింది.

తూర్పుగోదావరి:–

మేలా—ప్రదర్శన :—రామచంద్రపురం రెండవ అంచె అభివృద్ధి కేంద్రం అధ్వర్యాన మహాశివరాత్రి సందర్భంలో 1959 మార్చి 6 నుంచి 8 వరకూ ద్రాక్షా రామభీమేశ్వరాలయం ఆవరణలో మేలా-ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. జాతినిర్మాణ శాఖలన్నీ అద్భుత మయిన ప్రదర్శనాన్ని యేర్పాటు చేశాయి. దానిని ఆ పుణ్యక్షేత్రానికి వచ్చిన వేలాది యాత్రికులు చూచారు. ఆఖరి రోజున జిల్లా కలెక్టరు శ్రీ బి. ప్రతాప రెడ్డి ఐ. ఎ. ఎస్. అధ్యక్షతన బహిరంగ సభజరిగింది. అప్పుడు శ్రీమతి బి.సుగుణా ప్రతాపరెడ్డి బహుమతులను పంచిపెట్టారు.

పశ్చిమ గోదావరి:–

పార్లమెంటు సభ్యురాలు కుమారి మోతే వేదకుమారి చింతలపూడి మొదటి అంచె కేంద్రం రవికం పాడులో ప్రాథమిక పాఠశాలా భవనాన్ని ప్రారంభించారు. ఈ భవనం ఖర్చుకై జిల్లాబోర్డు అభివృద్ధి కేంద్రం, గ్రామ పంచాయతీ, ప్రజలు డబ్బు యిచ్చారు. ఖర్చు రూ. 8,500 కాగలదని అంచనా. శా. స. స. శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం సభకి అధ్యక్షత వహించారు. ఆ సభలో శా. స. స. శ్రీ ఎన్. శ్రీనివాసరావు ప్రభృతులు ప్రసంగించారు. మునుపు యీ గ్రామంలో కక్షలు, వివాదాలు వుండే వనుకునేవారు సమాజాభివృద్ధి కార్యక్రమం ప్రారంభంతో యిప్పుడు దాని స్వభావం మారిపోయింది.

దండగర్ర—ఆరుగోలంరోడ్డుపై రూ. 10,000 ఖర్చుతో ఒక వంతెననిర్మించ బడింది.

రావిపాడు, కోనాల, ఆరుళ్ల, కొండపాడు, ముదునూరు, అలాడపురం, ప్రత్తిపాడు పంచాయతీలు బ్లాకుద్వారా స్ప్రేయర్లను, డస్టర్లను కొన్నవి. అవి అవసర సమయాలలో రైతులకు బదులు యివ్వడానికి వుద్దేశింప బడినవి

పెంటపాడు, మీనవిల్లూరు, కోరుమల్ల గ్రామాలలో చెరువుల మరమ్మతు పూర్తి చేయబడినది దీనితో గ్రామస్థులకు మంచినీటి సరఫరా జరుగుతుంది

కృష్ణా:–

కేంద్ర సమాజాభివృద్ధి, సహకారశాఖ ఉప మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి 1959 ఏప్రిల్ ఆఖరు వారంలో తిరువూరు, మోటూరు అభివృద్ధి కేంద్రాలలో పెక్కు గ్రామాలను దర్శించారు. ఆ సమయంలో ఆయన బహిరంగ సభలలో ప్రసంగించారు, శిక్షణా కేంద్రాలను తనఖీ చేశారు. ముఖ్య మయిన పనులను ప్రారంభించారు. వామకుంట్ల నీటిపారుదల అనకట్టను ప్రారంభించారు. మోటూరు గ్రామంలో ప్రాథమికఆరోగ్య కేంద్రం, వున్నత పాఠశాలా భవనాలకు ప్రారంభోత్సవం చేశారుకూడా.

కంచికచెర్ల మొదటి అంచె అభివృద్ధి కేంద్రం మున్నలూరు గ్రామంలో 10-6-59 నుంచి 12-6-59 వరకూ గ్రామ సహాయకుల శిక్షణా శిబిరం నడిచింది.

6-5-59 నవాబుపేటలో వీధి దీపాల వెలిగింపుకి ప్రారంభోత్సవం జరిగింది.

15-5-59 భారత సేవక్ సమాజ్ తోట చెర్లలో ఒక శిబిరాన్ని యేర్పాటు చేసింది. దానిని ముక్త్యాల రాజాగారు ప్రారంభించారు.

వీరవల్లి కేంద్రం కలవపాముల గ్రామంలో 5-6-59 న బోర్డు ప్రాథమిక పాఠశాలా భవనం తెరువబడింది. ఆభవనం మొత్తం రూ. 9,400 ఖర్చుతో నిర్మించబడింది.

1959 జూన్ 4 నుంచి 10 వరకూ రైతుల వుపయోగార్థం పెంట యెరువు శిక్షణా తరగతి నడుపబడింది.

గూడూరు కేంద్రం గూడూరు గ్రామంలో 2,000 యెకరాలకు యిప్పటికంటే మెరుగయిన నీటి పారుదల సౌకర్యం కల్పనకై 22-6-59 న చిట్టి గూడూరు సంస్కృత కళాశాల ప్రిన్సిపాలు శ్రీ ఎన్. టి. జి. వరదాచారి క్రొత్తనీటి పారుదల కాలవను ప్రారంభించారు. దీని అంచనా ఖర్చు రూ. 25,000. దీని నంతను పూర్తిగా గ్రామస్థులు భరించారు.

గుంటూరు :-

అభివృద్ధి ప్రణాళికలను గురించి గ్రామీణులకు తెలియ జేయుటకై 14-5-59 న సంతమాగులూరు కేంద్ర ముఖ్యకార్యస్థానంలో ఒక సమాచార కేంద్రం తెరువబడింది.

నెల్లూరు :-

మహాశివరాత్రి వుత్సవం సందర్భంలో పెన్నారు దక్షిణ తీరానగల కోవిదీర్ హోమ గ్రామంలో చేజెర్ల మొదటి అంచె కేంద్రం అధ్వర్యాన 1959 మార్చి 7, 8 తేదీలలో మేలా—ప్రదర్శన జరిగింది.

నెల్లూరు జిల్లా కలక్టరు భోగసముద్రంలో క్రొత్త డాబా భవనాన్ని తెరిచారు. ఆ భవనాన్ని శ్రీమతి మాదలయానాదమ్మ ప్రధాన మంత్రి పండిత నెహ్రూ జన్మ దినోత్సవం సందర్భంలో పిల్లలకు కానుకగా యిచ్చారు.

1959 ఏప్రిల్ 5 నుంచి 7 వరకు వుప్పలపాడులో గ్రామ సహాయకుల శిక్షణా శిబిరం నడిచింది.

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ. కె. బ్రహ్మానందరెడ్డి చేజెర్ల కేంద్రం అనంత సాగరం గ్రామంలో 18-4-59 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు.

ఇందుకూరు సమితి కేంద్రం మైపాడు గ్రామం నెల్లూరు జిల్లాలో వుత్తమ గ్రామంగాను, శ్రీ ఎన్. వేంకట సుబ్బయ్య ఉత్తమగ్రామస్థాయి కార్యకర్తగాను నిర్ణయించ బడ్డారు. ఉత్తమ గ్రామస్థాయి కార్యకర్తకు సైకిలు బహుమతి యివ్వబడుతుంది.

చిత్తూరు :-

రాష్ట్ర గవర్నరు శ్రీ భీమసేన్ సచ్చర్ 21-5-59న మదనపల్లిలో పూర్వ విస్తరణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ వుత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. ఆ సందర్భంలో వివిధ జాతి నిర్మాణ శాఖల ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు యేర్పాటు చేయబడినవి.

అనంతపురం :-

కుద్రేర్ కేంద్రం ఆత్మకూరులో జిల్లా కలక్టరు యువకుల సంస్థనొక దానిని ప్రారంభించారు,

తలపుల కేంద్రంలో కదిరి-రాయచోటి రోడ్డు నుంచి కమీటపల్లికి ఆరుఫర్లాంగుల పక్కా-రోడ్డు నిర్మించబడింది.

సింగనమల కేంద్రం సలకం చెర్వు, పప్పువారు పులకుంట గ్రామాలలో ప్రసూతి కేంద్రాలు పని ప్రారంభించాయి. వీటి నిమిత్తం గ్రామస్థులు అద్దెలేకుండా భవనాలను యిచ్చారు.

గోరంట్ల కేంద్రంలో 26-5-59 న వడిగెపల్లిలో నూతన పాఠశాలా భవనం తెరువబడింది.

నాగులూరు గ్రామంలో 29-5-59 నుంచి 31-5-59 వరకు గ్రామ సహాయకుల శిక్షణా శిబిరం నడిచింది.

పెనుకొండ తాలూకా పెదపల్లి గ్రామంలో సు గాలీపిల్లలకై నిర్మించబడిన ప్రాథమిక పాఠశాలా భవ

నాన్ని 12-5-59 న రాష్ట్ర ముఖ్యమంత్రి తెరిచారు. స్థానికాభివృద్ధి పనుల క్రింద అదే గ్రామంలో నిర్మించబడిన ఔషధశాలను కూడా ముఖ్యమంత్రి తెరిచారు.

ఖమ్మం :-

జిల్లా కలక్టరు పాలేరు కేంద్రం బోదలబండలోను అశ్వారావుపేటలోను వి.ఎల్.టి. శిబిరాలను ప్రారంభించారు,

రఘునాథపాలెం వి. ఎల్.టి. శిబిరం శిక్షితులు గ్రామంలో రస్తాలు, పారిశుద్ధ్య పథకాలను తక్షణం చేపట్టడానికి శపథం తీసుకున్నారు.

వరంగల్లు :-

ఈనెల నుంచి వరంగల్లులో ఒక వైద్యకళాశాల పని ప్రారంభించింది. కళాశాల యేర్పాటుకి అవసరమయిన చర్యలు తీసుకొనబడినవి.

మహబూబాబాదు మొదటి అంచె సమాజాభివృద్ధి సమితి కేంద్రంలో సాంఘిక సంక్షేమ కృషిలో ప్రజా సహకారం ప్రోత్సాహకరంగా వుంది. రైతులు మహోత్సాహంతో రొఖ్ఖం వస్తు రూపాలలో రూ. 90,097 యిచ్చారు.

రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి జనగాం తాలూకా గబ్బెటలో ఒక పాఠశాలా భవనాన్ని ప్రారంభించారు, ఈ భవనం స్థానికాభివృద్ధి పనుల క్రింద రూ. 6,266 ఖర్చుతో నిర్మించబడింది. అందులో రూ. 1,816 ప్రజలు యిచ్చారు.

నల్గొండ :-

నల్గొండ జిల్లా మూసిప్రాజెక్టులో గ్రామ సహకార సంఘాలద్వారా పరపతి సౌకర్యాల కల్పనకై ఆంధ్ర ప్రదేశ్ సహకార శాఖ ఒకపైలట్ పధకాన్ని రూపొందిస్తున్నది. ఈ పధకంవల్ల నల్గొండ, సూర్యాపేట, మిర్యాలగూడా తాలూకాలలో 62 గ్రామాల రైతులకు సౌకర్యం కలుగవచ్చు. పరపతి అవసరాల పరిశీలనకై సహకార సంఘాల అదనపు రిజిస్ట్రారు శ్రీ ఇ. వి. రామిరెడ్డి ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. మూసీ మధ్య రకం ప్రాజెక్టు; దీని క్రింద 62 గ్రామాలు, 38000 యెకరాల ఆయకట్టు వున్నయి.

హైదరాబాదు

సహకారశాఖా మంత్రి శ్రీ మెహిదీనవాజ్ జంగ్ షాహాబాదు నుంచి చేవెళ్లకు తరలింపబడిన తహశీల్ కార్యాలయాన్ని ప్రారంభించారు.

కొత్తపల్లిలో భారత సేవక్ సమాజ శిబిరం జరిగింది.

చేవేళ్ల కేంద్రంలో నిర్ణీతమయిన 10 గ్రామాలలో 'హరిజనదినోత్సవం' జరుపబండింది.

మెదక్

ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి జోగిపేట మొదటి అంచె కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ వుత్సవానికి పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు అధ్యక్షత వహించారు. ఆ సందర్భంలో శ్రీ ఎన్.కె.సేఠ్, ఐ.ఎస్.ఎ., మెదక్, శా.స.స. శ్రీ బసవమానయ్య ప్రభృతులు ప్రసంగించారు.

నిజామాబాద్

17-6-59 రాష్ట్ర ముఖ్యమంత్రి కామారెడ్డిలో పూర్వ విస్తరణ కేంద్రాన్ని ప్రారంభించారు; ఆ వుత్సవానికి పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు అధ్యక్షత వహించారు: ఆ సందర్భంలో పా. స. శ్రీ హెచ్. సి. హేడా, శా. స. స. శ్రీమతి సదాలక్ష్మి, శా. స. స. శ్రీరంగారెడ్డి, కామారెడ్డి పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ రాజ్ రెడ్డిగార్లు ప్రసంగించారు.

బన్సవాడ పంచాయతీ సమితి కేంద్రంలో 1959 ఏప్రిల్ 16 నుంచి 18 వరకు సమాజాభివృద్ధి మేలా ఒకటి యేర్పాటు చేయబడింది. మేనెలలో ఉప అభివృద్ధి కమిషనరు బన్సవాడ కేంద్రాన్ని దర్శించి జిల్లా

సమన్వయ సంఘం, జిల్లా ప్రణాళికలు, అభివృద్ధి సంఘాల సభ్యుల నుద్దేశించి ప్రసంగించారు.

జిల్లా కలక్టరు నిజామాబాదులో వైద్యశాఖ యేర్పాటు చేసిన నేత్రశిబిరాన్ని ప్రారంభించారు.

రాష్ట్రపబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు 7-5-59 న నిజాంపేట గ్రామంలో విద్యుద్దీపాల ప్రారంభోత్సవం చేశారు అదే గ్రామంలో రు. 7,400 ఖర్చుతో నిర్మించబడిన ప్రాథమిక పాఠశాలా భవనాన్ని కూడా మంత్రిగారు ప్రారంభించారు. ఆ ఖర్చులో రూ. 2,000 రొఖ్కం, వస్తు శ్రమరూపాలలో గ్రామస్థులు యిచ్చారు.

బన్సవాడ బ్లాకు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. లింగయ్యగుప్త 8-5-59 న బన్సవాడ కేంద్రం దుర్కి గ్రామంలో ఒక ధాతుల క్షేత్రాన్ని ప్రారంభించారు.

జిల్లా కలక్టరు బోధన్ తాలూకా రంజాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించారు, మిట నొక్కి విద్యుద్దీపాలను ప్రారంభించారు. ఆ సందర్భంలో గ్రామస్థులు చిన్న మొత్తాల పొదుపు పథకం క్రింద వసూలు చేసిన రూ. 20,000 చెక్కును కలక్టరికి సమర్పించారు.

కరీంనగరం

కరీంనగరం కేంద్ర, మానకొండూరు పంచాయతీ గ్రామంలో జరిగిన అభివృద్ధి కేంద్రం మేలాను గవర్నరు శ్రీ భీమసేన్ సచ్చర్ దర్శించారు. అభివృద్ధి కేంద్ర కార్యకలాపాలలో బాగా శ్రద్ధ తీసుకోమని గ్రామస్థులను ఆయన ప్రబోధించారు.

ఆదిలాబాదు

ఉట్నూరు బహుళార్థ సాధక ప్రాజెక్టు కొత్తపల్లి గ్రామంలో ఒక గ్రామ సహాయకుల శిక్షణాశిబిరం జరిగింది. ఇందులో ముఖ్య విశేషమేమిటంటే, గతకొన్ని సంవత్సరాలుగా విరోధులుగానున్న గిరిజన నాయకులిద్దరు కలుసుకున్నారు, ఇక ముందుపాత వివాదాలను తవ్వుకొనమని సమాజశ్రేయస్సుకై పాటుపడ తామనీ యిద్దరూ వాగ్దానం చేశారు.


మహబూబునగరం

15-6-59 న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి జడచెర్లలో పూర్వవిస్తరణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ వుత్సవానికి శా. స. స. శ్రీ కె. అచ్చుతరెడ్డి అధ్యక్షత వహించారు. శా. స. స. శ్రీ జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. ఆ వుత్సవంలో పాల్గొన్నవారిలో పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు రాజా రామేశ్వరరావు, ఎన్. నరోత్తమ రెడ్డి, పి. హనుమంతరావులు వున్నారు.

ముఖ్యమంత్రి అచ్చంపేట పూర్వ విస్తరణ కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఆ సందర్భంలో శాసన సభ సభ్యులు శ్రీమతి శాంతాబాయ్, డా. నాగన్న గారలు ప్రసంగించారు. ముఖ్యమంత్రి లంబాడీ చెంచు నృత్యాలు తిలకించారు. అచ్చంపేట కొల్లాపురాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి 25-5-59 న ఆత్మకూరులో మొదటి అంచె అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంలో జరిగిన సభలో శా. స. స. శ్రీ మురళీధరరెడ్డి, శా. మం. స. శ్రీ ప్రతాపరెడ్డి గారలు ప్రసంగించారు.

రాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు బడేపల్లిలో రూ. 26,000 తో నిర్మించబడిన ఆస్పత్రి భవనాన్ని తెరిచారు. ఆ వుత్సవానికి శా. స.స. శ్రీ జనార్దనరెడ్డి అధ్యక్షత వహించారు, శా. స. స. శ్రీ ఏగూరు చిన్నప్ప ప్రభృతులు ప్రసంగించారు.



'అనాథనిలయ' నివాసులు

శ్రీకాకుళం అనాథశరణాలయం

సర్వీసు గిల్డు శ్రీ కాకుళం జిల్లా శాఖ జిల్లా ముఖ్యపట్నం చిరకాలావసరమయిన అనాథ శరణాలయాన్ని నిర్మించి దానికి "అనాథనిలయం" అని పేరు పెట్టింది.

అది 1954 లో స్థానికాభివృద్ధి పనుల క్రింద నిర్మించబడింది. రూ. 1,800 సర్వీసుగిల్డు నిధుల నుంచి, రూ. 1,500 స్థానిక సంస్థ నిధులనుంచి మిగిలిన రూ. 3,300 ప్రభుత్వంచేత ఖర్చుపెట్టబడినవి. ఈ భవనం అరయెకరానికి పైగాగల ప్రభుత్వస్థలంలోవుంది. దానికి ఒక పెద్దహాలు, ఒకగది, వంటిల్లు, భోజనాలగది, వరండావున్నాయి. భవనమంతటా విద్యుద్దీపాలున్నాయి. ఇందులో 15 మంది సుఖంగా వుండవచ్చు.

అది 10-10-54 న గౌరవ కార్యదర్శి శ్రీమతి పొన్నమ్మ కరియప్పచే తెరువబడింది. అప్పుడు అప్పటి కప్పుడు ధన వస్తు రూపాలలో పెద్ద మొత్తాల విరాళాలు వచ్చాయి. మొదట యీ నిలయంలో యెన

మందుగురు వుండేవారు, క్రమేణా 15 మందికి పెంచారు. 15 మంది బాలులు స్థానిక ప్రాథమిక, వున్నత పాఠశాలల్లో చదువు కుంటున్నారు, వారికి బట్టలు తదితర సౌకర్యాలు సమకూర్చ బడుతున్నాయి. నిలయానికిచక్కని తోటవుంది. బాలులంతా శ్రద్ధగా తోట పనిని చేసి తమకు కావలసిన కాయగూరలను పండించుకుంటారు. ప్రజా విరాళాలు, జిల్లా కలక్టరు విచక్షణాధికారం క్రింద యిచ్చే గ్రాంటులవల్ల యీసంస్థ విజయవంతంగా నడుస్తున్నది.

గరివిడి గనుల త్రవ్వకం ప్రాంతపు వణిక్ప్ర ముఖుడు శ్రీ బంగాల్కార్ సాహెబ్ యేటా రూ.500 లను జతజతబట్టలను యిస్తున్నారు. ఈ సంవత్సరం ఆయన నిలయవాసులందరికీ స్టైయిన్‌లెస్‌స్టీల్ కంచాలను యిచ్చారు. శ్రీమతి కె. సి. హెచ్. నాగమణి భవనానికి విద్యుద్దీపాలను సమకూర్చి, గడియారాన్ని యిచ్చారు.

అనాథశరణాలయం దైనందిన అజమాయిషీని గౌరవ కార్యదర్శి శ్రీ. .బి ఎస్. శాస్త్రిచేస్తారు. కార్యదర్శి సర్వీసుగిల్డు (కేంద్ర), మద్రాసు గౌరవ కార్యదర్శి శ్రీమతి మేరీక్లబ్‌వాలా జాధవీను, కెనడా యూనిటెరిదియన్ సర్వీసుల కమిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు డా. లొట్టా హిత్స్చమనోవాను 1958 మార్చిలో మద్రాసులో కలుసుకున్నారు. గిల్డు కార్యకలాపాలను గురించి వారికి తెలియ చేశారు. కెనడాలోని వేర్వేరు కెనేడియన్ ఫోస్టర్ పేరెంట్సుకి (పెంపుడు తల్లిదండ్రులకు) వ్రాసి సంవత్సరానికి మనిషికి 60 అమెరికాడాలర్లచొప్పున 15 మందిలోను 9 మందికి పోషణద్రవ్యాన్ని తాను సమకూర్చగలనని మొదట డాక్టరు కార్యదర్శితో చెప్పారు. కాని యిప్పుడు నిలయంలో వున్న 15 మందికి కూడా యూనిటేరియన్ సర్వీసుల కమిటీనుంచి సహాయం లభిస్తున్నది. సి. ఎ. ఆర్. ఇ. నిధులనుంచి గిల్డుకు ఒక కుట్టు మిషనును యివ్వగలనని శ్రీమతి క్లబ్‌వాలా జాధవ్ కూడా వాగ్దానం చేశారు.

నిలయంలో నున్న 15 మంది బాలులు కెనడా యూనిటేరియన్ సర్వీసుల కమిటీ ద్వారా తమతమ పెంపుడు తల్లి దండ్రులతో వుత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు. ఆయా తల్లిదండ్రులు తమతమ పిల్లలకు బహుమతులు కూడా పంపుతున్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు 1959 లో నిలయాన్ని సందర్శించి గిల్డు కృషిని మెచ్చుకున్నారు.

1985 నాలుగవ భాగంలో ప్రకృతి నిర్దయగా ప్రవర్తించింది. నాగావళి నది పొంగి పొర్లి యెన్నో కష్ట నష్టాలను కలిగించింది. నిర్వాహకులు నిలయవాసుల ప్రాణరక్షణ కవసరమయిన ముందు జాగ్రత్తలు తీసుకున్నారు.వారిపునరావాసానికై కెనడా యూనిటేరియన్ సర్వీసుల కమిటీ 200 యిచ్చింది.

కెనడా యూనిటేరియన్ సర్వీసుల కమిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ 15-3-1959 న యీ సంస్థను సందర్శించారు. పనినితనిఖీ చేసిన మీదట ఆమె శ్రీకాకుళం జిల్లా సాంఘిక సేవకుల నుద్దేశించి ప్రసంగించారు. ఆ సందర్భంలోజిల్లా కలక్టర్, గిల్డు ఎక్స్ అఫీషియో అధ్యక్షుడు అయిన శ్రీ హాషిమాలీఖాన్ అధ్యక్షత వహించారు.

ఆమె యేమి కావాలని నిలయం బాలులను అడిగితే రేడియోసెట్టు, కేరం బోర్డు కావాలని వారు చెప్పారు. దాని మీదట వాటిని పంపుతానని ఆమె వాగ్దానం చేశారు. కేరం బోర్డు అప్పుడే వచ్చింది.

(నాగావళి వరదల నష్టాన్ని గురించి కెనడా వార్తా పత్రికలు ప్రముఖంగా ప్రకటించాయి)

వేతనాల హెచ్చింపు

తక్కువ జీతాలు పొందే ప్రభుత్వోద్యోగుల జీవన పరిస్థితులను పరిశీలించి వారి యిబ్బందుల నివారణకై తీసుకొనదగు చర్యను సాధ్యమయినంత తొందరగా సూచించటానికి వేతనాల సంఘాన్ని నియమించినట్లు 10-7-58న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఆర్థికమంత్రి అధ్యక్షుడుగా, ప్రతిపక్షనాయకుడు ప్రభృతులు సభ్యులుగా గల యీ సంఘం 16-11-58 న యేకగ్రీవమయిన నివేదికను సమర్పించింది. ఆనివేదికను ప్రభుత్వం 1958 డిసెంబరులో ఆమోదించింది. దాని అమలుకి సంబంధించిన వుత్తర్వులు 9-1-59 న జారీ చేయబడినవి. నివేదికలో కొన్ని అంశాలు అసలు వుద్దేశానికి భంగకరంగా వున్నాయని ఆ తరువాత వెంటనే వివిధ వుద్యోగుల సంఘాలు విజ్ఞప్తులుచేశాయి. దానిపై ప్రభుత్వం, ఆనివేదికను పరిశీలించి తగిన సిఫార్సులను చేయటానికి మంత్రివర్గ వుపసంఘాన్ని నియమించింది. ఈ సంఘం తన నిర్ణయాలను ప్రభుత్వానికి 30-5-59 న నివేదించింది. ప్రభుత్వం యీ వుపసంఘం నివేదిక దృష్ట్యా వేతనాల సంఘం నివేదికను, యిదివరకే జారీచేసిన వుత్తర్వులను పునః పరిశీలించి దిగువ వుత్తర్వులను చేసినది.

వేతనపు స్కేళ్లు

వేతనపు స్కేళ్ల విషయంలో దిగువ మార్పులు చేయబడినవి.

		క్రొత్తగ్రేడు
(i)	ప్రభుత్వ, రాష్ట్ర లెజిస్లేచర్‌ల సహాయ కార్యదర్శులు	విడిగా పరిశీలించబడుతున్నది, అంతవరకూ యిదివరకు స్కేళ్లే అమలులో వుంటాయి.
(ii)	గవర్నరు కార్యాలయం సూపరింటెండెంట్లు, సెక్రటేరియట్ సూపరింటెండెంట్లు, లెజిస్లేచర్ సెక్రటేరియట్‌ల సూపరింటెండెంట్లు, రిపోర్టర్లు	రూ. 200–20–400 (ప్రస్తుతపు స్కేలే అమలులో వుంటుంది. కాని వెయిటేజ్ ప్రయోజనాలకై కొత్త స్కేలుగా పరిగణించబడుతుంది.
(iii)	సెక్రటేరియట్, రాష్ట్ర లెజిస్లేచర్, గవర్నరు సెక్రటేరియట్, అప్పర్ డివిజన్ గుమాస్తాలు	రూ. 100–5–120–10–200
(iv)	రెవిన్యూ, సెటిల్మెంటు శాఖలలో తహశీల్‌దార్లు, హుజూర్ శిరస్తదార్లు, బ్లాకు అభివృద్ధి అధికార్లు (ఇవి గెజిటెడ్ వుద్యోగాలు చేయబడినవి)	రూ. 200–20–400

(v)	డిప్యూటీ తహశీల్‌దార్లు (వేతనాల సంఘం నిర్ణయించిన స్కేలురూ. 150–250)	రూ. 180–250
(vi)	సూపరింటెండెంట్లు (తెలంగాణాలో కలక్టరు కార్యాలయాలు)– (వేతనాల సంఘం నివేదికలో 97 వ. పుట అంశం6)	రూ. 150–$7\frac{1}{2}$–210–10–250 ఉద్యోగాలు పెద్దవి చేయబడినవి కాబట్టి కొత్తనియామకాలు ప్రతిభను బట్టి ప్రొమోషన్‌ద్వారా చేయబడతాయి)
(vii)	అసిస్టెంటు ట్రెజరీ ఆఫీసర్లు (నివేదిక 104 వ పుట 3 వ. అంశం)	రూ. 180-$7\frac{1}{2}$-210-10-300.
(viii)	ప్రస్తుతం రూ. 154–190 గ్రేడులో నున్న జిల్లా, డివిజనల్ అకౌంటెంట్లు	రూ. 150-$7\frac{1}{2}$-210-10-250.
(ix)	సెకండు అకౌంటెంట్లు, హుజూరు ట్రెజరర్లు (నివేదిక 104 వ.పుట అంశం 3)	రూ. 120-5-140-$7\frac{1}{2}$-200.
(x)	సీనియర్ స్టాటిస్టికల్ అసిస్టెంట్లు, ఆర్థిక పరిశీలన సహాయకులు, అర్థగణాంక శాఖ అర్థగణాంక పరిశోధకులు (ఇన్వెస్టిగేటర్లు) నివేదిక 105 వ పుట 7,8,9, అంశాలు.	రూ. 150–300 మరియు రూ. 150–250
(xi)	అర్థగణాంక శాఖలో రెండుటెక్నీషియన్ల వుద్యోగాలు	రూ. 90-4-110-5-150-$7\frac{1}{2}$-180
(xii)	గణాంక శాఖ ఫీల్డు ఇన్వెస్ట్రిగేటర్లు	రూ. 75-3-105-4-125-5-150
(xiii)	జూనియర్ స్టాటిస్టికల్ ఇనస్పెక్టర్లు (నివేదిక 108 వ. పుటలో అంశం 10)	రూ. 50-120
(xiv)	రిజిస్ట్రేషను, స్టాంపుల శాఖ సబ్-రిజిస్ట్రారు (గ్రేడ్–11) (నివేదిక 113 పుటలో అంశం 3)	100-5-140-$7\frac{1}{2}$-200
(xv)	జిల్లా, సెషన్సుకోర్టుల సూపరింటెండెంట్లు (నివేదిక 150 పుటలో అంశం 6)	150-$7\frac{1}{2}$-210-10-300

(xvi)	పోలీసు ఇనస్పెక్టర్లు	రూ. 200_10_290_15_350
(xvii)	పోలీసు సబిన్‌స్పెక్టర్లు	రూ. 100_7½_130_10_200
(xviii)	పోలీసు శాఖ ఎ.పి.ఎస్.పి. హవల్‌దార్లు (కొ. హవల్‌దార్లు మేజర్ ఎ.పి.ఎస్.పి.)	రూ. 50_2_64_38 రూ. 50_85_ప్లస్ రూ. 10 ప్రత్యేక వేతనం
(xix)	పోలీసుశాఖ హెడ్‌కానిస్టేబుల్సు, నాయిక్స్, జైళ్లశాఖ రిజర్వుహెడ్ వార్డర్లు, జమేదారు చాఫర్లు, పోలీసు జమేదార్లు	రూ. 45_2_65
(xx)	పోలీసుశాఖ సాయుధ రిజర్వు, లాన్స్ నాయక్‌లతో సహా పోలీసు కానిస్టేబుల్సు, ఫాలోయర్లు, రెండవ గ్రేడు వార్డర్లు (గ్రేడు-11) జైళ్లశాఖ హోం అసిస్టెంట్లు, పోలీసు డఫేదార్లు	రూ. 32_1_50
(xxi)	నగరంలేక జిల్లాలోని అకౌంటెంట్లు (నివేదిక 141 పుటలో మినిస్టీరియల్ సిబ్బంది అంశం 2)	రూ. 90_4_110_5_150_7½_180
(xxii)	డివిజనల్ అటవీ కార్యాలయాల పెద్ద గుమాస్తాలు (నివేదిక 152 పుటలో అంశం 12)	రూ. 90_4_110_5_150 (ఉద్యోగాలు పెద్దవి చేయబడినందున కొత్త నియామకాలు ప్రతిభను బట్టి ప్రొమోషన్ ద్వారా చేయబడతాయి.
(xxiii)	అటవీశాఖ అకౌంటెంట్లు (నివేదిక 152 పుటలో అంశం 9.)	రూ. 120_5_150_7½_210_10_250
(xxiv)	సహకారశాఖ సూపర్‌వైజర్లు (నివేదిక 151 పుటలో అంశం 22)	రూ. 50_120
(xxv)	ప్రచారకులు (నివేదిక 151 పుటలో అంశం 24)	రూ. 62_120

(xxvi)	వైద్యశాఖలో నర్సింగ్ ట్యూటరు (గ్రేడు 1)	రూ. 180_300
(xxvii)	ఆంధ్ర నర్సింగు సర్వీసులో మిషన్ ట్రెయిన్డు నర్సులు	రూ. 50_2_64_3_85
(xxviii)	క్లినికల్, నాన్-క్లినికల్ లెక్చరర్లు	రూ. 250–500
(xxix)	ఫార్మసిస్టు (నివేదిక 171 పుటలో అంశం 35. రూ. 125-175 గ్రేడులో)	రూ. 120–5–150–7½–210–10_250
(xxx)	తెలంగాణా ప్రాంతంలో హెల్తు సబ్-ఇనస్పెక్టర్లు, వాక్సినేటర్లు (ఎజన్సీ) ఆంధ్ర ప్రాంతంలో ఆరోగ్య సహాయకులు (నివేదిక 181 పుటలో 49, 50 అంశాలు)	రూ. 50_3_92–4_100
(xxxi)	ప. వ. శాఖ జూనియర్ ఇంజనీర్లు	రూ. 200–10–300
(xxxii)	రేడియో సహాయ ఇంజనీర్లు (నివేదిక 200 పుటలో అంశం 1)	రూ. 250–10_300–20_500
(xxxiii)	డిప్లమో అర్హతలుగల రేడియో సూపర్ వైజర్లు (నివేదిక 200 పుటలో 4, 5 అంశాలు) (సర్టిఫికెట్టు దారులు వేతనాల సంఘం సిఫార్సు చేసిన రూ. 100-200 గ్రేడులోనే వుంటారు)	రూ. 120—250
(xxxiv)	పశువుల సహాయ శస్త్ర చికిత్సకులు (నివేదిక 162 పుటలో అంశం 1) (డిప్లమో, డిగ్రీకల వారిద్దరికీ)	రూ. 180_350
(xxxv)	పశువైద్య సహాయకులు లైవ్‌స్టాక్ ఇనస్పెక్టర్లు (నివేదిక 162 పుటలో 6, 7 అంశాలు)	రూ. 90_4_110_5_150_7½_180

(xxxvi) వ్యవసాయశాఖ మార్కెటింగ్ అసిస్టెంటు (నివేదిక 156 పుటలో అంశం 52) — రూ. 150–300

(xxxvii) వ్యవసాయ శాఖ ట్రేసర్లు (నివేదిక 156 పుటలో అంశం 70) సర్వేయర్లు (నివేదిక 150 పుటలో అంశం 90) — మెట్రిక్యులేట్లు అయితే రూ. 50–100 ఇతరులు రూ. 50–85

(xxxviii) అటెండర్లు (నివేదిక 161 పుటలో అంశం **(III)**
లేబరేటరీ అటెండర్లు (48 — రూ. 30–1–50
అటెండర్లు (14) — రూ. 30–1–45

(xxxix) **విద్యాశాఖలో ప్రత్యేక వుద్యోగాలు** — రూ. 250–500
రూ. 250–500

1. స్టాటిస్టికల్ ఆఫీసరు
2. ప్రాతిపదిక విద్య ప్రత్యేకాధికారి.
3. హిందీ విద్యాధికారి
4. పాఠ్య పుస్తకాల జాతీయ కరణ ప్రత్యేకాధికారి.
5. సంచార విద్యా పథకం సీనియర్ ఆఫీసరు.
6. పాఠ్యపుస్తకాల సహాయ కార్యదర్శి.
7. మూడు సంవత్సరాల డిగ్రీకోర్సు అమలు ప్రత్యేకాధికారి.
8. ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనరు.
9. సి. జి. ఇ. కార్యాలయం గెజిటెడ్ అసిస్టెంటు.
10. విద్యా, వృత్తి విద్యా స్టేట్ బ్యూరో కౌన్సిలర్లు.
11. సంయుక్త జిల్లా విద్యాధికారులు.

(xxxx) మొదటి గ్రేడు తెలుగు పండితులు (నివేదిక 209 పుటలో అంశం 32) — రూ.90–200

(xxxxi) స్టేషనరీ శాఖ డైరెక్టరు కార్యాలయం మేనేజరు (నివేదిక 228 పుటలో అంశం 2) } రూ. 150—300

(xxxxii) స్థానిక నిధి ఆడిట్ శాఖ అప్పర్ డివిజన్ ఆడిటర్లు వారిప్రస్తుతపు స్కేలు రూ. 80—125 లోనే వుంటారు.

(xxxxiii) హైదరాబాదు నీటి సరఫరా పనులు, హైదరాబాదు పబ్లిక్ వర్క్సు వర్కుషాపు, జూబ్లీహాలు, న్యూఢిల్లీ, బొంబాయి, కర్నూలలోని ప్రభుత్వ అతిథిగృహాల సిబ్బందికి యితరశాఖలలో ఆ తరగతి వుద్యోగులకు వర్తించే స్కేళ్లు యివ్వబడినవి.

పరిహారభత్యం.

హైదరాబాదు నగరంలోనే కాక రాష్ట్రంలోని యితర పెద్ద నగరాలలో కూడా జీవన ప్రమాణం యెక్కువగా వున్నందున హైదరాబాదు నగరానికి వాటికి మధ్య తేడా చూపటానికి తగిన కారణం లేదని ప్రభుత్వం భావించింది. గడచిన జనాభాలెక్కలలో లక్ష, అంతకు మించి జనాభాగల అన్ని నగరాలకు, ఆ ప్రయోజనం నిమిత్తం యెప్పటి కప్పుడు నిర్ణయించబడే యితర పట్టణాలకు, హైదరాబాదు, రాష్ట్రంలోని తదితర నగరాలు, పట్టణాలకు వర్తించే ప్రస్తుతపు నగర, ఇంటి అద్దె భత్యాలకు బదులు దిగువ (నష్టపరిహార) భత్యాలు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వేతనపరిమాణము:	భత్యం రేటు:
రూ. 1—49	రూ. 4
,, 10—100	రూ. 8
,, 101—200	రూ. 10

ఇందులో రూ. 210 వరకూ మార్జినల్ సర్దుబాట్లు వుంటాయి. ఉచిత గృహవసతి యివ్వబడిన వారికి యీభత్యం యివ్వబడదు. తగ్గింపు అద్దెరేటు పై ప్రభుత్వగృహాలు యివ్వబడిన వారికి పైరేటులలో సగం మాత్రమే వస్తుంది.

ఉపాధ్యాయులు

1958 లో ఉపాధ్యాయులకు యిచ్చిన అడ్ హాక్ హెచ్చుదల రూ. 5 కొత్త స్కేళ్లలో వేతనం నిర్ణయించేటప్పుడు ప్రాతిపదిక వేతనంలో కలిపి వేయబడతాయి. వారికి పైచెప్పిన (నష్టపరిహార) భత్యంయివ్వబడుతుంది. అయితే అది అందుకు అర్హతగల ఉపాధ్యాయులలో పాతవేతనపు స్కేళ్లను యెన్నుకొన్న వారికి అలాగే కొనసాగించ బడుతుంది.

కరువుభత్యం.

వేతనాల సంఘం సిఫార్సు ప్రకారం రూ. 60 రూ. 149 జీతం కలవారికి రూ. 35 కరువు భత్యం వస్తుంది. దీనిని పునర్విమర్శించాలని విజ్ఞప్తిచేయబడింది. వేతనాన్ని బట్టి కరువు భత్యం దిగువ విధంగా ప్రభుత్వం నిర్ణయించింది.

రూ. 60—99	...	రూ. 36
రూ. 100—149	...	రూ. 38

వేతనాల సంఘం సిఫార్సు చేసిన కరువు భత్యం యితర రేట్లలో ఏమీ మార్పువుండదు. అయితే రూ. 500 అంతకు మించిన వేతనపు స్కేళ్లకు ఆ సంఘం నిర్ణయించిన గరిష్ఠ పరిమితి రూ. 75 తొలగించబడి, అంతకు ముందు యిచ్చే రేట్లు తిరిగి అమలులోనికి తేబడతాయి.

హెచ్చు ప్రారంభ వేతనాలు.

అదనపు అర్హతలు మున్నగు వాటి దృష్ట్యా వివిధ తరగతుల వుద్యోగాలకు హెచ్చు ప్రారంభ వేత

నాలు యివ్వాలని విజ్ఞప్తి చేయబడింది. దిగువ హెచ్చు ప్రారంభ జీతాలు, భత్యాలు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో వేతనాల సంఘం యిదివరకే సిఫార్సుచేసిన హెచ్చు ప్రారంభ వేతనాలు కూడా చేరి వుంటాయి.

(i) మంత్రుల క్రింద పనిచేస్తున్న మోటారు డ్రైవర్ల భత్యం నెలకు రూ. 15 నుంచి 25 కి హెచ్చించబడింది.

(ii) మంత్రులక్రింద పనిచేసే బంట్రోతులు, జమేదార్ల భత్యం రూ. 3, రూ. 5 నుంచి వరుసగా రూ. 6 రూ. 7 లకి పెంచబడింది.

(iii) పట్టభద్రులు కాని పెద్ద అర్హతలు కలవారుకాని లోయర్ డివిజన్ గుమాస్తాలు, టైపిస్టులుగా నియమింప బడినపుడు రూ. 50–120 గ్రేడులో రూ. 62, వాణిజ్యంలో గుర్తింప బడిన సర్టిఫికెట్లు లేక డిప్లమో కలవారు ఆ గ్రేడులో రూ. 56 ప్రారంభవేతనం పొందుతారు. ఇదివరకే వుద్యోగంలో వుండి రూ. 62 కంటె తక్కువ వేతనం పొందుతున్న పట్టభద్రుల ప్రారంభవేతనం కూడ రూ. 62 చేయబడుతుంది.

(iv) దిగువ తరగతి సంక్షిప్త లిపి పరీక్షలో సర్టిఫికెట్టుగల స్టెనో గ్రాఫర్లకు నెలకు రూ. 15 సంక్షిప్త లిపి ప్రత్యేక వేతనం యివ్వబడుతుంది. సంక్షిప్తలిపిపై గ్రేడు పరీక్ష లో వుత్తీర్ణులయిన వారికి రూ. 25 ప్రత్యేక వేతనం లభిస్తుంది.

(v) డి.పి. హెచ్. అర్హతలు గల వైద్య పట్టభద్రులప్రారంభజీతం రూ. 250–500 స్కేలులో రూ. 300 దగ్గిర ఆరంభ మవుతుంది.

(vi) ఆస్పత్రులలో నివసించే వైద్యాధికారులకు, ప్రైవేటు ప్రాక్టీసుకి అనుమతి లేని నాన్–క్లినికల్ ట్యూటర్లు, ప్రజారోగ్యాధికారులకు నెలకు రూ. 75 నాన్–ప్రైవేటు ప్రాక్టీసు భత్యం యివ్వబడుతుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అధ్వర్యం వహించిన సహాయ శస్త్ర చికిత్సకులకు నెలకు రూ. 100 నాన్-ప్రైవేటు ప్రాక్టీసుభత్యం వస్తుంది.

(vii) శిక్షణ పొందే విద్యార్థి నర్సులకు శిక్షణ మొదటి రెండు సంవత్సరాలలో వరుసగా రూ. 70, రూ. 75, మూడు నాలుగు సంవత్సరాలలో రూ. 80 స్టయిపెండు యివ్వ బడుతుంది. కరువు భత్యం, రేషన్ భత్యం, ధోబిభత్యంవగైరా యేమీయివ్వబడవు.

(viii) వైద్యశాఖలో రేడియో గ్రాఫర్లకు రిస్కు-భత్యం నెలకు రూ. 15 బదులు రూ. 25 యివ్వబడుతుంది.

(ix) ప. వ. శాఖ డి సి. ఇ., డి. ఎమ్. ఇ., లేక డి. ఇ. ఇ. డిప్లమోదారుల ప్రారంభ జీతం రూ. 140 దగ్గిర ఆరంభ మవుతుంది. అలాగే ఎల్. సి. ఇ., ఎల్. ఇ. ఇ., ఎల్. ఎమ్. ఇ., అర్హతలు గలవారు రూ. 75-160 గ్రేడులో ఓవర్ సీర్లుగా నియమింపబడితే వారి ప్రారంభ వేతనం రూ. 117 తో ఆరంభమవుతుంది.

(x) బి. ఇ. (టెలికమ్యూనికేషన్లు) లేక ఎమ్. ఎస్. సి (వైర్ లెస్) డిగ్రీలు కలవారు రేడియో సూపర్ వైజర్లుగా నియమింపబడితే రూ. 120-250 గ్రేడులో రూ. 150 ప్రారంభ వేతనం పొందుతారు.

(xi) పోలీసు శాఖలో అక్కౌంటెంట్లు కొత్త గ్రేడు రూ. 90-180 లో రూ. 110 ప్రారంభజీతం పొందుతారు.

సర్వీసు ఇంక్రిమెంట్లు.

5 సంవత్సరాల కాలం మించిపని చేసినవారికి కొత్త స్కేలులో ఒక యింక్రి మెంటును, 10 సంవత్స రాల కాలం మించి పని చేసిన వారికి రెండు యింక్రి మెంట్లను యివ్వాలని వేతనాల సంఘం సిఫార్సుచేసింది దీనిని పునః పరిశీలించిన మీదట ప్రభుత్వం 5 సంవత్స రాల వరకూ పని చేసినవారికి ప్రస్తుతపు గ్రేడులో ఒక యింక్రిమెంటును, 5-10 సంవత్సరాలు పని చేసిన వారికి **రెండు** యింక్రిమెంట్లను, 10 సంవత్సరాల కంటె యెక్కువ పని చేసిన వారికి **మూడు** యింక్రి మెంట్లను యివ్వాలని నిర్ణయించింది. అయితే **అందుకు** ఒక వుద్యోగి **1-11-58 నాటికి** లేక కొత్త స్కేళ్లను యెన్నుకున్న పక్షంలో కొత్త స్కేలులో అతడు ప్రవేశించే నాటికి యేదో ఒక గ్రేడులో మొత్తం కనీసం **రెండు సంవత్సరాలు** పనిచేసివుండాలి.

ఇలా లెఖ్ఖకట్టిన యింక్రిమెంట్ల వల్ల మొత్తం జీతం కొత్త స్కేలు గరిష్ఠపరిమితిని దాటినట్లయితే ఆ రెండిటి మధ్యగల తేడా వ్యక్తిగత వేతనంగా పరి గణించబడుతుంది. పాతస్కేలులో తరువాత వచ్చే యింక్రిమెంటును పొందిన వారిక్కి అలా పొందిన తేదీ నుంచి ఎఫ్. ఆర్. 23 వల్ల కలిగే లాభం కొత్తగ్రేడు లో అనుమతించ బడుతుంది.

గడువు

పాత, కొత్త స్కేళ్లలో యిష్టంవచ్చిన దానిని యెన్నుకొనటానికి వుద్యోగులకు స్వేచ్ఛవుంది. ఏ విషయాన్ని వారు **రెండునెలల్లో.** అనగా 31-8-59 నాటికి తేల్చుకోవచ్చు. ఈస్కేలు యెన్నిక సౌకర్యం తాత్కాలిక వుద్యోగులు, క్రింది వుద్యోగాలకి పంప బడిన ప్రొబేషనర్లతో సహా అన్ని తరగతుల వుద్యోగుల కి వుంటుంది.

ప్రస్తుతపు స్కేళ్లను యెన్నుకొన్న వారికి ప్రస్తుతపు రేట్ల ప్రకారం యింటి అద్దె భత్యం, కరువు భత్యం, అందుకు మంజూరు వున్నట్లయితే యధా ప్రకారం యివ్వబడతాయి.


కొత్త స్కేళ్లు, భత్యాలు, స్కేలును యెన్ను కొనే సౌకర్యం, పేన నిర్ణయాలు ఎయిడెడ్ పాఠశాల లు, జిల్లా బోర్డులు నిర్వహించే పాఠశాలల వుపాధ్యా యులకు కూడా వర్తిస్తాయి. కాని స్థానిక సంస్థలలో పని చేసే యితర రకాల వుద్యోగులకు వర్తించవు ఎందువల్ల నంటేవారి విషయం విడిగా పరిశీలించ బడుతున్నది ఇవి వర్కు ఛార్జ్డు సంస్థలు, అత్యవసర ఖర్చులకు ఛార్జిచేయబడే సంస్థలకూ కూడా వర్తించవు. కొత్త స్కేళ్లు 1-11-58 నుంచి అమలులోనికివ స్తాయి

ఈ మార్పులవల్ల ప్రభుత్వానికి యేటా దగ్గరగా **ఒకకోటి రూపాయలు**ఖర్చుకాగలవని భావించబడుతున్నది. వేతనాల సంఘం సిఫార్సులవల్ల యిదివరకే మొదట రూ 2.65 కోట్లతో ఆరంభమయి చివరకు 'రూ. 4.50 కోట్లు ఖర్చుకాగలవని అంచనా వేయబడింది ఇప్పటి మార్పుల వల్ల యిదికాక మరొక కోటి అదనంగా ఖర్చుకాగలవన్న మాట.

ప్రభుత్వ ప్రస్తుత నిర్ణయాలవల్ల కలిగిన హెచ్చు దలకు వుదాహరణగా దిగువ వుగంతాలను పేర్కొనవచ్చు.

రెండు సంవత్సరాలకంటే కొంచెం యెక్కువ కాలంపని చేసిన బంట్రోతు మొత్తంజీతం నగరంలో నెలకు రూ. 54 నుంచి రూ. 61 కి కొన్ని యితర పట్ట ణాలలో రూ. 48 నించి 57 కి పెరుగుతుంది. అలాగే రెండు సంవత్సరాలకు మించిన సర్వీసు గల లోయర్ డివిజన్ గుమస్తా జీతం నెలకు రూ. 92 నుంచి 98కి, రూ. 86 నుంచి 90 కి హెచ్చుతుంది లో. డి. గు. నియమితులయిన పట్ట భద్రులకు అదనంగా రూ 5 నుంచి 10 వరకూ దొరుకుతాయి. అప్పర్ డివిజన్ గుమాస్తాల విషయంలో యీ హెచ్చుదల వివ రాలుయివి: సెక్రటేరియట్‌లో నెలకు రూ. 139 నుంచి 156; డైరెక్టరు కార్యాల యాలలో రూ 125 నుంచి 138, జిల్లా కార్యాలయలలో రూ 119 నుంచి 138. 5 సంవత్సరాలకు మించిన సర్వీసుగల వారికి యీ హెచ్చుదల యింకాయెక్కువ

నాన్ గెజిటెడ్ వుద్యోగులకు, తదితర ప్రభుత్వోద్యోగులకు వేతనాల సంఘం నియామకానికి పూర్వమే యిచ్చిన అనేక హెచ్చుదలలకు తోడు ప్రస్తుతపు హెచ్చుదల యివ్వబడినదని ప్రభుత్వం మరొక మారు చెబుతున్నది వేతనాల సంఘం సిఫార్సుల వల్లనే ప్రభుత్వానికి యేటా రూ. 2.5 కోట్లకి మించి ఖర్చు అవుతుంది. కాబట్టి ప్రస్తుతపు వుత్తర్వులు సంతృప్తితో స్వీకరించ బడతాయని ప్రభుత్వం ఆశిస్తున్నది.



మంత్రివర్గ నిర్ణయాలు

రాష్ట్ర మంత్రి వర్గం 8.6 59 న సమావేశమయి వైద్య కళాశాలలు, తదితర విద్యా సంస్థలలో ప్రవేశాలపై ప్రాంత్రీయ సంఘంచేసిన సిఫార్సులను చర్చించి తెలంగాణా ప్రాంతంలో వైద్య విద్యార్థులకు ఇంటర్వ్యూలు యేమీ వుండ నవసరం లేదని నిశ్చయించారు

చీఫ్ ఇంజనీరు (భవనాలు), భారతీయ వైద్యవిధానాల ప్రత్యేకాధికారి కార్యాలయాలకు సంబంధించి ఆర్థిక పరిశీలన సంఘం చేసిన సిఫార్సులను ఆమోదించారు చీఫ్ ఇంజనీరు కార్యాలయంలో యించుమించు లక్ష రూపాయలు, భారతీయ వైద్యవిధానాల శాఖలో రూ. 25,000 పొదుపు కాగలవు. కొందరు వుద్యోగులు తగ్గించబడతారు, కాని వారు యితర శాఖలలో నియమించ బడతారు.



మాతృభూమి

(జాతీయత, మాతృదేశాభిమానము ముదలగు భావములు అధునాతన యుగానికి చెందినవని కొందరి మతము. కాని మన ప్రాచీన వాఙ్మయము పరీక్షిస్తే, యీ అభిప్రాయము సరికాదని అనిపిస్తుంది. తాను పుట్టిన జీవగడ్డను సాక్షాత్తూ దైవస్వరూపముగాఎంచి, స్తుతించి, ఆరాధించి తన మాతృ దేశాభిమానము చాటు కొన్న మహాకవు లెందరో ఉన్నారు. ఆంధ్రి సారస్వతములో ప్రాచీనాంధ్ర దేశముగురించి కమనీయ మగు పద్యము లెన్నియో ఉన్నవి. వాటిని పఠితల దృష్టికి తేవడమే యీ శీర్షిక ఉద్దేశము.

అట్టి ముఖ్య పద్యములను పఠితలు ఏరి, ఆంధ్ర ప్రదేశ్ సంపాదకునకు పంపిన వాటిని యీ శీర్షిక క్రింద ప్రచురించగలము.

ప్రిథమంగా యీ శీర్షిక క్రింద శ్రీనాథ మహాకవి రచించిన కాశీ ఖండము నుండి ఒక పద్యమును పొందు పరచు చున్నాము. దీనిని శ్రీ బి. కె. రావుగారు పంపి యున్నారు.)

"పంకజాక్షు ధరము, వీరభద్ర గిరియు,
నాంధ్ర భూమికి వక్షోరుహ ద్వయంబు,
భువనచక్షుః కరండమంభోరుహాక్షి,
గౌతమీ గంగ ముత్యాల కంఠమాల".



నాటకంలో నాటకం

రచన-పొట్లూరి.

(రంగాలంకరణ :- ఒక టేబుల్, మూడు కుర్చీలు వున్న ఒక వేదిక. టేబుల్ మీద కొన్ని పుస్తకాలు, ఒక కాగితాల కట్ట ఉంటాయి. తెర లేస్తుంది.

కవి వేదిక మీద కుర్చీలో కూర్చుని వ్రాస్తుంటాడు - ఏకాగ్రతతో ఆగుతాడు. ఆలోచనకుపక్రమిస్తాడు. భావంకోసం—ఆలోచనల్లో తారాడుతుంటాడు.

మనిషి చక్కగా అలంకరించుకొని గ్లాస్కో పంచె, లాల్చీ ధరించి ఉంటాడు. జుత్తుమాత్రం చిందరవందరగావుండి ముఖం మీదకువాలి ఉండటంవల్ల మనిషి మంచి తీవ్రవాదా అన్నట్లు చూపరులకు అనిపిస్తుంటాడు. ఆలోచనల్లో మధ్య మధ్య నవ్వుకుంటాడు.

నాటకం కంపెనీ మేనేజరు సాహసాల సాంబయ్య ప్రవేశిస్తాడు. యువకుడే. మనిషి అందంగానే ఉంటాడు. కొంచెం పొట్టి.)

సా. సాంబయ్య :- లేడీస్ అండ్ జెంటిల్ మెన్. మీరంతా నిశ్శబ్దంగా ఉండాలి. ఇలా అల్లరి చేయకూడదు. ఈ రాత్రికి మేము ప్రదర్శించబోయే నాటకం—నిజం చెప్పాలంటే నాటకం కాదు. నేను సహకార పరపతి సంఘానికీ, కోపరేటివ్ రూరల్ బ్యాంకుకు ప్రెసిడెంటును. సాహసాల సాంబయ్యను, అంతేకాదు. ఈ నాటక కంపెనీకుకూడా మేనేజర్ను. ఒక రచయితగార్ని ఒక చక్కని నాటకం వ్రాయమని అడిగాను ఆయన వ్రాయ లేదు. కాని ఒక **Idea** ఇచ్చారు. ఆ **Idea** నే **Improve** చేసి వ్రాసు కోమన్నారు. కాని నేనెవర్నో మీకు తెలుసుగా నేను రచయితను కాదు. అందువల్ల నేను **Idea** ను—ఇదిగో (చూపిస్తూ) ఈ కవిగార్కి ఇచ్చాను బహుశా దాన్నుంచి నాటకం వ్రాయ డానికే కాబోలు ఆలోచనలకోసం వెతుక్కుంటూ **Brain waves** దొరక్క తన్నుకుంటున్నారల్లేవుంది.

కవిగార్ని ఇక్కడ కూర్చోబెట్టి నాటకం వ్రాయించడ మేమిటి ? ఇంతకన్న అనువైన **Place** ఏదీ దొరకలేదా అని మీరు నన్ను—ప్రశ్నించ వచ్చు. కాని ఒక్కటాలోచించండి. నేనా యీ మీటింగు హడావిడిలోనున్నా. వారినెక్కడో కూర్చోబెట్టి నాటకం వ్రాయండి అని వచ్చేశామా, ఏ కాఫీకనో బయలుదేరి తూనీగలా తుర్రుమని పోతారు. మళ్లీ తుపాకిదెబ్బకైనా దొరకరు. కనుక ఎలాగైనా నాటకం మాపిటికి ఆడించాలనే పట్టుదలతో నేను న్నాను. కనుక మీరందరూ ఆనక నాటకం చూడాలనే అభిలాష నిజంగా మీకుంటే—నిశ్శబ్దంగా కూర్చుని, కవిగారు నాటకం పూర్తి చేసేందుకు దోహదమివ్వండి

వారిని మీకు పరిచయము చేస్తాను. వారి పేరు శ్రీ కవికుల కవిత శ్రీ గారు. వారి పూర్తిపేరు కవిశేఖర, కవిసామ్రాట్, కవిసార్వభౌమ, కవితావసంత, కవి భూషణ ఇంకా సారీ నాకివన్నీగుర్తురావడం లేదు ....మున్నగు అనేక బిరుదాంకితులైన శ్రీ శ్రీ శ్రీ కవికుల కవిత శ్రీగారు

కవి :- (పోజిస్తూ) (ప్రేక్షకులకు నమస్కరిస్తాడు)
(కరతాళ ధ్వనులు)

చాలా పెద్ద పేరు, క్లుప్తంగా కవిత శ్రీ గారనే పిలుస్తుంటాము. వారు రచయిత

కవి :— ఏమండోయ్ (సాంబయ్యతో) గోడమీద ఏనుగు బొమ్మగీసి క్రింద ఏనుగు అని వ్రాయక్కర్లేదండీ ....

సాంబయ్య :- అంటే ?

కవి - బొమ్మ చూడటంతోనే—చిన్న పెద్ద అందరికీ అది ఏనుగని — Clear గా తెలిసిపోతుంది ఇంకా దాన్ని ఏనుగని చెప్పడం ప్రజలకున్న జ్ఞానాన్ని తెలుసుకోని అసమర్థులం అన్న—మన అసమర్థత—లోకానికి వెల్లడౌతుంది

సాం :- (ఆలోచించి) ఓ ....అవును...... well said కవిత శ్రీ గారు కొంచెం త్వరగా కానీయండి.........మీరలా కూర్చుంటే కాదు మా పటికి డ్రామా వేసెయ్యాలి.

కవి :- (కోపంగా) ఇదిగో......మీరు నన్ను Disturb చేస్తున్నారు. ప్రజల్ని ఫూల్సు చేస్తున్నారు సాహసాల సాంబయ్య అన్నందుకు పేరుకు తగ్గట్టు చేస్తున్నారు.

సాం :- ఏం ?

కవి :- ఏమా? ఇప్పుడు నేను వ్రాయాలి. అదియాక్టర్స్ చదవాలి రిహార్సల్సు ఎప్పుడు ? లేడీ ఆర్టిస్టు కావాలి ? మాపటికి నాటకం ఆడెయ్యాలంటున్నారు.

సాం :- కవిత శ్రీ చూశారూ......మీ కవులకుండే తిక్కే ఇది. నేనివ్వాళటి వాళ్లనుకాను. నాటకాల్లో పుట్టాను. నాటకాల్లో పెరిగాను. నాటకాల్లో బ్రతుకుతున్నాను. ఇవ్వాళిదేం కొత్తకాదు. మీరు వ్రాసెయ్యండి. మీకు కావలసింది డబ్బు. ఇస్తాను పసందుగా తయారు చెయ్యండి ఇంకో పది రూపాయలెక్కువే ఇస్తాను. మాపటికి నాటకంఆడిస్తానో లేదో ఆడించటంలో ఇలా... ......అలా......కాదు......... బాగా రక్తి కట్టించి—ఆడియన్సుచేత సెబాష్ అనిపించి-అందరూ దంగైపోయి-ఒక్కొక్కరికి Prizes కూడా ప్రజెంటు చేసేలా చేస్తాను.

కవి - (ఆశ్చర్యంగా) ఆ ! ...నిజంగానా ?

సాం :- ఆ ! చూస్తారుగా......

కవి :- ఎట్లా .... ?

సాం :- సాహసాల సాంబయ్య అంటే మరేంటనుకున్నారు ? కర్టెన్ వెనుక మన Prompter వుంటాడు చూశారూవాడు Healthyగా ఉంటే సరి మననాటకమే healthyగా ఉంటుంది.

కవి నాటకం.........ఇంత హడావిడిగా వ్రాయమంటే.

సాం :- కొంచెం నిదానించే, ఆలోచించి మరీ వ్రాయండి. చూడండి ఒక గంటలో వ్రాసెయ్యండి...మరేం ఫర్వాలేదు. ఏదో వ్రాయమన్నారని......... అయిదు నిముషాల్లో తెలుపును నలుపు చేస్తూ గీకి అవతల పారెయ్యక..........తాపీగానే.... వ్రాయండి . ....ఆ...చూడండి Second Five year plan ను గురించి వ్రాయండి. అది ముఖ్యం........

కవి :- ఏం ముఖ్యమో ? మీరు మాటలు చెప్పినంత తేలిగ్గాదు..... ..

సాం :- అవునండి........ తేలిగ్గాదు గనుకనే మేము వ్రాయలేక వ్రాయ గలవారు మీరున్నారని .. వచ్చి అడిగాం...... వ్రాయించు కుంటున్నాం ......Second Five year plan మాత్రం మరచిపోకండి. That is more important .. కొద్దో గొప్పో...... వుడతా భక్తన్నట్లు

దాన్నిగురించి ప్రజలకు తెలిసేట్టు చెప్పకలిగితే దేశ సేవలో మనపాత్ర మనం నిర్వహించిన వాళ్ల మవుతాం........

కవి :- సరే...... మీరిక దయచెయ్యండి. నేనిది పూర్తిచేసే వరకూ మీరు రాకండి.

(ఆలోచనలో మునిగిపోతాడు)

సాం :-చెట్టియార్ గారొచ్చే టైమయింది వారు చిత్ర పటావిష్కరణ చెయ్యాలి, ఉపన్యాసాలు ఉన్నాయి ఈ లోపుగానే మీరు పూర్తి చెయ్యాలి

కవి :-(ఆలోచనల్లో మునిగిపోతూ) ఎట్లాగండీ .... నాటకం వ్రాయటమంటే ఆషామాషీ అనుకున్నారా ?

సాం :- నేనొస్తాను...... కొంచెం కాఫీపంపించనా .. .... వేడివేడి కాఫీ......

కవి :- ఆ !!

సాం :- (లోపలకు వెళ్లిపోతాడు.)

కవి (ఆలోచనల్లో మునిగిపోతుంటాడు)

కాఫీ హోటలు యజమాని శంకరం కాఫీ తెస్తాడు కవి అతన్ని చూడడు

శంకర్ :- సార్ ......

కవి :-(చూడకుండానే) ఏమిటోయ్ వెధవ Disturbance మీరున్నూ .... మంచిమూడ్ పాడుచేశావ్ ......

శం - కాఫీ సార్.

కవి :- ఓ (ప్రాణం లేచివచ్చినట్లు ఫీలయి) Thanks

శంకరం :- నాకెందుకు సార్ ... మేనేజరుగారు పంపిచారు వారికి ఖాతా ఉందండి

కవి :-(తాగుతూనే) నీకూకాదు, ఆయనకూకాదు, కాఫీకోయ్ నా Thanks(రెండు గుటకలుత్రాగి)ఓ .. . wonderful బాగుంది ... ఏమోయ్ --- మేనేజరుగారు చెప్పారని యిలా చేశావుగాని --- ఇన్నిసార్లు వస్తున్నాను --- నీహోటల్ కు ఎప్పుడైనా --- నీజన్మలో -- ఒక్కసారైనా ......ఇలాంటి కాఫీ ఇచ్చావా ? పొరపాటునైనా......

శం :- అదేమిటి సార్ ....అలా అంటారు...... కాఫీకిమీరిచ్చినా...ఎవరిచ్చినాఔదే. ఒక రెక్కువా ఒకరు తక్కువా యిస్తారాఅండీ .. ఒకరికి ఒక లాగా... ఇంకొకరికి యింకొకలాగా ఇవ్వడానికి?

కవి:- మనిషినిబట్టి మారుస్తుంటారులే ... మీసంగతి ఎవరికి తెలవదు

శం:- అది నిజం కాదనను గానీండీ, ఈ మధ్య ఒక నెలరోజులనుంచీ కాఫీ బాగా చేస్తున్నానండీ. ఇంకా ఇవ్వాళే .. కొంచెం ఇక్కడ మీటింగు లవడంవల్ల కొంచెం నీళ్లు కలపాల్సొచ్చింది రోజూ ఒక బొట్టన్నా .... నీళ్లు కలపడంలేదు.

కవి - నీళ్లు కలపకపోతే ... నువ్వు తింటావ్? మర్నాడే బోర్డు మూసేసి నెత్తిమీద ముసుగు వేసుకొని వెళ్లిపోతావ్ ....

శం :- ఆదికాదండీ బాబుగార్లూ, ఇదివరకంటే పాలు దొరక్క చచ్చేవాళ్లం ఒక శేరు పాలుకొంటె— పదిశేరు నీళ్లు కలిపేవాళ్లం—ఇప్పుడా గొడవేం అక్కర్లేదుకదండీ ....

కవి - ఏం?

శం - ఊళ్లో Milk సొసైటీ పెట్టారు గదండీ.

కవి - పెడ్తే ?

శం - అదేనండీ ... బ్లాకుడిపార్టుమెంట్ వాళ్లు మిల్కు సొసైటీపెట్టిగేదెల్ని మేపుకుంటామన్న వాళ్లకి మూడేసి వందలు నాలుగేసి వందలు అప్పులనిచ్చి

మంచి మంచి గేదెల్ని కొనిపించి యిస్తున్నారండీ.

కవి:- ఎందుకూ?

శం:- ఎందుకేమిటండీ? మీకింకా తెలియదా?

కవి.- ఉహుఁ !

శం·- అప్పులిచ్చి మంచి గేదెల్ని కొనిపిస్తున్నారండీ ఆ అప్పేమో స్వల్పవడ్డీ కట్టుకొని కొన్ని వాయి దాలమీద తీర్చుకోవచ్చండీ. అయితే—ఒక షరతుంది అప్పుతీసుకొని గేదెల్ని కొన్న వాళ్లంతా రోజూ ఒకపూట సొసైటీకొకశేరు పాలు ఇస్తుండాలి. ఆ పాలు మార్కెటు రేటు కన్న అణా బేడా గూడ తక్కువకే ఇస్తున్నా రండీ .... అందువల్ల పాలు కరువు తీరి పోయింది. ఎన్ని కావాలంటే అన్ని దొరుకు తున్నాయండీ అందులోనూ ఒక బొట్టునీళ్లు కలవని పాలు

కవి:- ఆహా! అందుకనా ఇలా తయారుచేసు కొచ్చావ్ ....

శం·- ఇంకేవేవో చేస్తున్నారటండీ .... నాకవన్నీ తెలీవుగాని ఎక్కడో ఫ్యాక్టరీకట్టున్నారట.

కవి:- ఏం ఫ్యాక్టరీ?

శం:- పాలపొడి తయారు చేసేది. పాలబిళ్లలు .... ఇంకేవేవో యీ పాలను సొసైటీలన్నీ — ఆ ఫ్యాక్టరీకి పంపిస్తే అదేమో ... తయారు చేస్తుందటండీ

(కాఫీ తాగిగడం పూర్తయిపోయింది)

కవి·- **Thanks**. నువ్వు కాఫీ తీసుకొచ్చిచ్చావు. నీకాఫీ బాగుందనుకో దానితో పాటు నువ్వొక ఉపకారంచేశావు ...

శం,- ఏమిటి బాబోయ్,

కవి:- కంగారు పడకు నాటకం వ్రాద్దామని ఇందాకట్నుంచి ఐడియా రాకతన్నుకుంటున్నా. నువ్విచ్చిన సమాచారం ఒక మంచి పాయింటు.

శం:- ఏంపాయింటో ... నేను వెళ్తానండి. నేనవ తల బేరంచేసుకోవాలి.

కవి - వెళ్లు ... వెళ్లు .... నేనే నేమిటి అంతతీరిగ్గా కూచుంది నేనిది వ్రాసుకోవద్దూ?

(శంకరం వెళ్లిపోతాడు)

కవి - (క్షణంసేపాలోచించి) (ఏదో వ్రాయడానికి ఉపక్రమిస్తాడు.) (నాలుగు వాక్యాలు వ్రాస్తా డు మళ్లీ ఆలోచనలో మునిగిపోతాడు)

(సాంబయ్య వస్తాడు.)

సాం:- (వేదిక ఎడంప్రక్కనే ఆగిపోయి) కవి గారూ .... కాఫీ వచ్చిందా ....

(కవిమాట్లాడడు)

సాం: (దగ్గరకు వస్తాడు) ఏమండీ ... కాఫీవచ్చిందా?

కవి:- **Nonsense** ఏమిటండీ .... వెధవ **Disturbance** మీరున్నూ !

సాం:- విసుక్కోకండీ .... మీ **Inspiration** కు డోసుపడిందో లేదో .... కనుక్కోవటాని కొచ్చానండి.

కవి:- ఓ .... కాఫీ సంగతా .... వచ్చిందండీ ... చాలా **fine** గా ఉంది మళ్లీ ఒక అరగంటకు ...

సాం:- మీరు నాటకం వ్రాయాలేగాని ప్రతి అయిదు నిముషాలకు కావాలన్నా పంపిస్తాను ....

కవి:- **Thanks** ఇదిగో . . మీ పనే చేస్తున్నాను

సాం.- (వెళ్లిపోబోతూ) ... చూడండి మన మంచినీళ్ల చెరువు బాగు చేయించిందీ. పంచాయితీ బోర్డు

లైబ్రరీకి బ్లాకువారు సగండబ్బిచ్చి—దాన్నభి వృద్ధి చేసింది ... (గుర్తుకు తెచ్చుకుంటున్నట్లు ఆలోచించి) ఆ బాలానంద సంఘమనీ .. Children's Park ఇవన్నీ...రీసెంటు Development అన్న దానిలో క్లియర్‌గా Mention చేయండి.

కవి - అవన్నీనా?

సాం - మరి .... పెట్టక పోతే .. ప్రజలకెలా తెలుస్తాయండీ .... అవన్నీ?

కవి - సరే ... ప్రయత్నిస్తాలెండి .. మీరిక ...

సాం - వెళ్తున్నా ... కొంచెం హాస్యంగా .. ఉండేటట్లు వ్రాయండి.

కవి - (కొంచెం కోపంగా—ముఖం చిట్లించుకొని) కలం—Table మీద పెట్టేసి ... ఎలాగో . మీరే ... వ్రాసిచూపించకూడదండీ నేను కాఫీ చేసిస్తాను ....

సాం - చచ్చాం .... కోప్పడకండి ... మీకు మూడ్సు ఎలావస్తే అలా—వ్రాయండి గంటలో అయి పోవాలి ... (వెళ్లిపోతాడు.)

కవి:- (కోపంగానే) మాటలు చెప్పినట్లు కాదు ... హాస్యం ఉండాలట .... లైబ్రరీలు .. బాలా నంద సంఘాలు ... పార్కులు ... రేడియోలు అన్నీ ఉండాలట .. ఊడిగం చేయించుకోటానికి బాగానే—ఉపయోగించుకుంటారు. పొట్టప్పుడు తిన్నామో, తినలేదో, చచ్చామో, బ్రతికేమో పట్టించుకొనేనాథుడొక్కడులేడు.

(Table మీదున్నకలం చేతపట్టుకొని ఒక క్షణం ఆలోచించి తిరిగి వ్రాయడానికి ఉపక్రమిస్తాడు.)

(రెండు క్షణాలు గడుస్తాయి)

(వెంకటస్వామి అనే వ్యవసాయదారుడు వస్తాడు. వయస్సు నలభై సంవత్సరములుంటాయి.)

(Stage మీదికొస్తాడు.)

వేంకటస్వామి - బాబూ . ..

కవి - (మాట్లాడడు ఆలోచిస్తుంటాడు)

వెం - బాబూగారూ . సాంబయ్యగారెక్కడ బాబూ? ..

కవి - (ప్రక్కకు తిరిగిచూచి — కోపంతో ముఖం చిట్లించుకుంటాడు)

వెం:- సాంబయ్యగారు ఎక్కడవెళ్లారండీ .... ? నాలుగ్గంటల కల్లా రావోయి అన్నారు. అక్కడకి ఆబైపాయన్ని . తొందరగా కొట్టి య్యివ్వండని ఎంత తొందర పెట్టాననుకున్నారు పాపం . ఆయనా కూచోలేదండీ .. వెళ్లిన వెంటనే ... మొదలు పెట్టారండీ దానిదుంప తెగా .... ఎంత కొట్టినా పేజీలు తినే సిందనుకోండి .. ..

(కవిఅలా రెప్పవాల్చకుండా చూస్తూంటాడు.)

కవి ఏం బాబూ . నీకేమిటొచ్చింది? ఇంతకన్న మంచిటైము నీకేందొరకలా?

వెం· అరగంట అలస్యమైందండి.

కవి·- నీ వుపన్యాసం ... ఆనక తగలెయ్యగాని గాని .... నన్ను వ్రాసుకోనియ్యవయ్యా బాబూ? .. ...

వెం:- అయ్యబాబూ—ఎందుకండి అంతకోపమూ.... రాసుకోండి నేనేం వద్దన్నానా? ఇక్కడుంటాను రమ్మంటే వచ్చాను ఆయనెక్కడ వెళ్లారో? ఒక్కమాటచెప్పి రాసేసుకోండి ... ఎక్కడ వెళ్లారు? ఎప్పుడు వస్తానన్నారు? ....

కవి:- ఎవరు?

వెం.- సాంబయ్య గారు ... నన్నేమన్నా రమ్మన్నారా?

ఇక్కడే ఉండమన్నారా? .. ఏమన్నా చెప్పారా బాబూ? ....

కవి:- ఏం? ఆయనకు నీకన్న ఘనంగా వుపన్యసించే వాడెవడూ దొరకలా? నువ్వేనా బాబూ చెట్టియారువు?

వెం - ఎవరు? శెట్టిగాణ్ణా బలే బాగుందే. నేను పక్కారైతు నండోయ్ ... మొన్న అగవర్న మెంటు పంచిచ్చిన అయిదెకరాల బంజరు బీడునూ—బంగారం చేశాను

కవి - నువ్వు?

వెం - అవునండీ?

కవి.- గారడీ చేశావా?

వెం:- మీకు మమ్ముల్నిచూస్తే అంత ఎగతాళిగా ఉంటుంది. నిజం చెప్పితే మీ రెందుకు నమ్ముతారు? ఆనక బహుమతులు తీసుకునే టప్పుడు మీరే ముక్కుమీద వేలేసుకుంటారు

కవి:- బహుమతులా?

వెం:- అవునండీ .. ఆ బంజరు భూమిని ... మా రాజుగారిదయవల్ల ట్రాక్టరుతో దున్నించి ... ఆమధ్య కొత్తగా పెట్టారు చూడండి ... బ్లాకు ఆఫీసర్లు ... ఆళ్లేమో ఏవో .. కొత్తయిత్తనాలు సప్లయి చేశారు ... ఎరువులుకూడా అరువిప్పించారు ... మంచిదిట్టంగా వేశాన్లెండి ఆటికి తగ్గట్టు .. మా ఆవిడేమో .... పచ్చెరువు పోజేసేది . అదీ . ఇదీ .. కలగా పులగం చేసి వేశాం .... నాట్లుకూడా ... గమ్మత్తుగా అన్నీ ... ఒకే సోటవుకింద .. వేశాం .. చూసుకోండి .... పంటవుందీ. చూసినాళ్లందరికీ కళ్లు కుట్టాయంటే నమ్మండి ....

కవి - (ఆశ్చర్యపోతూచూస్తూ) అంత బాగాపండిందా?

వెం - బాగా అంటారేంటండి . తెగపండేస్తేనూ .... మనజిల్లాలో .... పంటపండించడంలో .. నేనే ఫస్టొచ్చానండి ... ఈ పూట .. ఈ పూట బహుమతులిస్తారట. ...

కవి - ఎంత అదృష్టవంతుడివోయ్. ....

వెం - ఏం బాబూ? బహుమతులు మంచివేనా? ....

కవి:- నాకేం తెలియదోయ్.

వెం:- ఈ సంవత్సరం .. మావోళ్లంతా బ్లాకు ఆఫీసర్లిచ్చే విత్తనాలు—ఎరువులు తీసుకొని—కలిసి కట్టుగా వ్యవసాయం చేద్దామంటున్నారు.... చూడండి బాబూ ...

ఈ కాగితాలు ఒక్కరవ్వ చూసిపెట్టారు? .... అంతేను .. ఇంకేమన్నా రాయాలో?

కవి:- ఏం కాగితాలు! ఎవరిచ్చారు? సాంబయ్యగారిచ్చారా? ఏమన్నా నాటకమా?

వెం - నాటకం? కాదండి. ఈపూట ఆఫీసర్లంతా యిక్కడికొస్తారంటకదండీ?

కవి:- ఆఁ అయితే?

వెం - జిల్లా ఆఫీసరుగారితోచెప్పి—ఒక జాతి ఆంబోతు నిప్పిస్తానన్నారు. ఈ కాగితాలు ఆ ఆఫీసరుగారు—మన ఆఫీసరు గారు—ఒకచోట ఉంటారు అప్పుడు దాఖలు పరుచు. నేను చెప్తాను అన్నారండీ?

కవి - ఎవరు?

వెం:- మనప్రెసిడెంటుగారండీ?

కవి;- ఎవరు? సాంబయ్యగారా?

వెం:- అవునండి.

కవి.- దేనికి ప్రెసిడెంటు?

వెం.- ఆమధ్య మన ఊళ్లో కోఆపరేటివ్ బ్యాంకు పెట్టారుగదండీ . అందరికి .. తనఖామీద

కొద్దిపాటి వడ్డీకి అప్పులిచ్చి—కొన్ని వాయిదాల మీద అప్పుతీర్చుకుంటూ వుండవచ్చుననీ, మేము తలా అయిదేసి వందలూ పుచ్చుకొన్నాం కూడాగదండీ. ...

అది పుచ్చుకోబట్టే. .... ఏపనిచేసినా. .... చేయ గల్గుతున్నాం ....

కవి - (ఆశ్చర్యపోయి) Wonderful. .... నీ రాక నాకు చాలా Help చేసింది. ఇదొకపాయింటుగా వ్రాస్తాను. .... ఇక వెళ్తావా? నేను వ్రాసుకోవాలి. ...

వెం - అయ్యబాబో ... మీకంత కష్టమెందుకులెండి? వెళ్లిపోక ఇక్కడే పాతుకుపోతామనుకున్నారా? మీకంతకోపమైతే ఎలాగండీ మీ సాంబయ్య గారికైతే .... ఎంత శాంతం ... ఎంత శాంతం...

కవి:- నిజమే .... నేనిక వ్రాసుకోవాలి .. వెళ్లరా... Thanks.

వెం:- ఏమిటీ ... ? (కోపమొస్తుంది .... Thanks అన్నపదం అర్థంకాక) ఏమిటన్నావ్? మళ్లీఅను చెప్తాను? .... థాంకా? నీబాబు థాంకు, నీ అమ్మ థాంకు, నీ అన్న థాంకు .... నీ అక్క థాంకు ... కాబోలు .... ఎవణ్ణంటావ్? (కోపంగా దగ్గర దగ్గరకు వెళ్తుంటాడు,)

కవి - (కుర్చీలోనుంచి లేచి) ... ఆ ... ఆ ...అబ్బే ... నేనన్నది ... అదికాదండీ .... మిమ్మల్ని తప్పుగా అనలేదు.

వెం - ఇదిగో .. మొగాడివైతే ... అన్నమాటకు నిల బడు .... అనలేదని తప్పుకుంటావెందుకూ?

కవి - కాదండీ బాబు .... నేనండీ?

వెం:- వ్యవసాయం చేసుకునేవాడంటే మీకంత ఎగ తాళిగావుందే? కాడీ మేడీ పట్టుకొని— ఎండల్లో అరకదున్ని తేనే — మీరిట్లానీడపట్టున కుర్చీలో ఖుషీగా కూచోని .. కాఫీ ఉప్మాలు తాగుతున్నారు.

(అంతలో మళ్లీ సాంబయ్య వస్తాడు)

సాం - ఏమిటి వెంకటస్వామీ? అయనతో మాటలేమిటీ? ఆయన్ను వ్రాయనీ?

వెం:- వ్రాయనీక నేనేం ఆపు చెయ్యడం లేదులెండి ... దాని దుంపతెగా ... మీరెంత చదువు కున్నాళ్లయితేమట్టుకు ... ఇంతఎగతాళా?

సాం:- (కవితో) ఏమన్నారండీ?

వెం:- ఏమిటో థాంకట .... వీళ్లబాబుగారి సొమ్ము నాకేదో పెట్టి పోషించినట్టు.

కవి:- Agriculture కు సంబంధించి—నాకు కొంత Information దొరికింది నేనువ్రాయబోయే నాటకానికి—ఆకృతికి తగినకండ దొరికింది గదా అని సంతోషించి నేనేమో Thanks చెప్పితే ..

వెం:- (కోపంతో) అదిగో మళ్లీ, ఆమాట అంటాడు?

సాం:- వెంకటస్వామీ ... ఏమిటామూర్ఖత్వం? ఏ మన్నదీ అర్థం తెలవకుండా .. ఊరికే తామస పడిపోతావేం?

వెం - నన్ను తిట్టితే ఊరుకుంటానామరి? ... ఆఖరుకు ప్రాణం పోయినా ...

సాం - పెద్దమొగాడివేగాని తగ్గిక .... Thanks అంటే తిట్టాడనుకుంటున్నావ్? ... Thanks అంటే దణ్ణం అని అర్థం

వెం:- అదా అర్థం ... (కవివంకతిరిగి బ్రతిమాలుతున్నట్లు) బాబుగారూ ... (దణ్ణంపెడుతూ) తప్పయిపోయిందండీ .... క్షమించండి ...

కవి:- ఇంకెప్పుడూ యిలా త్వరపడి తూలనాడకు ....

వెం - చిత్తం.....

కవి:- ఇదిగో ఈ ప్రక్కనున్న కాఫీ హోటలుకు వెళ్లి ఒక కాఫీ పంపించమన్నానని చెప్పు.

సాం:- నేను చెప్పాన్లే ... పట్టుకొస్తానన్నాడు ... చూడు వెంకటస్వామీ—ఆఫీసర్లు ఇంకోగంట సేపటికొస్తారు .... రాగానే నాకోసారి కనిపించి గుర్తుచెయ్ ...... మాట్లాడుతాను .. లేకపోతేగుర్తుండదు

వెం - చిత్తం ... ఇవిగోనండి ... మీరు చెప్పినట్లు కాగితాలు దగ్గరుండి మరీకొట్టించుకొచ్చానండి

సాం:- అవసరంలేదు (కవితో) ఎంతవరకూవచ్చింది అసలేమన్నా ప్రారంభించారా?

కవి:- ప్రారంభించాను ఏదోసామెత చెప్తారే ... దేవుడి పెళ్లికి అన్నీవిఘ్నాలే అని ... కూర్చుంది లగాయతూ అడుగడుగునా అవాంతరాలైతే ఎట్లా వ్రాయనూ?

సాం.- ఇంకామిమ్మల్ని ఎవరూ Disturb చెయ్యరు చూడండి ... ఇదిగో యీ పాయింటు కూడా పెట్టండి. ఈ సంగతులెవరికీ తెలియవు. ఈ కర్టెన్సు ఉన్నాయి చూశారూ? ఇవీ, మన Troup కున్న Musical Instruments ఇవన్నీ Block Development వారి తోడ్పాటుతో కొన్నవే. సగం డబ్బు మనం వేసుకుంటే మిగతా సగం వాళ్లిచ్చారు. చూశారా Ten instruments పెట్టాం....

కవి - పోనీలెండి ... ఎన్నోకొన్ని .. నన్నసలు వ్రాయనిచ్చేట్టులేరు

సాం:- ఇక మాట్లాడించంలే ... వ్రాయండి .. రావోయ్ .... వెంకటస్వామీ ...

(వెళ్లబోతుంటారు. శంకరం కాఫీగ్లాసుతో—వస్తాడు.)

సాం:- (శంకరంతో) నేనున్నా లేకపోయినా, కవిగారు కబురంపిస్తే—కాఫీ చక్కగా చేసి తీసుకురా....

శం:- అలాగేనండి.

(సాంబయ్య, వెంకటస్వామిలు వెళ్లబోతారు)

శం:- (సాంబయ్యగారితో) అయ్యా ... చూడండి ... లగారన్ను కోళ్ల ఫరం పెట్టాను కదండీ .... తెగుళ్లువస్తాయేమోనని భయంగాఉందండీ ...

సాం:- కోళ్లకూ ఏవో ఇంజక్షన్సు వచ్చాయటోయ్ ... అందులోయీ మధ్య Modern Medicines జర్మనీనుంచి వచ్చాయట .... ఆ .. జిల్లా వెటర్నరీ డాక్టరుగారుకూడా వస్తున్నారు .... కనుక్కుందాం .. చాలాపనుల్లో ఉంటున్నాను గదూ నాకుగుర్తుంటుందో .. ఉండదో .... అనకగుర్తు చెయ్ ... వస్తానుమరి .. నాకవతల చాలాపనుంది. ....

(కవితో) త్వరగా కానీయండి.

(ఇద్దరూ వెళ్లిపోతారు ... శంకరంకూడా కాఫీ గ్లాసు టేబుల్ మీద పెట్టి వెళ్లిపోతాడు.)

—కవి మళ్లీ కొంతసేపు వ్రాసుకోవడంలో మునిగి పోతాడు కొంచెంసేపటికిగంగాధరం వస్తాడు.—

గంగాధరం:- సార్.

కవి:- చూడడు—వ్రాసుకుంటూనే వుంటాడు—

గంగాధరం:- సార్

కవి:- ప్చ్ ... మళ్లీ ఏముపద్రవమొచ్చిందయా? ప్రక్కకు తిరిగి చూస్తాడు—

గం:- రెండు చేతులూ జోడించి నమస్కరిస్తాడు— వినమ్రతతో—

కవి:- ఏంబాబూ? ఎవరు పంపించారేమిటి?

గం:- రంగనాధంగారు పంపించారండి మీకీ చీటి యివ్వమన్నారు?

—జేబులోనుంచి తీసి యివ్వబోతాడు—

కవి:- రంగనాధంగారా? — అందుకుంటాడు—

గం:- అవునండీ

కవి:- ఏవూరు?

గం:- మల్లడుగు ఏటవతల .. ఏడుకోసులదూరంలో వుంది.

కవి:- ఆవూరు పేరే నేనింతవరకూ వినలేదే?

గం:- మా వూరుకు మెటల్ రోడ్డూ, ఏటికి వంతెన ఆర్డర్ వేయించి పూర్తి చేయించింది మీరేనటగదండీ?

కవి:- వుత్తరం చదువుతాడు—ఏం చదివావునాయనా?

గం:- బి. ఏ అండీ.

కవి:- బి. ఏ. చదివికూడా ఉద్యోగం కోసం, ఒకరి ప్రాపుకోసం నిరీక్షిస్తున్నావా?

గం:- ఏం చెయ్యానండి, ప్యాసయి రెండు సంవత్సరాలయిందండి. న్యూసు పేపరులో అడ్వర్టైజ్ చేసిన ప్రతీ పోస్టుకీ అప్లికేషన్ దాఖలు చేస్తున్నా. ఈ అప్లికేషను ఫారాలకూ, పోస్టేజీకి డబ్బు పెట్టుకోలేక తాడుతెగుతోందండీ.

కవి:- నిజమేనయ్యా .. చూడు ... ఈ రోజుల్లో నిరుద్యోగుల సంఖ్య చాలా పెరిగిపోయింది. దేశసంపదను పెంచడానికీ, మీ నిరుద్యోగులకు వుద్యోగవసతి కల్పించడానికీ యీ **Second five year plan** లో భారీ పరిశ్రమల్ని నెలకొల్పుతోంది .. చూడు భిలాయ్ ఉక్కు ఫాక్టరీ ... నాగార్జునసాగర్ ప్రాజక్టు .... సింధ్రి ఎరువుల ఫాక్టరీ వగైరాలన్నీ అలావుంచి అబాపతే. అవి అలా వుంచి ... విద్యుచ్ఛక్తి సరఫరా కోసం ఎన్నోడాముల్ని కట్టోంది పైగా **Small scale Industries** స్థాపించి—ఖాదీ బోర్డనీ, చేతి పరిశ్రమలనీ ఎన్నో పెట్టోంది. వాటికి వేటికైనా దాఖలు చేయలేకపోయావ్

గం - అప్లయి చేశానండి.

కవి:- కాని, ఉద్యోగం దొరకలేదంటావ్ .. చూడు నాయనా .... బి. ఎ చదివావు గదా ... . గవర్నమెంటు మనది .... నీలాంటి నిరుద్యోగుల్లో 18 లక్షల మందిలో 8 లక్షల మందికి ఉద్యోగాలు చూపింది. ఇంకా చూపడానికి ప్రయత్నిస్తూనేవుంది. ఏదో గవర్నమెంటు మీద భారం వేసి—నోరు తెరుచుకు కూర్చోవడం—నీలాంటి **Qualified candidates** చెయ్యగూడదబ్బాయ్........ ...

గం:- ఇంకేం చెయ్యమంటారు? **Private firms** లో కూడా ఖాళీల్లేవు

కవి:- అదికాదు నాయినా .... ఖాళీ లెక్కడా లేవనుకునే మనం స్వతంత్రించిచెయ్యాలి ... బి. ఎ. డిగ్రీ పుచ్చుకున్నవాడవే నువ్విట్లా కాళ్లారజాపు క్కూచుంటే స్కూలు ఫైనల్ ప్యాసు అయినవాళ్లూ, ఇంటర్ మీడియట్ వాళ్లూ .. వాళ్లేం చేయాలి?

గం:- ఏం చేస్తారు? వర్షంకోసం ఎదురుచూచే రాతికింద కప్పల్లాగ కాలం గడపాల్సిందే ... కోపంతో—యీ వెధవ చదువు చదవకపోయినా బాగుండేది..... .. ..

కవి.. మిస్టర్ . ఈ డిగ్రీలతో పాటు—DIL డిగ్రీలు పొందినవాళ్లు దేశంలో కొల్లలుగా తయారవుతున్నారు

గం.. DIL డిగ్రియా?

కవి. **Yes**! అంటే తెలియదుకదూ! **Desperate in Life** అంటే జీవితంపై నిరాశ చెందినవాళ్లు **Suicid** మెరుగను కొనేవాళ్లు

గం:- నిజమే........

కవి:- నీలాంటి వాళ్లను కన్న మాతృభూమి దౌర్భాగ్యం?

గం:- (ఏమన్నట్లు—కవి ముఖంలోకి చూస్తాడు)

కవి:- ఊరికే డిగ్రీలు పొందగానే సరిపోయిందా— .. నువు పుట్టింది ఒక పల్లెటూళ్లో—అవునా?

గం:- అవును.

కవి:- మీవూళ్లో .. యువకుల్ని చేరదీయ్ .. అక్క డ ఏ మైనా స్వయం కృషితో చిన్న పరిశ్రమల్ని అభివృద్ధిచేయడానికి కృషిచెయ్యి యువకుల్లో చైతన్యం కలగ చేసి — పరిశ్రమల్ని స్థాపించే అవకాశం Create చెయ్యకలిగితే....నిన్ను నువ్వారక్షించుకున్న వాడవవుతావు—స్వతంత్ర జీవనం చెయ్యగల్గుతావు పైగా దేశానికి ఎంతో మహోపకారం చేసినవాడవవుతావు

గం:- ఎల్లాగండీ?

కవి:- ఆ సంగతి—అంటే ఆ పరిశ్రమల సంగతి—పరి శ్రమలశాఖ కార్యదర్శికి Director కు తెలియ పరిస్తే,—మీకన్నివిధాలా వాళ్లనుంచి సహాయ సహకారాలు లభిస్తాయి.

గం - (రెండుక్షణాలు మౌనంగావుండి)—రంగనాధం గారు మిమల్ని కలుసుకోమన్నారండి ఆఫీసరు గారితో ఎవరితోనో మాట్లాడుతానన్నారటండి.

కవి - నేనా? నాకసలు ఆఫీసర్లతో పరిచయమేలేందే నేనేం మాట్లాడుతాను?

గం:- చేతులు నలుపుకుంటూ—సార్ .... మీరు గట్టిగా యిప్పిస్తారని పంపారండి

కవి:- నేనిప్పించడంఏమిటయా? నాకు రికమెండేషను లెటరేమిటి? .... లోకంలో నేనసలు — వున్నానని ...... ఎవరికైనా తెలుసునా అని?

గం.- అదేంటండి. మా ప్రాంతంలోకూడా ... మీ పేరు చెపితే జనం చేతులెత్తి దణ్ణాలు పెడుతుంటారు.

కవి:- —ఆశ్చర్యపోతూ— నాకా?

గం - సాహసాల సాంబయ్యగారంటే చాలు .. ప్రా ణాలు విడిచేస్తారు.

కవి:- —అశ్చర్యపోతూ— ఏమిటి? ... ఈ వుత్తరం సాంబయ్య గారిదా?

గం:- మీరు సాంబయ్య గారు కాదా?

కవి - కాదు మిస్టర్ ...నేను — నామం బొట్టూ లేని అనామక కవిని

గం - కొంచెంపౌరుషం తెచ్చుకుని —What Sir.... ఇతరులకు వ్రాసిన వుత్తరాలు చూడడం ఎంత కాలంనుంచి అలవాటు చేసుకున్నారు?

కవి· మిస్టర్ ... ఈ వుత్తరం నాదన్నావుగాని ... సాంబయ్యగారి దన్నావా ... పోనీ .. పైన అడ్రస్సన్నా చూడమన్నావా? ... .. ఛ.......ఛ.... చేతికిచ్చింది, నాదో కాదో చూసేపాటి తీరిగ్గా కూచున్నా మనుకున్నావా? నీలా నిరుద్యోగులమై గోళ్లు గిల్లుకుంటూ కూచున్నా మనుకున్నావా? యింకెప్పుడూ యిలావప్పులో కాలెయ్యకు ఎందుకు యీ డిగ్రీలు ? బంగారం వంటి నా .... టైమంతా పాడుచేశావు కదయ్యా?

గం - సార్ ... మీరే అనుకున్నాను సార్ ..Excuse me –దగ్గరకు వెళ్లి Letter యివ్వమని చెయ్యి చాపుతాడు—

కవి:- (లెటర్ యిస్తాడు—) ఛ....ఛ .. సరేలే.. ఆ— ఆలోచించి —నువ్వు నాకొక వుపకారం చేశావయ్యా?

గం:- వెళ్లబోతు—ఆగి—నేనా.

కవి:- అవును—చూడు. హడావిడిగా పనులు చేసు కోవాలని తాపత్రయ పడుతూవుండే సమయం లోనీలాంటి అమాయకులు–యిదిగో... యీ రిక మండేషన్లు తీసికొచ్చి, బంగారం వంటిటైము కాస్తా ఎలా వృధా చేస్తున్నారో ... ఆ పాయింటూ — నానాటకంలో పెట్టుకుంటాను

గం:- దీనంగా–Excuse me సార్.

కవి:- జాలిదలుస్తున్నట్లు–My Dear poor fellow కంగారు పడకయా ... .. Second five year plan గురించి నేనొక నాటకం వ్రాస్తున్నాతే దానిలో Block develop-

ment ఆఫీసర్లు సరిగా పనిచేయడం లేదనే [illegible]టుంది అది నిరాధారంకాదనీ .. దానికి కారణం .. యిదిగో .. యిలాంటి బడాబడా మనుష్యుల రికమండేషన్సు—నీలాంటి అమాయకుల అనాలోచిత ప్రవర్తనా ... ఇవన్నీ కారణాలేబాబూ ..ఇవన్నీ ఎవరికి తెలుస్తాయి? ఏం? మంచి పాయింటంటావా కాదంటావా?

గం - అవును సార్ .. వస్తానండి సాంబయ్యాగారెంత సేపటికి వస్తారు సార్

కవి - ఇదిగో . మళ్లీ — టైమ్ **Waste** చేద్దామనే చూడు మిస్టర్ .. ఆ ప్రక్కన .. కర్ఫ్యూ కర్రి విలాస్ లేదు .. ఒక కాఫీ — నేను పంపించ మన్నానని చెప్పు........

—గంగా ధరం వెళ్లిపోతాడు—

—కవి వ్రాతలో మునిగి పోతాడు—

రెండు మూడు క్షణాల తదనంతరం—కలం— కాగితాల మీద పెట్టేసి ఏదో ఆలోచనలో మునిగి పోతాడు ఆలోచనల్లో — స్వర్గసీమల్లో విహరిస్తున్న ఆనందాన్ననుభవిస్తూన్నట్లు — కళ్లు మూసుకొని— ఆనందంలో లీనమై పోతాడు ఆ పొంగులో—వొళ్లు తెలియక—ఏదో ప్రేమతత్వం వల్లించేస్తుంటాడు

ప్రేయసీ ... నీపై నా మనస్సు పరిపరివిధాల పోతుంది నా సమక్షంలో నువ్వు లేకుంటే ఒక్క క్షణం కూడ జీవించలేను నాహృదయం నీ క ర్పి త మై పోయింది నా ప్రణయ దీపికవి. నా మనో సామ్రాజ్ఞివి. నీ చల్లని చూపు నాపై అమృతవర్షం కురిపిస్తే ... నా కదే ధన్యత. రా . దరికి... . రా..... నాహృద య కవాటాలు తెరిచేవున్నాయి ... రా .....నీకై క్షణమొక యుగంగా తపిస్తున్నా. ఏమంటావు? .....ఓ .....— ఆశ్చర్యంగా —. .. వచ్చావా.. వచ్చావా నారాణీ ..... నాహృదయ మంజూష మంజీరమా ....

— అంతలో — మంజుల — **stage** మీదకు వస్తుంది. చేతిలో దారపు వుండ — అ ల్లికసూది వుంటాయి. అల్లిక అల్లుతూ వుంటుంది.

అతడు కళ్లుమూసుకొని కవి తీస్తున్న—మాటల్ని ఆలకిస్తూ వుంటుంది.

ప్రేమకు వుండవలసిన క్వాలిఫికేషన్—ఆస్తిపాస్తులు కాదు. —కులగోత్రాలుకాదు. —మరేమిటంటూరు లోకులు ... నాసమాధానమేమిటో తెలుసా .. మనస్సుల్ని దోచుకోవడం .. అంటే తెలియదు లోకులకు .. మనసుల్ని ముడి వేసుకోవడం అంటే కూడ తెలియదులే ప్రాపంచిక పరిధుల్ని దాటిపోయి — మహత్తరమైన అవధుల్లేని స్వర్గసౌఖ్యాల్ని ఆత్మా ను రా గా లాపనతో సుమధుర సుధాసోనల్ని జాలువారించే హృదయవిపంచిప ప్రేమ ... ఓరాణి .. నాహృదయరాణి ..సాగుండెలు చీల్చి చూపిస్తాను. . చూడు ..... నాప్రేమ అజరామరమైనది- .... రా ..... నీకోసం నిరీక్షిస్తున్నా.. నీదర్శనభాగ్యంకొరకై క్షణమొకయుగంగా—ఘడియలు లెక్కబెడుతూ కాలాన్ని బరువుగా దొర్లిసు న్నా..

— మంజుల — నవ్వు ఆపుకోలేక —ఫక్కున — నవ్వేస్తుంది—

కవి - ఓ ... వచ్చావా, ధన్యుణ్ణి — కళ్లుతెరుస్తాడు — మంజులను చూచి ఆ (ఆమె ఎవ రోకూడా గుర్తించలేని పరవశంలో) నీ రాక కోసమే కళ్లు కాయలు కాచేటట్లు నిరీక్షణలతో విసిగి వేసారుతున్నా .... వచ్చావా......రా?

మంజుల:- —నవ్వుతూనే— ఏమిటండోయ్ అన్నయ్యగారూ! .... ఏదో కల గంటున్నట్టున్నా రే?

కవి:- — తేరుకుంటాడు — .. ఆ.....—కంగారుగా

మం:- నాటకం వ్రాయడం పూర్తయిందా అన్నయ్యగారూ?

కవి:- —నీళ్లు కారిపోయినట్లు నిరుత్సాహంతో — .. అ..... న్న....య్యా....గా.. . రూ....?

మం:- ఈ పాటికి అయిపోయివుంటుందన్నారు మా బాబాయిగారు

కవి:- ఎవరమ్మా మీ బాబాయి?

మం - మా బాబాయి నెరగక పోవడమేమిటండీ? ... సాహసాల సాంబయ్యా గారనీ... .✓

కవి - ఓ...సాంబయ్యా గారేనా ...ఆయన కేమమ్మా... ఎందుకైనా సాహసిస్తాడు? యిదిగో ఇప్పుడు నాచేత నాటకం వ్రాయిస్తున్నారు. ఇంకో అర గంటలోనో గంటలోనో నాటకం ఆడించేస్తారు. ఒక్క నాచేత ఏమిటిలేమ్మా ... మీ బాబాయి లాంటివాళ్లు... ఎవరిచేతైనా అతి సునాయాసం గా నాటకాలాడించేస్తారు పేరే ... సాహసాల సాంబయ్య ... కాని .... చూడమ్మా ... నాట కం వ్రాయడం అంటే గారడీ కాదమ్మా ...

మం:- ఆ ! మీ కవులంతా యింతేలెద్దురూ. మేము పనంతా పూర్తిచేసుకొని అనుకున్న టైముకు ముందే వచ్చెయ్యాలా?

కవి:- అవును.... మీకే యింటిదగ్గర ఏముసలమ్మో ... ఏచెల్లాయో వుంటే వుండి వుంటారు. వాళ్లను చేసుకోమని ... చక్కగా సింగారించుకొని మరీ వచ్చావు.

మం:- ఏదో ఒకటి అనాలిగా .... ప్రతివాొళ్లు తమ అసమర్థతను కప్పుకోడానికి ఎదటి వాళ్లను అస మర్థులని ఆరోపిస్తుంటారు, ఇదొక **upto-date fashion** అయిపోయింది.

కవి:- ఏదమ్మా? ఇంటిదగ్గరపని ఎగ్గొట్టి—బజారులో పరపురుషులతో మాటలతో మాటల్లో పోటీ పడటంకదూ?

మం:-(కొంచెం పౌరుషం తెచ్చుకుని) ఏమండోయ్, కవిగారూ .. నేనింటిదగ్గర వంట పూర్తిచేసు కున్నాను మహిళా సభ మీటింగుకు హాజర య్యాను ఒక అరగంటలో—రెండు జాకెట్లు కుట్టాను.

కవి-' ఆ, ఆ, అన్నీనిజమే?

మం:- అలాడబాయించకండి వూరికే.

కవి.- అవునమ్మా .. నువ్విక్కడ్నుంచి అయిదు గంట లకు బయలుదేరి వెళ్ళావు ఇప్పుడు ఏడో ఏడున్నరో అవుతోంది నువ్వు యింటికి వెళ్లిం దెప్పుడూ? వంటచేసిందెప్పుడూ? జాకెట్లు కుట్టిందెప్పుడూ? మహిళాసంఘ సమావేశానికి హాజరైందెప్పుడూ? ... ఎవరైనా నమ్మాలా? చూడమ్మా ... అబద్ధాలుచెబితే చెప్పావుగాని ఇలాకాదు .... నలుగురు నమ్మేటట్లు చెప్పడం నేర్చుకో.

మం:- అలా అబద్ధాల్ని నిజాలుగా, నిజాల్ని అబద్ధాలుగా తారుమారుచేసి, తారు పూసినట్లు రంగులు పూసి ప్రజల్ని మభ్యపరచేది మీరు. ఒకరిని మోసం చెయ్యాల్సినంత అగత్యం మాకేం పట్టలేదు ... తెలుసా?

కవి:- వ్యంగ్యంగా—అవునమ్మా .. అదేతెలుస్తోందిగా.

మం:- ఏమండోయ్ ... నేనిక్కడి నుంచి అయిదింటికి బయలు దేరానా? పది నిముషాల్లో యింటికిచేరు కున్నాను గబగబ బియ్యం కడిగి స్టవ్ మీద పెట్టాను పిడకలు కావాలనీ, పొయ్యి వెలి గించాలనీ, మంటవుండాలనీ బాధుంటేగా?

కవి:- ఏమీ అక్కర్లేకుండానే అన్నం వుడికించేశావా?

మం:- ఎలక్ట్రిసిటీ పెట్టించాంగదండీ ... ఎలక్ట్రిక్ స్టవ్ మీద వంట చేశాను.

కవి:- అదా ... అవును ... అన్నట్లు కొత్తగా యీ ఐశ్వర్యం వచ్చిపడ్డది కాబోలు...

మం:: ఎంత అయిదు నిముషాల్లో అన్నం వుడికింది. అన్నంవుడుకుతూండగానే కూరకు సంబంధించిన అయిటమ్సన్నీ సిద్ధం చేశాను. కూర పొయ్యి మీద పెట్టి ... జాకెట్టు కుట్టుకోవడం ప్రారం

ఖించాను. అదంతా ఒక అరగంట పట్టింది మిగతా చిల్లర మల్లర పనులు ఒక అయిదు నిముషాల్లో పూర్తి చేసుకొని మహిళా సంఘ సమావేశానికి వెళ్లాను.

కవి:- అక్కడ ఒక అయిదు నిముషాలు లెక్చరిచ్చి వచ్చేశారా?

మం:- మళ్లీ కోపం పొడుచుకొచ్చినట్లు — ఏమండీయ్ అలా లెక్చర్లిచ్చి ... కాలం గడిపేది మీరు, మాదంతా **constructive** వర్క్.

కవి:- ఓహో...అంటే కాంక్రీటు చేసిన రోడ్లనీ అరగదీయడానికి కాంట్రాక్టు పుచ్చుకున్నారా?

మం:- మీకంత ఎగతాళిగావుందేం. **Block Development** వారిద్వారా ... పొగలేని పొయ్యిలు తెప్పించాం...అవి కావాలని అప్లికేషన్సు వచ్చిన వారందరికీ ... వాటినెలా వుపయోగించాలో, వాటి వల్ల ప్రయోజనమేమిటో చెప్పాం. వాళ్లందరూ తీసుకెళ్లి పోయాక — మహిళా సభ్యులలో కొన్ని **Batches** గా విడదీసి — రేపటి కార్యక్రమం నిర్ణయించుకున్నాం. ఒక **Batch** అక్కడే నూలు వడకటం అనీ, ఇంకో **Batch** ... లేసులల్లడం, ఇంకో **Batch** పాలపొడి, విటమిను బిళ్లల పంపకమనీ, ఇంకో **Batch** ... శిశు సంక్షేమ కార్యాలయానికి వెళ్లి, అక్కడ పని పంచుకోవడమనీ .... ఇలా....

కవి:- ఏమిటీ...నిజంగా....ఇలా రోజూ చేస్తున్నారటమ్మా?

మం:-చెయ్యాని పనులు చేస్తున్నామని చెప్పటం మీ మాదిరి మాకలవాటులేదండీ.

కవి:- సారీ ఇవన్నీ **Second five year plan** లో మహిళలు నిర్వహించే పాత్రే కదమ్మా?

మం.- కాక నేనేం బొల్లులు చెబుతున్నాననుకున్నారా?

కవి:- **Thanks** మీకు కష్టం కలిగించాననుకుంటాను నేనింత **detailed** గా **Second five year plan** గురించి తెలుసుకోలేదు. ఇక దాన్ని గురించి నాటకం వ్రాయమని ఎంత ఒత్తిడి చేస్తేమట్టుకు ఏం రాస్తాను.

మం:- పురుషులు సంపాదించడం మహిళలు తినడం జరుగుతోంది కుటుంబమంతా ఒకే ఆదాయం మీద ఆధారపడకుండా స్త్రీలుకూడా వేరే ఆదాయ మార్గాలను అనుసరిస్తే మనదారిద్ర్యం తొలిగి పోతుందని...యివన్నీ **Second five year plan** లో పెట్టారండీ

కవి:- **Thanks** మీరిచ్చిన పాయింట్సు వల్ల నాటకం లేడీ ఆర్టిస్టుకు పోర్షను వ్రాయగలను. ఇలా కొన్ని **details** తెలుసుకోగల్గడం కోసమే ... మీతో అడ్డంగా వాదించాను

అంతలో — సాంబయ్యగారు వస్తారు . హడావిడిగా—

సాంబయ్య - ఆ ... ఏమండీ ... కవిగారూ? పూర్తయిందా?

కవి - కావొచ్చింది.

సాం - ఇంకెప్పుడయ్యా? టైమయిపోయింది. వారొచ్చేస్తున్నారు

కవి.- నా పనిమాత్రం యింకెంతసేపూ **After all one or two minutes.**

సాం. అమ్మా, మంజులా...నువ్వెళ్లి మన ధర్మయ్య గారి దగ్గరకెళ్లి నేనివ్వమన్నానని ఒక పాతిక రూపాయలడిగి పుచ్చుకురామ్మ ..

మం:- నిన్న మీ జేబులో యాభై రూపాయలుండాలిగా అంతా అయిపోయిందా?

సాం:- అవక వుంటుందా? ఎన్ని పనులూ?

మం:- ఎన్ని పనులుంటే మట్టుకు కొంచెం వెనకా ముందూ అక్కర్లేదా బాబాయి?

సాం - ఏం చెయ్యనమ్మా? ఎంత నిలవచెయ్యాలనుకున్నా ఆ మర్నాడే రెట్టింపు ఖర్చుండేపని తగులుతోంది.

మం:- ఉన్నను బాబాయి.... డబ్బంతా దాచి పెట్టా లంటే .... యిబ్బందేననుకో.. . కానీ——పోనీ, కనీసం రోజుకో పావలా యో, అర్ధో.... ఎంత వీలయితే—అంత పొదుపు చేస్తే......

కవి:- ఆ! ఆ!! ఇలాంటి వాళ్లకెందుకమ్మా. ఆ అణా బేడలు పొదుపు కొడ్తే ఒకేసారి ఏ కంట్రాక్టులోనో లకారాలు సంపాదించాలిగాని......

మం:- ఓ .. కవిగారూ . మీరిలాంటి సలహా లివ్వ కండి తెలిసిందా? అణా బేడలు కలిస్తేనే లక్షలు ప్రోగయ్యేది?

సాం:- అమ్మా .. నువ్వు త్వరగా వెళ్లిరామ్మా

కవి:- మీ అమ్మాయిగారు ప్రోగు చేసిన లక్షలేమైనా వున్నాయేమోనండి పిచ్చితల్లి .... సముద్రం లో... వాన చినుకు లెక్కేమిటమ్మా......

మం:- ఏమండోయి .. కవిగారూ .. యీ వర్షపు చినుకులు కొన్ని కలిస్తేనే ఒక మడుగవుతోంది. మరి కొన్ని కలిస్తే కాల్వలా ప్రవహిస్తుంది మ్మకొన్ని కురిస్తే కొల్లేరవుతుంది. ఇంకా మరికొన్ని కురిస్తే మహా సముద్రమైపోతుంది తెలుసా? అంతే యీ అణా బేడలు కూడా ... అందుకే Savings ఉద్యమం పెట్టారు మేమేం చేస్తున్నామో .... తెలుసునాండీ .. ఇంటింటికీ వెళ్లి ప్రతి యిల్లాలికీ ఒక హుండీ యిస్తున్నాం....

కవి:- ఎందుకూ?

మం:- రోజుకో కానియో, అర్ధణాయో వాళ్లకెంత వీలయితే అంత ఆముంతలో పడేసి పొదుపు చేసుకొని అవసరమొచ్చినప్పుడు వుపయోగించు కోడానికి

సాం:- అవునమ్మా .. నిజంగా అదిచాలా మంచిదే మన గవర్నమెంటు యీ five year plan క్రింద 400 కోట్లు లోటు నెదుర్కొంటోంది

కవి:- పరదేశాలు కొన్ని సాయం చేస్తున్నాయిగదండీ

సాం:- అవి చేస్తున్నా యీ లోటు తప్పడంలేదు

మం:- ఆ!! చూడండి.. పరాయి వాళ్ల దగ్గరకు వెళ్లి అప్పు యివ్వమని చెయ్యి జాపడమెందుకు? మనమే ప్రతి .. వొక్కళ్లం .. మనిషి కో రూపాయి చొప్పున గవర్నమెంటుకు అప్పిస్తే 40 కోట్లు గవర్నమెంటు కొస్తుంది. అదే ... అయిదేసిస్తే 200 కోట్లు వస్తుంది అంతకన్న గవర్నమెంటుకు చేయవలసిన సహకారం ఏమిటి చెప్పండి..(కవితో)—

కవి:- **oh!....— (ఆలోచనగా) yes .. Thanks very much** మంచి పాయింటిచ్చారు .. సాంబయ్యగారూ..ఇక నా **Drama finish** అయిపోయినట్లే .. **with in one or two minutes......it will be ready**

—తలవొంచుకొని వ్రాతలో మునిగిపోతాడు—

సాం:- ఆ మంజులా .. ...వెళ్లిరామ్మా.

మం:- నాదగ్గరేవుంది బాబాయి .... మీరిలా బాధ పడ్తారనే ... నేను దగ్గరవుంటే మంచిదని పట్టుకొచ్చాను.

—సంచిలోనుంచి పాతిక రూపాయలు తీసి యిస్తుంది.—

తెరలోపల కోలాహలం

సాం:- లోపలకు తొంగిచూస్తాడు— ఆ!! అదిగో... ... చెట్టియార్ గారొస్తున్నారు మంజులా. . నువ్వు వెళ్లమ్మా .... రిహార్సల్స్ చూడండి కవిగారూ లోపలకు వెళ్లండి ....

కవి:- ఆ.... ... అయిపోయింది.

సాం:- లోపలకు వెళ్లి పూర్తిచెయ్యండీ...

—సాంబయ్యా కవిని కుర్చీలోంచి లేపేసి ... కుర్చీలపై సర్దుతాడు కవి, మంజుల ఇద్దరు లోపలకు వెళ్లిపోతారు

చెట్టియార్ ప్రవేశిస్తాడు. సాంబయ్యా ఎదురు వెళ్లి నమస్కరిస్తాడు. వేదిక వద్దకు తీసుకు వచ్చి కుర్చీ చూపుతాడు. చెట్టియార్ కుర్చీలో కూర్చుంటాడు పూలదండ వేస్తాడు.

(కరతాళ ధ్వనులు)

సాం:- సోదర సోదరీ మణులారా, ఈ సభకు అధ్యక్షత వహించేటందుకు అర్హులెవరూ దొరకని కారణం చేత — నేనే యీ మహాసభకు అధ్యక్షుడుగా వుంటున్నాను.

తనకు తానే పూలదండ వేసుకుంటాడు.

కరతాళధ్వనులు—క్షణం సేపు యిద్దరూ కూర్చొని ఒకరినొకరు చూసుకుంటూ వెర్రిగా నవ్వుకుంటారు.

సాం:- సభప్రారంభమవుతుంది. ముందు ప్రార్థన .. మంజులాదేవి పాడుతుంది.

మం:- స్టేజిమీదకొస్తుంది ... మైక్ ముందు నుంచుని పాటపాడుతుంది.

పాట

(పాట అయిపోయాక మంజుల లోపలకు వెళ్లిపోతుంది)

సాం:- (లేచి,) ఇప్పుడు .. కోయంబత్తూరు Textiles ప్రొప్రయిటరుగారు .. ఆహ్వానించిందే తడవుగా అంగీకరించి వచ్చారు, నిజంగా మన అందరి అదృష్టం ... మనం యిచ్చిన యీ ఘనతరమైన ఆహ్వానానికి ముగ్ధులై పోయారు ఇప్పుడు వారు మాట్లాడుతారు. వారు యిదయిపోయాక .... అంటే స్పీచ్ అయిపోయాక చిత్రపటావిష్కరణ చేస్తారు.

—సాంబయ్యగారు కూర్చుంటారు—

చెట్టియార్:- ఆ .... ఆ .... ఇప్పటికే చాలా టైమా యిచ్చి ... ఆ .... Ladies and lay men మీరుయింత బెమ్మాండంగా యీ .... (స్టేజీను చూపిస్తూ) .... ఆ ...... ఎన్నా నామం సొళ్లప్పా ... సాంబా ....

సాం:- సభ .... ..

చెట్టి:- ఆ, సభ ... రొంబ beauty గా చేసినార్ —గుడ్డ కప్పిన పటాన్ని చూసి – సూడండి నేను రొంబ జాస్తీదూరంనుంచి ... ఇందా వూరికి వచ్చానంటే ... పటం చూపిస్తూ – ఈ గేటుమాన్ గారంటే నాకురొంబా బక్తి అసలు .... ఇందా country లో ...ఆమామన భారత దేశంలో ఎన్నో మిల్లుల్ని Industries ని తాపించినార్ .... అమ .... అంద కారణంగానే .. రొంబ .. గేట్ man అయినారు.

కరతాళ ధ్వనులు

ఆ.... ....ఆ ... .ఓ... ...సాలండీ ....నాకు రొంబ సంతోషం ఆయిచ్చి తర్వాత ... ఎన్నో.? ఆ, సారీ .. మా సెక్రటరీ .... నిన్న .... నేను యిక్కడకు Start అయేటప్పుడు Speech రాసిచ్చాడు....నాకు మీ తెనుంగురాదు బట్టి పడ్డామా అంటే no time ఇంక నేనేమి చేసిది?

గొడవ—ఎగతాళిగా

—అప్పటికే తెరప్రక్కనుంచి—మిగతా పై పాత్రధారులందరూ తలలు బయటకు పెట్టి తొంగి చూస్తూవుంటారు.

సాంబయ్య:- వెనక్కుచూస్తూ—ఏమిటోయ్ .... ఆ .. అల్లరంతా లోపలకు వెళ్లి మీ రిహార్సల్సు చూసుకోండి

గంగాధరం:- లోపలనుంచి—prompter గా రొచ్చారట అందువల్ల రిహార్సలేం అక్కర్లేదంటున్నారండీ—డైరక్టరుగారు

చెట్టియార్:- (వెనక్కు తిరిగిచూస్తూ — సాంబయ్యతో) ఎన్నా, యారదీ

సాంబయ్య:- లేచివెళ్తూ — మిమ్మల్ని కాదు. మీరు కానీండి.—వెళ్తాడు

చెట్టియారు;- నేనింక ఉకార్ పంద్రా. ఆ. సాంబయ్య గారు వెళ్లిపోయారే — పటందగ్గరకు వెళ్లి— గుడ్డతొలగించి — దండవేసి — దణ్ణంపెడతాడు— (ప్రజలతో) ఆ మీటింగు అయిపోయిచ్చి, యిక మీరువెళ్లిపోవచ్చు ఆ. ఒరేవరుమాట .... ఆ— మీ యీ సంగానికి నూట పదునైదు నొక్కటి....ఆ.... నయాపైసలు ... యిస్తున్నా ....ఆ....ఆఖరుమాట .... మీరుదా ... మన ... పంచాక్షర ప్రణాళికను అదిదా .. **five year plan** ను సపోర్టు చెయ్యండి...... **Success** చెయ్యండి. సెలవు.— (నమస్కరించి లోపలకు వెళ్తాడు.)

సాంబయ్య:- (వస్తాడు) — సోదరులారా — నాటకం పూర్తయింది. కాని రిహార్సలు లేకుండా నాటకం వేయడం నాకిష్టంలేదు, కనుక యీ సారికి మమ్మల్ని క్షమించాలి. మరోసారి తప్పకుండా వేస్తాం .... సెలవు ... .

—నమస్కరిస్తాడు—

తె ర ప డు తు ం ది .




చిత్రకారులకు

ప్రసిద్ధాంధ్ర కళాకారులు, కవులు, తదితర సాంస్కృతిక నాయకుల చిత్తరువులు లేక చిత్రాలను "ఆంధ్ర ప్రదేశ్" ద్వారా ప్రజానీకానికి పరిచయం చేయుటకై వచ్చేనెలల్లో దిగువ కవుల చిత్రాలను ఆహ్వానించాలని సంకల్పించబడింది.

1. నన్నయ
2. తిక్కన
3. పోతన
4. అల్లసాని పెద్దన
5. కుమారి మొల్ల

చిత్రాల కాధారం వూహ అయినప్పటికీ, వాటిలో, వారివారి గ్రంథాలనుబట్టి, జీవిత చరిత్రలకు సంబంధించిన గాధలను బట్టి అనూచానంగా రూపకల్పన చేసుకొనబడిన వారివారి వ్యక్తిత్వాలు, సుప్రసిద్ధమయిన గుణగణాలు మూర్తీభవించాలి. చిత్రాలు ఇండియన్ ఇంకు లేక రంగులో వుండ వచ్చు అవి యీ కార్యాలయానికి యెన్నికకై యే నెలలో అయినా 10వ. తేదీకి ముందు పంపబడితే పరిశీలనానంతరం, మరుసటి నెల ప్రకటించటానికి వీలవుతుంది. ప్రతి సందర్భంలోను యెన్నిక చేయబడిన కొన్ని చిత్రాలు ప్రకటించ బడతాయి. ఉత్తమ చిత్రానికి రూ. 50 బహుమతి యివ్వబడుతుంది. అయితే, యేదీ కూడా ఉత్తమ చిత్రం స్థాయినందు కొనక పోతే మాత్రం బహుమానం యివ్వ బడదు.

(నర్సింగరావు మాన్వి)
డైరెక్టర్-ఇన్-ఛార్జి
సమాచార, పౌరసంబంధాల శాఖ,
హైదరాబాదు-దక్కన్.



అస్పృశ్యతా (నేరముల) చట్టము 1955

రాజ్యాంగ రీత్యాదేశంలో అస్పృశ్యతను నిషేధించినప్పటికి, కొన్నిప్రాంతాల్లో యింకా ఆచరణ లోపాలు కనిపిస్తూ వుండడంవల్ల అస్పృశ్యతా నిర్మూలనకు తోడ్పడే ప్రచారం సాగుతూవున్నది. అస్పృశ్యతా (నేరముల) చట్టము అనే పార్లమెంటు శాసనం 1955 లోనే రాష్ట్రపతి అనుమతి పొందినది. దాని పూర్తిపాఠమును 'ఆంధ్రప్రదేశ్' లో యీ నెలా, వచ్చేనెలా రెండుభాగాలుగా ప్రచురిస్తున్నాము.

అస్పృశ్యతా—నేరముల—చట్టము, ౧౯౫౫
—సంఖ్య ౨౨, సం, ౧౯౫౫—

అస్పృశ్యతాచరణమునకై, దాని వలన కలుగు ఏదేని అనర్హతను అమలులోనికి తెచ్చినందుకై మరియు దానికి సంబంధించిన విషయములకు గాను, శిక్ష నిర్ణయించుటకై ఒక చట్టము.

భారత దేశము యొక్క గణరాజ్యపుటారవ సంవత్సరమున లోకసభ (పార్లమెంటు)చే క్రింద పేర్కొనిన ప్రకారము శాసనమొనర్పబడదగును.

౧. (౧) ఈ చట్టము అస్పృశ్యతా (నేరముల) చట్టము, ౧౯౫౫ అనివ్యవహరింప బడును

సంక్షిప్తనామము, వ్యాప్తి మరియు ఆరంభము

(౨) ఇది భారత దేశమంతటికిని వర్తించును.

(౩) కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రమునందు ప్రకటన ద్వారా నిర్ణయించునట్టి తేదీన ఇది అమలులోనికి వచ్చును.

౨. ఈ చట్టము నందుసందర్భమున మరొక విధముగ ఆదేశించిన తప్ప—

నిర్వచనములు

ఎ. "పూటకూళ్ల ఇల్లు" లో ఫలహార శాల, భోజనాలయము,వసతి గృహము, కాఫీ నిలయము మరియు కాఫీ అంగడి చేరును.

బి. "స్థలము"లో ఇల్లు, భవనము, డేరా మరియు ఓడ చేరును.

సి. "సార్వజనిక వినోద స్థలము" లో సర్వజనులను ప్రవేశించుట కనుమతింపబడిన మరియు వినోద యేర్పాటు చేయబడిన లేక జరుపబడిన స్థలము చేరును. వివరణము .— "వినోదప్రదర్శనము"లో ఏదేని వస్తు ప్రదర్శనము, నాటకమాడుట, క్రీడ, ఆట మరియు ఏదైన ఇతర మనోరంజక వ్యవస్థచేరును.

డి. "సార్వజనిక ఆరాధన స్థలము" అనగా, ఏ పేరుతో వ్యవహరింపబడినను, సార్వజనిక మత ఆరాధన స్థలముగా

ఉపయోగింపబడిన, లేక ఏదైన మత విషయక అర్చన చేయుటకు లేక అందులో ప్రార్థనలు చేయుటకు ఏదేని మతమవలంబించు లేక ఏదేని పేరుగల మత మునకు లేదా దాని ఏదేని శాఖకు చెందిన వ్యక్తులకు సర్వసాధారణముగా సమర్పింపబడిన లేక వారిచే సర్వసాధారణముగా ఉపయోగింపబడుస్థలము, మరియు నిందులో అట్టి ఏదేని స్థలమునకు చేర్చియున్న లేదా చేర్చబడిన సమస్త భూములును అనుబంధ గర్భ గృహములును చేరును

ఇ. "దుకాణము" అనగా, టోకుగా గాని, లేక చిల్లరగా గాని లేక టోకుగను మరియు చిల్లరగ రెండు విధములుగ సరుకు అమ్మబడు ఇల్లును, ఆవరణము, మరియు నిందులో, చాకలి పనిచేయు ఇల్లు, క్షౌరశాల మరియు గ్రాహకుల అవసరములు తీర్చబడు ఏదైన ఇతర స్థలము చేరును

ఈ. "అస్పృశ్యత" కారణమున ఎవరైనను, ఎవరైన వ్యక్తిని —

మత విషయక అనర్హతలను అమలులోనికి తెచ్చి నందుకు గాను శిక్ష

ఎ అదే మతమును వృద్ధి చేయుచున్న, లేక అదే పేరుగల మతమునకు లేక దాని యేదేని శాఖకు చెందియున్న ఇతర వ్యక్తులకు తెరవబడియున్న ఏదేని సార్వజనిక పూజా స్థలమున అట్టి వ్యక్తిగా ప్రవేశించుటకు, లేక

బి అదేమతము నవలంబించియున్న లేక అదే పేరుగల మతమునకు లేక దాని యేదేని శాఖకు చెందియున్న ఇతర వ్యక్తులు అదే ప్రకారముగ మరియు అదే మేరకు అనుమతింపబడిన అట్టి వ్యక్తిగా ఏదేని సార్వజనిక ఆరాధన స్థలమునందు పూజచేయుట కు లేదా ప్రార్థనలు చేయుటకు లేక ఏదేని మతవిషయక అర్చన చేయుటకు, లేక ఏదేని సార్వజనిక ఆరాధన స్థలమునందు పూజచేయుటకు లేదా ప్రార్థనలు చేయుట కు లేక ఏదేని మత విషయక అర్చన చేయుటకు, లేక ఏదేని పవిత్రమైన చెరువు, బావి, నది లేక ఏరు, కాలువ మొ. ప్రవాహమున స్నానమాడుటకు లేక వాటి నీటి నుపయోగించుట.

ఆటంకపరచిన అతడు ఆరు నెలల వరకు బోవు కారావాసముతో లేదా ఐదు వందల రూపాయల వరకు బోవు జుర్మానాతో లేదా రెండింటితో శిక్షింపబడదగి యుండగలడు.

వివరణము :—ఈ పరిచ్ఛేదము యొక్కయు పరిచ్ఛేదము ౪ యొక్కయు అవసరములకుగాను బౌద్ధ, సిక్కు లేక జైనమతముల నవలంబించిన, వ్యక్తులు లేక వీరశైవులు, లింగాయతులు, ఆదివాసులు, బ్రాహ్మ, ప్రార్థనా, ఆర్యసమాజ, స్వామినారాయణ సాంప్రదాయానుయాయులు కలుపుకొని హిందూ మతమును దాని ఏవైన పద్ధతులలో లేక పరిణామముల అనుసరించి వ్యక్తులు హిందువులుగా భావింపబడుదురు.

౪. "అస్పృశ్యత" కారణముగా ఎవరైనను ఎవరైన వ్యక్తికి ప్రతికూలముగా —

సాంఘిక అనర్హతలను అమలులోనికి తెచ్చి నందులకు గాను శిక్ష

( ) ఏదేని దుకాణము, సార్వజనిక ఫలహార శాల, పూటకూళ్ల ఇల్లు, లేక సార్వజనిక వినోద స్థలము లోని ప్రవేశమునకు,

లేక

(ii) సామాన్యముగా జనులందరి, లేక అదే మతము నవలంబించియున్న లేక అదే పేరుగల మత మునకు లేక దాని ఏదేని శాఖకు చెందినట్టి వ్యక్తుల ఉపయోగార్థము ఏదేని సార్వజనిక ఫలహారశాల పూటకూళ్ల ఇల్లు, ధర్మశాల, సరాయి, లేక ముసాఫిర్ ఖానా (బాటసార్ల ఇల్లు)లో నుంచబడిన యేదేని పాత్రలమరియు నితర పరికరముల అట్టి వ్యక్తిగా ఉపయోగించుటకు;

లేక

(iii) ఏదేని వృత్తిని అవలంబించుట లేక ఏదేని పని, వర్తకము, లేక వ్యాపారము నిర్వహించు కొనుటకు,

లేక

(iv) ప్రజానీకములోని ఇతర వ్యక్తులు లేక అదే మతము నవలంబించియున్న లేక అదే పేరుగల మతము

నకు లేక దాని యేదేని శాఖకు చెందినట్టి వ్యక్తులు, ఉపయోగించుటకు లేక ప్రవేశించుటకు హక్కు కలిగియున్న ఏదేని నది, ప్రవాహము, చెలమ, బావి, చెరువు, తాటి, నీటి కొళాయి లేక పశువులు నీరు త్రాగు ఇతర స్థలముల లేక ఏదేని స్నానపు రేవు, శవముల పూడ్చి పెట్టు లేక దహించు భూమి, ఏదేని పారిశుద్ధ్య సౌకర్యము, ఏదేని రోడ్డు లేక దారి, లేదా ఏదేని ప్రజలు తరచు పోవు ఇతర స్థలమును అట్టి వ్యక్తిగా, ఉపయోగించుట, లేక ప్రవేశించుటకు,

లేక

(v) ప్రజలందరి లేక అదే మతము నవలంబించి యున్న లేక అదే పేరుగల మతమునకు లేక దాని ఏదేని శాఖకు చెందినట్టి వ్యక్తుల ఉపయోగమునకై సమర్పింపబడిన లేక రాష్ట్ర నిధుల నుండి పూర్తిగా లేక భాగముగా, నిర్వహింపబడిన ధార్మిక లేక సార్వజనిక అవసరములకై ఉపయోగింపబడిన స్థలమును అట్టి వ్యక్తిగా, నుపయోగించుట లేక ప్రవేశించుటకు,

లేదా

(vi) సాధారణముగా ప్రజలందరి లేక అదేమతము నవలంబించియున్న లేదా అదే పేరుగల మతమునకు లేక దాని యేదేని శాఖకు సంబంధించినట్టి వ్యక్తుల లాభముకై సృష్టింపబడిన ధార్మిక నిక్షేపము ననుసరించిన యేదేని లాభమును అట్టి వ్యక్తిగా ననుభవించుటకు;

లేదా

(vii) ఏదేని సార్వజనిక వాహనము నుపయోగించుట లేక ప్రవేశించుటకు;

లేక

(viii) ఏదైన వీధిలో నివాసయోగ్యమగు ఇల్లు, ఆవరణమును నిర్మించుకొనుట, సంపాదించుకొనుట లేక స్వాధీనము చేసికొనుటకు,

లేక

(ix) సామాన్య ప్రజలకు లేక అదే మతము నవలంబించియున్న లేక అదే పేరుగల మతమునకు లేక దాని ఏదేని శాఖకు చెంది యున్నట్టి వ్యక్తులకు తెరువబడియున్న ఏదేని ధర్మశాలను, సరాయెను, లేక ముసాఫిర్ ఖానా (బాటసార్ల ఇల్లు)ను అట్టివ్యక్తిగా ఉపయోగించుటకు;

లేక

(x) ఏదేని సాంఘిక లేక మత విషయిక ఆచారము లేక సాంప్రదాయము లేక వైదిక ధర్మము, అనుష్టించుట లేక ఏదేని మత విషయిక ఊరేగింపులో పాల్గొనుటకు;

లేక

(xi) నగలు, లేక అలంకారముల ఉపయోగమునకు సంబంధించిన ఏవేని అనర్హతలను అమలు లోనికి తెచ్చినచో, ఆరు నెలల వరకు బోవు కారావాస శిక్షతో లేక ఐదువందల రూపాయలవరకు బోవు జుర్మానాతో లేక రెండింటితో గాని శిక్షింపబడదగియుండును.

(౫) "అస్పృశ్యత" కారణముగా ఏవ్యక్తియైనను—

ఆస్పత్రి మొ వానిలో వ్యక్తులను జేర్చుకొనుటకు నిరాకరించినందులకు శిక్ష

ఎ. సామాన్యముగా ప్రజలందరికై లేక వారి ఏదేని వర్గము, వర్గము యొక్క ప్రయోజనమునకై స్థాపింపబడిన లేక నిర్వహింపబడిన ఏదేని ఆస్పత్రి, ఔషధాలయము, విద్యాసంస్థ లేక వసతి గృహమునందు ఏ వ్యక్తినైనను చేర్చుకొనుటను నిరాకరించిన,

లేక

బి. పైన పేర్కొన్న సంస్థలలో వేటిలో నైనను చేర్చుకొన్న పిదప అట్టి ఏవ్యక్తికి వ్యతిరేకముగా భేదము కనపరచు ఏదేని పని చేసిన ఆరునెలలవరకు బోవు కారావాస శిక్షతో లేక ఐదు వందల రూపాయల వరకు బోవు జుర్మానాతో లేక రెండింటితో శిక్షింపబడదగియుండును.

సరుకులు విక్రయించుటకు లేక అవసరముల తీర్చుటకు నిరాకరించినందులకు శిక్ష

ఏవ్యక్తియైనను వ్యాపారము యొక్క సాధారణ వ్యవహారకాలము ఏ సమయమున లేక స్థలమున లేక

ఏ షరతులపై ఇతర వ్యక్తులకు ఏవేని సరుకులమ్మ బడిన లేక అవసరము తీర్చబడిన అదే స్థలమున మరియు నదే సమయమున మరియు నవేషరతులపై ఏ వ్యక్తికైనను "అస్పృశ్యత" కారణముగా అట్టి సరుకు అమ్ముటకు నిరాకరించిన లేక అవసరములు తీర్చుటకు నిరాకరించిన ఆరు నెలలవరకు బోవు కారావాస శిక్షతో లేక ఐదువందల రూపాయలవరకు బోవు జుర్మానాతో లేక రెండింటితో శిక్షింప బడదగి యుండగలడు

౭—౧—ఎవరైనను—

అస్పృశ్యత—వలన కలిగిన ఇతరనేరములకై శిక్ష

ఎ. రాజ్యాంగము యొక్క అనుచ్ఛేదము ౧౭ ననుసరించి "అస్పృశ్యత" — ను రద్దుచేయుట కారణముగా ఏ వ్యక్తికైనను లభించునట్టి ఏదేని హక్కును వినియోగించుట నుండి అతనిని ఆటంకపరచిన,

లేక

బి. అట్టి ఏదేని హక్కును వినియోగించుటలో ఏ వ్యక్తికైనను ఉపద్రవము, హాని, హింస, ఆటంకము కలిగించిన, లేక కలుగుటకు కారకుడైన లేక కారకుడగుటకు ప్రయత్నించిన లేక అట్టి ఏదేని హక్కును అతడు వినియోగించి యున్న కారణముగా ఏ వ్యక్తికైనను ఉపద్రవము, హాని, హింస, కలిగించిన లేదా బహిష్కరించిన;

లేక

సి. ఎట్టి రూపములోనైనను, "అస్పృశ్యత" — ను ఆచరింపవలసినదిగా ఏ వ్యక్తినైనను వ్యక్తుల వర్గము నైనను సాధారణ ప్రజలందరిని, నోటి, లేక వ్రాతమూలకపు మాటల ద్వారా, సంజ్ఞలు ద్వారా, లేక ప్రత్యక్ష కథనములచే లేక మరొక విధముగా గాని ప్రేరేపించిన, లేక పోత్సహించిన ఆరు నెలల వరకు బోవు కారావాస శిక్షతో లేదా ఐదువందల రూపాయల వరకు బోవు జుర్మానాతో లేదా రెండింటితో శిక్షింపపబడదగి యుండును.

వివరణము.—

ఎవరయిన.—

ఎ. ఏదైన ఇంటిని, లేక భూమిని అట్టి ఇతర వ్యక్తికి అద్దె కిచ్చుటకు నిరాకరించిన లేక ఉపయోగించుకొనుటకు లేక ఆక్రమించుకొనుటకు అట్టి యితర వ్యక్తికి అనుమతి నొసగుటకు నిరాకరించిన, లేక అట్టి ఇతర వ్యక్తి తోడ వ్యవహారము సలుపుటకు, కూలిపై పనిచేయుటకు లేక అతనితో వ్యాపారము జరుపుటకు లేక ఏదైన సాంప్రదాయపు పని అతనికిచ్చుటకు లేక అతని నుండి తీసికొనుటకు నిరాకరించిన లేక సాధారణవ్యాపార పద్ధతి ననుసరించి సాధారణముగా అట్టి విషయములను ఒనర్పబడు షరతులకు సంబంధించిన విషయములలో నెద్దానినైన చేయుటకు నిరాకరించిన,

లేక

బి. అతడట్టి యితర వ్యక్తితో సాధారణముగా ఉంచుకొనిన సాంఘిక, వృత్తి విషయక లేక వ్యాపార సంబంధములను వదలు కొనిన.—

౨ ఎవరైననూ,

క. అతనికులము లేక దానిశాఖకుచెందిన నే వ్యక్తికి అట్టి కులము లేక శాఖకు చెందిన వ్యక్తిగా అట్టి అర్హుడగు యేదైన హక్కు లేక విశేషాధికారమును ఇయ్యననిన;

లేక

కి అట్టి వ్యక్తి అస్పృశ్యతను అమలులో పెట్టుటకు నిరాకరించి యున్నాడను, లేక అట్టి వ్యక్తి ఈ శాసనము యొక్క ఆశయముల ప్రోత్సాహమునకు సంబంధించిన ఏదైన పని చేసియున్నాడను కారణమున అట్టి వ్యక్తిపై, ఆంక్ష వేయుటలో పాల్గొనిన ఆరు నెలల వరకు బోవు కారావాస శిక్షతో లేక ఐదు వందల రూపాయలవరకు బోవు జరిమానాతో లేక రెండింటితోడ శిక్షింపబడదగి యుండగలడు

కొన్ని సందర్భములలో లైసెన్సు ఆపుదల, రద్దు

౮. పరిచ్ఛేదము ౬ క్రింద ఆ సమయమున అమలులోనున్న ఏదైన శాసనమును అనుసరించి ఏదైన

వృత్తి, వ్యాపారము పని లేక ఉద్యోగమునకు సంబంధించిన ఏదైన లైసెన్సు కలిగి, దానికి సంబంధించి ఒక నేరమొనర్పబడిన, పరిచ్ఛేదము ౬ ననుసరించి ఒక వ్యక్తిపై నేరము మోపబడియున్నప్పుడు, ఆనేరమును విచారించి న్యాయస్థానము, అట్టి వ్యక్తి యొక్క పరిచ్ఛేదము ననుసరించి [illegible] ఏదైన ఇతర శిక్షకు [illegible] లైసెన్సు రద్దయి యుండగలదని లేక ఆ న్యాయస్థానము ఉచితమని తలంచు అట్టి వ్యవధివరకు ఆపుదల చేయబడగలదని, యాదేశింపవచ్చును, మరియు ఆ విధముగా లైసెన్సును రద్దుచేయు లేక ఆపుదల చేయుటకు ఆ న్యాయస్థానము యొక్క ప్రతి యుత్తరవు, ఏదైన నితర శాసనమును అనుసరించి ఆ లైసెన్సును రద్దు చేయుటకు లేక ఆపుదల చేయుటకు సమర్థుడగు నధికారిచేత జారీ చేయబడినదో యనునట్లు ప్రభువు ప్రభావము కలిగి యుండగలదు.

వివరణము:— ఈ పరిచ్ఛేదములోని "అనుమతి పత్రిము" లో పర్వానా చిట్టి (పర్మిటు) లేక అనుజ్ఞ చేరును.

ప్రభుత్వంచే నొసగబడిన దానముల పునః స్వాధీనము లేక అమలులో లేకుండా చేయుట.

౯. ప్రభుత్వమునుండి భూమి లేక ధనము యొక్క దానము పుచ్చుకొనిన సార్వజనిక పూజాస్థానము యొక్క వ్యవస్థాపకుడు లేక ధర్మకర్త [illegible] ననుసరించి ఒక నేరమును ఒనర్చినాడని నేరము మోపబడిన అట్టి ఉపర్యధియోగము— అప్పీలు— లేక పునః పరీక్షలో తోసివేయబడకుండిన లేక రద్దుచేయబడకుండిన, ప్రభుత్వము, ఆవ్యాజ్యము యొక్క పరిస్థితులు అట్టివిధానమును బలపరచునని అది యభిప్రాయపడినచో దానము పూర్తిగా లేక ఏదైన భాగమును అమలులో లేకుండ జేయుటకు లేక పునఃస్వాధీనమొనర్చుకొనుటకై యాదేశింపవచ్చును.

నేరమొనర్చుటలో సహాయము

౧౦ ఈ శాసనముననుసరించి ఎవరైన నొక నేరము ఒనర్చుటలోసహాయ మొనర్చిన ఆ నేరమునకై విధింపబడిన శిక్షతో శిక్షింపబడదగి యుండగలడు

(సశేషము)



దేశంతోపాటు మీరుకూడా అభ్యుదయంపొందండి!

మీరు మిగుల్చుకున్న డబ్బును భారత ప్రభుత్వ చిన్న మొత్తముల పొదుపు పథకమునకు పెట్టుబడి పెట్టండి!

భారత దేశంయొక్క

సమాజాభివృద్ధి కార్యక్రమమునకు, గొప్పనదీలోయ ప్రాజెక్టులకు, రైలుమార్గములు, రోడ్ల అభివృద్ధికి తోడ్పడండి!

మీ డబ్బును యీ క్రింది గ్యారంటీడ్ సెక్యూరిటీలలో దేనిలోనైనా పెట్టుబడి పెట్టండి!

12 సంవత్సరముల నేషనల్ ప్లాన్ సేవింగ్సు సర్టిఫికెట్లు	పరిణతి పొందిన పిమ్మట నూటికి సంవత్సరానికి 5.14 వంతుల చొప్పున వడ్డీ యివ్వబడుతుంది ఇవి రూ 5 లవి మొదలు రూ 5,000 లవి వరకూ లభిస్తాయి. వ్యక్తిగతంగా ఒక్కొక్కరు రూ 2,5000 ల వరకూ కొనవచ్చు
10 సంవత్సరముల ట్రెజరీ సేవింగ్సు డిపాజిట్ సర్టిఫికెట్లు	ఏటా నూటికి 4 వంతులు వడ్డీ చెల్లించబడుతుంది. ఒక్కొక్కరు రూ. 50 లవి మొదలు రూ. 25,000 లవి వరకూ కొనవచ్చు.
పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు అకౌంట్లు	రూ. 25 ల నుంచి రూ. 10,000 ల వరకూ గల నిల్వలపై నూటికి 2½ వంతుల చొప్పునా, రూ. 10,000 లను మించిన నిల్వలపై నూటికి 2 వంతుల చొప్పున వడ్డీ ఇవ్వబడుతుంది.

15 సంవత్సరముల ఆన్యూయిటీ సర్టిఫికెట్లు (రెండవ సీరీస్)

జారీచేయబడు ధరలు రూ. 3,325, రూ. 6,650, రూ. 13,300 రూ 26,600,	ఈ సొమ్ము, నూటికి సంవత్సరానికి కొంచెమెక్కువగా 4 వంతుల చొప్పున యిచ్చే చక్రవడ్డీతో సహా నెలసరి వాయిదాలలో 15 సంవత్సరాలలో తిరిగి చెల్లించబడుతుంది

ఆదాయపు పన్ను లేకుండా మీకు మంచి ఆదాయం లభిస్తుంది!

భావి భారత సౌభాగ్యానికై పెట్టుబడి పెట్టండి!

ఇతర వివరములకు, యీ పెట్టుబళ్ళకి సంబంధించిన నిబంధనావళికొరకు ·


నేషనల్ సేవింగ్సు కమిషనర్, నాగపూర్ చిరునామాకికాని లేక

రీజియనల్ నేషనల్ సేవింగ్సు ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు (దక్కన్)

చిరునామాకి కాని వ్రాయాలి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

వైశాల్యం	... 1,06,041 చదరపు మైళ్లు
జనాభా	... 31 260,133
పురుషులు	... 1,57,42,912
స్త్రీలు	... 1,55,17,221
సగటు వర్షపాతము	
ఆంధ్ర ప్రాంతం	... 34.6 అంగుళాలు
తెలంగాణా	... 36.7 ,,
అరణ్య ప్రదేశం	... 1,40,26,000 ఎకరాలు
జిల్లాలు	... 20
తాలూకాలు	... 183
రెవిన్యూ సర్కిళ్లు	... 1,000
పట్టణాలు	... 293
గ్రామాలు	... 26,450
పంటల క్రింది ప్రదేశం	... 2,93,81,000 ఎకరాలు
1955-56 లో నీటిపారుదలను పొందిన ప్రదేశం	... 66.8 లక్షల ఎకరాలు
కొల్ల సంఖ్య	... 42,42,655
1955-56 లో వుత్పత్తి అయిన ఆహారధాన్యాలు	... 54 21 లక్షల టన్నులు
పాల వుత్పత్తి	... 15.5 లక్షల గేలన్లు
రైలుమార్గాలు	... 2,902 మైళ్లు
జాతీయ రహదార్లు	... 1,409 ,,
రాష్ట్ర రహదార్లు	... 2,072 ,,
జిల్లా పెద్దరోడ్లు	... 2,527 ,,
జిల్లా ఇతరరోడ్లు	... 3,458 ,,
పాఠశాలలు	... 28,000
కళాశాలలు	... 64
వృత్తి విద్యా కళాశాలలు	... 31
ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రమాణం	... రూ. 175 37 కోట్లు
1959-60 బడ్జెటు :	
ఆదాయం	... రూ. 71.29 కోట్లు
వ్యయం	... ,, 71 66 ,,
పెట్టుబడి ఖర్చు	... ,, 28.30 ,,


ANDHRA
ANANTAPUR